


ఆంధ్రసచిత్రవారపత్రిక
మీసాహిత్య
పరిచయమెంత
6-7-60
25 నే.పై
ANDHRA SACHITRA
VARA PATRIKA



కోతలు

ఫోటో : శ్రీ [illegible] ఎస్ [illegible] ముమ్మిడివరం


జూలై
7
విడుదల
భార్గవి ఫిలింస్ వారి
దేవాంతకుడు
నిర్మాత-దర్శకుడు: సి. పుల్లయ్య
MOULIS

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 43

6-7-60
బుధవారం

శార్వరి ఆషాఢ శుద్ధ ద్వాదశి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

[illegible]

ముఖచిత్రం!

[illegible]

A 8 m

గమనిక

శ్రీ [illegible] శాస్త్రిగారి [illegible] [illegible] [illegible] వ్రాస్తున్నారు. [illegible] [illegible] అవసరం [illegible]. శ్రీ [illegible] శాస్త్రి C/o ఆంధ్ర సచిత్ర వారపత్రిక మద్రాసు-1 అని వ్రాసి [illegible] అందజేయగలము.

—[illegible]

ఉత్తరాలు

రాబిన్ హుడ్ 'అస్తమయం'

"రాబిన్ హుడ్" [illegible] ([illegible]) [illegible], "శ్రీ సుభద్ర" [illegible] "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" [illegible] చరిత్ర [illegible] [illegible].

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] "సుభద్ర" [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible], [illegible].

◆ ◆ ◆

"రాబిన్ హుడ్" [illegible]...... [illegible] "రాబిన్ హుడ్" [illegible]. ఇంకే! "రాబిన్ హుడ్" [illegible].

[illegible], [illegible].

• [illegible] కోసం ఎదురుచూస్తుంటి,

◆ ◆ ◆

తెలుగు వెలుగులు:

'తెలుగుబాటు లేదనాదు'

[illegible] తెలుగు వెలుగుల [illegible] మగ్గులు [illegible]. [illegible] "[illegible] ఒకటి వినపడదు", "[illegible] లేని [illegible] నాయకుడు" ఇటువంటి [illegible] తప్పు వేరే వ్రాయుట [illegible] తప్పక వ్రాయవలసి [illegible] ఎన్నుకోవడం మంచిది. తెలుగు వెలుగు [illegible]

కాదు. తెల్లనికాంతికి తెలుగు వెలుగుల్లో ప్రసరింపజేయండి—విమర్శలకు వేరేక్కి క.

శెట్టి బాలకృష్ణదాస్, ఏలూరు.

*　*　*

'తెలుగు వెలుగు'లో శ్రీ వి. వి. గిరిగారిని గూర్చి సరిగా వ్రాయనందుకు బాధించుచున్నాను. ఉత్తరప్రదేశ్ గవర్నరుగా ఆయన అన్ని వర్గాలవారి సహాయ సహకారాలను సంపాదించారు. ఛాన్సలరుగా ఆయన విశ్వవిద్యాలయాలకు చేసినసేవ యేమాత్రము తక్కువకాదు. "ఏదో ఒకసిద్ధాంతంలోగాని, ఒకతత్త్వంలోగాని అప్రతిహతమైన గాఢవిశ్వాసమున్నట్లు గోచరించదు. పెద్దపాండిత్యమూలేదు" అనేమాటలు వ్రాసినవారికి శ్రీ గిరిగారినిగూర్చి తెలియనట్లుంది.

ఇకపై వ్రాసేవారినిగూర్చి సరిగా అర్థం చేసికొని వ్రాయమని నా ప్రార్థన.

పి. సోమసుందరరావు, భీమవరం.

*　*　*

సుడికట్టు

వినండి! ప్రతివారం 'గళ్ళ నుడికట్టు'లో మీరు పొరపాట్లు చేస్తూనే ఉన్నారు. 22-6-60 వారపత్రికలోని నుడికట్టులో, 12 అడ్డానికిచ్చే సమాధానం 'గయ'లోని రెండవ అక్షరం 'య' నిలువుకు ఆధారం యివ్వలేదు. అంతేకాక ఒక గడి ఖాళీ. 21 అడ్డానికి ఆధారం అక్కరలేదనుకున్నారు కాబోలు! ఆలాగే 18 నిలువు గడితో సంబంధం లేకుండా ఉన్నట్లుంటే బాగుండేది. దీని విషయంలో కొంచెం శ్రద్ధవహించాలని కోరుతున్నాను.

ఎ. వి. రమణారావు (విజయవాడ)

సొరపాటే. 21 అడ్డం ఆధారం 19 గా అచ్చు అయింది.

8-వ గళ్ళనుడికట్టుకు జవాబులు

ని	వి	రా	టు	■	పు	ట్ట	గా	వు
ము	■	■	వా	■	ట్ట	■	■	వి
తి	వ	■	కే	సు	ము	■	చి	న
ము	ది	యు	■	■	■	వ	త్రీ	ము
■	■	వా	గు	■	హా	వ	■	■
అ	వ	వి	■	■	■	న	ర	ని
వ	రి	■	కే	వి	కే	■	వ	ర
[illegible]	■	■	ల	■	ర	■	■	వా
రం	జ	ని	ము	■	కే	రా	వ	యు

ఆంధ్ర ప్రముఖులైన శ్రీ వి. వి. గిరిగారు, అల్లూరి సీతారామరాజు వర్ధంతి సమయంలో వంపిన అత్యుత్తమసందేశమును చదివినదాటి నుంచి, వారినిగూర్చి తెలిసికోవలెయునని నాలో ప్రబలమైనకోర్కె యుండెను. ఆంధ్రసచిత్ర వారపత్రిక "తెలుగు వెలుగు"ల శీర్షికద్వారా, సంక్షిప్తంగా శ్రీ గిరిగారిని గూర్చి తెలియజేసి నాకోరిక తీర్చినందుకు సంపాదకులకు నా యభినందనలు.

టి. చిన్నయ్య, గుంతకల్లు.

*　*　*

అదృష్టవశాత్తు ఆంధ్రపత్రిక రెండుకేంద్రాల ద్వారాన మాకు ప్రతివారం కంటపడే వరికి ఏదో క్రొత్తఉత్సాహం పుట్టుకొస్తుంది. ఆంధ్రేతర రాష్ట్రాల కాంధ్రపత్రిక చేరేసరికి కనీసం రెండువారాలు పట్టినా చదివేందుకు చాలా బాధలుపడవలసి వస్తుంది. ఉన్న కథలూ, వ్యాసాలూ పట్టుపట్టి చదివిస్తే మాదుకంటులవుమంటే పూర్తవుతున్నాయి.

తెలుగువెలుగు శీర్షిక బాగానడుస్తున్నందుకు నెన్నో అభినందనలు. ప్రారంభించిన శీర్షిక అంతంచేయరాదని విన్నవిస్తున్నా.

మాకి అప్పారావు, ఆదిపూర్ మనాల్.

*　*　*

కథలు

ప్రతివారం నేను ఏంతో ఆశతో పత్రికకోసం చూడటం కేవలం ఒక్కకథకోసం మాత్రమే అంటున్నాను. నాని క్రిందటివారం పత్రికలో (22-6-60) కథలు అన్నీ చాలాబాగున్నాయి. ఈ విధంగా వారంవారం పత్రికలో కథలుమాత్రమేగాక విరిగా యని ఆశిస్తున్నాను. ఆంధ్రపత్రిక అభివృద్ధి కన్న కోరేది అందరికీ నా అభినందనలు.

ఆకొళ్ళ వెంకట శాస్త్రి, నాగపూర్.

ఉత్తమమైన కథలు ప్రచురించడని వారు అంటారు. సాధ్యమైనంత ఉత్తమమైనవి ప్రచురిస్తున్నాము. కథకుల సహకారంతో కథలన్నీయు మెరుగైన వాటికి అవకాశం కల్పిస్తూ ఉన్నాము.

*　*　*

చాకిర్లాలు

ఏ కుండలోని, మాకు సహపతికి ఏది చాకిరిలోనిది, చాకిరీలు ప్రకటించటం మానివేయకండి.

[illegible]

అలాగేనండి.

*　*　*

పేరుమార్పు

ఈ సుదర్శ శేషు ఇంటిపేరు తెలియనంత వరకు, ఉన్నస్థాయి పేర పెరిగిపోవచ్చునన్న, భారతదేశపు శ్రేయస్సు బాధపడు చెందుతుంది. ఇటీ వాదిమాత్రం తప్పుకొని శ్రీ సి. నారాయణస్వామి గారిచిత్రము (22-6-'60 పత్రిక) చూచాను. ఆ చిత్రము 'అది'గా కనబడుతుంది. ఇది విచిత్రమైన చిత్రమే మరి!

[illegible] (నెల్లూరు)

*　*　*

ఒక సలహా

వచ్చేవారంలోనూ ఆంధ్ర సచిత్ర వారపత్రిక ప్రతివారం తన స్థాయిని పెంపొందించుకుంటున్నది. తెలుగు—వెలుగులు. జర్మనీ, దేశాల విశేషములనుగూర్చి, కాకినాడ ప్రాంతాల క్షేత్రములను గురించి, అక్కడి ప్రజల ఆచారవ్యవహారములు, అందు దగిన స్థలములు, మున్నగువాటిని ఒక శీర్షిక క్రింద ప్రతివారము ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. ఆ లా చేయగలరని ఆశిస్తూ...

ఎన్. విశ్వం, (పెద్దాపురం)

*　*　*

కదిలించిన అంశాలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక స్థాయి ఎంతో ప్రశంసనీయంగా ఉండటం సంతోషకరం. ది 22-6-60 న వెలువడిన పత్రికలో విశ్వనాథవారి శీర్షికలో శ్రీ కృష్ణ వ్రాసిన రెండు అంశాలు నన్ను కదిలించివేశాయి. "కాంగ్రెస్‌లో ఏదీ స్థానమే" అని స్పష్టంగా ఉన్న మన్నట్లు ఈ నాటికీ వ్రాయగలిగినందుకు అభినందనలు. [illegible]

[illegible]

*　*　*

[illegible]

[illegible]

మార్క్ ట్వైన్ హకిల్బెరీఫిన్ను మనస్సులో పెట్టుకొన్నాను.' నా ఈ అభిప్రాయాన్ని వివరిస్తూ ఇంకా ఇలాగ అన్నారు. 'మార్క్ ట్వైన్ ఎన్నో విశిష్ట గొప్ప కథాగ్రంథాలను పలువురు వ్రాశారు. క్యూబాలో ఈ మధ్యనే ప్రచురించబడినది. సర్వసాధారణంగా ఒక్క రచనకు నోబెల్ బహుమానం ఇవ్వడమంటూ వుండదు.'

నోబెల్ బహుమానాల ప్రకటించడమూ, రష్యనులు క్యూబాలోని అంతర్జాతీయ... చేసిన ప్రయత్నమూ, ఒకేసారి వెల్లడైనది కనుక, ప్రజలమనస్సులో వాటికి లేని సంబంధం వున్నట్టు భ్రమ ఏర్పడటానికి అవకాశం కలిగింది.

వి. ఎ. కె. రంగారావు (బొబ్బిలి.)

* * *

జీవనగంగ

జీవనగంగ ఇంకా ఎంతకాలం ప్రవహిస్తుందండి.

వరహారిశెట్టి రామచంద్రరావు, (రాజు)
(కూనవరం.)

• ప్రతివారం 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' చదువుతూ ఉండండి, తెలుస్తుంది.

* * *

కవితాకింకిణి

మా పత్రికలో "కవితాకింకిణి" అను క్రొత్త శీర్షికను ప్రవేశపెట్టి మాలోని యువ కవయిత్రులను ప్రోత్సాహపరచుటకు ప్రయత్నించినందులకు నా ధన్యవాదములు.

"అయితే 20 పంక్తులకు మించరాదు" అన్న విషయము నాకు సరిగా బోధపడకున్నది. ఈ నా సందేహమును తీర్చి నాలో ఏకీభవించెడి మరికొందరి అభిప్రాయమునుకూడ తీర్చగోర ప్రార్థన. 20 పంక్తులు అనగా ? ఫ్యూల్స్ కేప్ షీట్ లో వ్రాతపంక్తులా ? లేక మీరు మామూలుగా ప్రచురించు విధముననే 1 కాలములో 20 పంక్తులా లేక, పత్రికలో 1 పేజీలో కాలవిభజన లేక కాగితము ప్రారంభమునుండి ఆఖరువరకు వరుసగా వుండునవి 20 పంక్తులా ? అన్న విషయము పూర్తిగా తెలియకున్నది. కావున త్వరలో శీర్షికను ప్రారంభించు వారమునకు మునుపే ఈ నా సందేహమును పత్రికా మూలముగా తొలగించిన నేను ఎంతేని కృతజ్ఞత తెలుపుకొనగలను.

సి. శ్రీరాములు, (కడప.)

• ఈ సంచికలో ప్రచురించిన ఉత్తమగేయం చూడండి. మీకు సమాధానాలు దొరుకుతవి. ★

రాజధాని కబుర్లు

ప్రవీణ్

పలాయన మంత్రం పఠించిన నిశ్శబ్దం కథ

మార్షియన్లు ఇంగ్లండుపై దాడి చేసినప్పుడు, లండన్ విడిచి ప్రజలంతా పారిపోయిన తర్వాత, అంతవరకు విరామమెరగకుండా ధ్వనులు చేస్తూన్న ఒక మార్షియన్ 'యంత్రం' ఆగిపోయినప్పుడు, భయంతో ఒదిగి ఓమూల నిలబడి ఉన్న ఓ 'యాత్రికుడు,' హఠాత్తుగా భయంకరమైన నిశ్శబ్దంలో ఊపిరాడకుండా మునిగి పోయినట్టు ఊహించుకుంటాడు.

నిజానికి ఈలోకంపై మార్స్ పౌరులు దండెత్తనూలేదు; లండన్ విడిచి ప్రజలు పలాయనం చిత్తగించనూలేదు. ఇలాగనో ఇదేవిధంగానో జరిగినట్టు హెచ్. జి. వెల్స్ ఊహించి చిత్రించాడు. ఈ వాక్యాలు రాస్తూండగా రాజధాని నగరాన్ని ఆవహించిన నిశ్శబ్దం వెల్స్ అబద్ధాలకు మరికొంచెం కలిపి రాయాలనిపించేటట్టుందిట.

రాజధాని పౌరులకు సాధారణంగా శబ్ద ప్రసారక యంత్రాలంటే భయంలేదు. రొద పెడుతూ పొగచిమ్ముతూ రాజవీధులవెంట పయనించే డబుల్ డెక్కర్ బస్సులకు కొదవలేదిక్కడ. నిశ్శబ్దమండలాలను సిలోన్ రేడియో సంగీతంతో ఛేదించే హోటళ్ళకు కొదవలేదు. పెళ్ళిళ్ళ ఋతువులోకూడా రాత్రి పదకొండు పన్నెండు గంటలవరకు శబ్దప్రసార యంత్రాలద్వారా పుణ్యం ప్రసరింపచేసే హరికథలకూ కొదవలేదు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ప్రక్కనే (మూసీ) విక్టోరియా జనానా ఆసుపత్రి ఉంది. హైకోర్టు న్యాయనిర్ణేతల కార్యనిర్వహణ భారం భరింపదగిన హద్దులో నిలపడానికి నిర్ణయించిన నిశ్శబ్దమండలం ఈ జనానా ఆసుపత్రి వెలుపలకొద్దిగా ప్రక్కగా అంతమౌతుంది. మండలం అవతలఉన్న హోటళ్ళ శబ్దప్రసార యంత్రాలు జనానా ఆసుపత్రి జనరాంధ్ర ఆరోగ్యాన్ని అభివృద్ధి చెయ్యవని హామీ ఎక్కడుంది? ఇదే విధంగా— సికిందరాబాదు కేంటోన్మెంట్ ఆసుపత్రికి ఇటు వెలుపల నిశ్శబ్దమండలం ఉందిగాని అటు రైల్వేస్టేషన్ కోరుకుయ్యడం ఎలా!

ఇందువల్ల మాకు—రాజధాని పౌరులకు! —కేవలం శబ్దప్రపంచం అంటే భయంలేదు. తీరుగా, ఇతరుల సౌఖ్యం లేకుండా, మా హక్కుల్ని మేము రక్షించుకుంటూ, ఇతరుల హక్కుల్ని గౌరవిస్తూ నడిచే ఆచారం మొదటినుంచీలేదు. అందువల్ల మాకు—రాజధాని పౌరులకు!—మా విషయాల్లో ఇతరులు జోక్యం కలగచేసుకుంటున్నారన్న బాధ లేదు.

అబీద్ షాప్ బస్సుస్టాండువద్ద, ఉదాహరణకు, నిలబడండి; అంటే, ఉదాహరణకు, ఆ బస్సుస్టాండువద్ద నిలబడ్డంవిషయం తీసుకోండని అర్థం. అక్కడ గుంపులుగా నిలబడ్డ ఏభై అరవై మందిలో మీరొకరు. అరగంటో నలభై నిమిషాలో గడిచినతర్వాత, ఐదో ఆరో బస్సులు చెట్టపట్టాలు వేసుకువస్తాయిగా మరి? ఈలోగా నిలబడి, పరిసరాలు పరిశీలించండి.


మీకు కొంచెం అటుప్రక్కగా చేతులు ఏంచేయాలో తెలియక తికమకపడుతూన్న యువకుడు కనిపించాడా? నున్నటిజుట్టు, ఖరీదైన నల్లకళ్ళజోడు, చేతికి బంగారు ఉంగరాలు, బంగారుగొలుసు వాచీ, ఉలెన్ పాంటు, అంతకుమించిన షర్టు, మెరుస్తున్న బూట్లు; ఒకటోరకం గజెటెడ్ అఫీసర్లా ఉన్నాడు. అతడొక జేబుదొంగ. అక్కడున్న ఏభై అరవై మందిలో అతడొకడు; ఐదారుగురు జేబుదొంగల్లో ఒకడు. అతనిచేతులకున్న దురద డబ్బున్న పర్సుగాలి తగిలితే గాని తీరదు.

నెల మొదటివారంలో రాజధాని నగరంలోని బస్సుల్లో జరిగే జేబుదొంగతనాలకు లెక్కలేదు. జేబుదొంగలు చాలామంది కండక్టర్లు చాలామందికి తెలుసున్నవాళ్ళే. కాని దొంగతనం జరక్కముందు కండక్టర్లు చెప్పడానికి వీల్లేదు. దొంగతనం బయల్పడే సమయానికి ముందుగానే జేబుదొంగ బయట పడిపోతాడు.

బస్సులకు, రోడ్లకు, వ్యాపారానికి కేంద్ర

★ రాజధాని కబుర్లు ★

...సం అరీక్ టాక్-నగరంలో. అలాగే శంఖు కాంగరకాలకుకూడా. అక్కడ కూడ్డి ప్రతి అములు జరిపితే ఈ కాంగరకాలు తగ్గ లాయి. అది పోలీసువారు చేయాలంటుంది ఆర్టిస్; ఆర్టిస్ చేయాలంటారు పోలీసు వాళ్ళు. మధ్యలో ప్రయాణీకుల కేబులు



కాంగరు జబిరి కొడుతున్నారు.

* * *

కేవలం చేయాలో తెలియకుండా ఒకటోరకం గాజెంట్ అధికార ఉన్న వ్యక్తిని చూశారు మీరు. కేటుదొంగ అని గురించారు. ఉన్నది, లేనిది చేతులూ కాళ్ళూ విరిచి ఏం చేయాలో ఎరిగి ఉపయోగించుకునే పదిమంది ఇరవైమంది వ్యక్తులు కనబడతారు చూడండి — అవిసై అరసై నుండిలో.

నాలుగు రోజులనుంచి తిండిలేదని నాలుగేళ్ళనుంచి ప్రతిరోజూ ప్రకటించుకుంటూన్న హోస్యధురీణుణ్ణి గురించారా మీరు? కళ్ళులేవని చెప్పుకోడానికి సరిగా మీ ఎదుట వచ్చి భుజంతట్టి పలకరించే ధృతరాష్ట్రుడు కనబడ్డాడా? రాజా ,వడలె రవితేజము లలరగ అనుకుంటూ వచ్చే 'డెక్కర్ ద్వయం' జుట్టుల్ని సైతం నిర్బంధించి అవకలకళ్ళతో రోడ్డుమీద ప్రాకుతూవస్తున్న పిల్ల కనిపించిందా?

వీళ్ళందరూ ఒక పెద్ద వ్యాపారసంస్థలో భాగాలు. తెలుగులో వాళ్ళను బిచ్చగాళ్ళు అంటారు. ఇంగ్లీషులో బెగర్స్ అంటారు. ఏ భాషలోనైనా ముష్టివాళ్ళనడం శ్రేష్టమేమో! ముష్టియుద్ధంలో వీళ్ళు ప్రవీణులు.

ఈ ముష్టివాళ్ళ విషయంలో చర్య తీసుకోవడానికి పోలీసువారికి ఏమిటి అభ్యంతరం? అభ్యంతరం తెలపడానికి ఆర్టిస్టికి ఏమిటి అభ్యంతరం? నగరపాలకసంఘం తెరవబోతుందని గౌరవమంత్రిగారు కొన్ని నెలల క్రిందట శాసనసభలో ప్రకటించిన 'బిచ్చగాళ్ళగృహం' విషయం ఏమైంది?

'ఏమైంది?' అని ప్రశ్నించకండి; అభిమన్యుడిలా 'పంకజ వ్యూహం'లో చిక్కుకున్న రాజధాని పౌరులకు సమాధానాలు కోరడానికి శక్తుల్లేవు!

* * *

మరోరకం బిచ్చగాళ్ళు

మదనమోహన మాలవ్యా కాశీ విశ్వవిద్యాలయంకోసం విసియం విడిచి బిచ్చమెత్తేనాడట. సంగతాలు అప్పుడప్పుడు హరిజనుల కోసం అప్పు తెచ్చుకు పోయి జాపాను. మరోరకం బిచ్చగాళ్ళ సంగతి వినండి.

ఇది ఎన్నికల బుతువు. ఎన్నికచేసి ఓటిచ్చే అధికారం అములులో లేక, ఓటిచ్చి ఎన్నిక చేశామని ప్రజలు సంతృప్తిపడే రోజులు. ఓట్లు బిచ్చంకోసం జోలె తెరచుకొని తిరుగుతున్నారు అభ్యర్థులు!

సందులు గొందులు కొన్ని కూతాత్తుగా కూడిపించడం ప్రారంభించారు నపాలక సంఘ ఉద్యోగులు. అధ్యక్షుల రాత్రిపూట కూడిపిస్తున్నారు రోడ్డు. రోడ్డు కూడిపించి, పెద్ద పెద్ద అక్షరాలతో తమ పేర్లు రాయించుకుంటున్నారు. సింహాసనం అధిష్ఠించబోయే పాలకుల పేర్ల కాకుల పేర్లు మన కాలిక్రిందపడి పాడైపోతాయేమోనని మనకు బెంగ. పేరు పాడైపోతుందనే బెంగలేదు వారికి. మన కళ్ళెపడితేనే చాలు వారికి తమ పేర్లు.

కల్లుపంచి చదవగలం మనం నిశ్శబ్దంగా. కాని - మన చెవులు సోమరిపోతులై పోతాయేమోనని బెంగ వారికి. రాత్రి పన్నెండు గంటలు దాటినా, శబ్దప్రసారక యంత్రాలు ధ్వనులు చేస్తూనే ఉంటాయ్. 'ఎద్దుల జంట' 'ఆకల్ని' మేసేస్తుందని, 'బాణం' ఎద్దుల జంటను గుచ్చుకుంటుందని, 'త్రాసు'లో తూగితే 'ఆకులు' తేలిపోతాయని, ఆకుల చాటున ముళ్లు ఎద్దును గుచ్చుకుంటాయని, అసలు ఎద్దుల కిప్పుడు ఆకాహారం పడనే పడదని-ఏవో ఏవో నినాదాలు రాత్రి ఒంటి గంటవరకు నిద్ర పాడుచేస్తూనే ఉంటాయ్.

నిద్రపట్టక పక్కపై దొర్లుతూన్న సమయంలో హఠాత్తుగా రాత్రి ఒంటిగంట న్నరకి అస్పష్టంగా అపస్వరాలతో 'జన గణమన' వినబడుతుంది. పూర్తిపోకూడా లేచి నిలుచునేసరికి, ఆగిపోతుంది. మరో మూడు గంటలకు మరో పక్కనుంచి వినబడుతుంది. దేశభక్తి పెల్లుబికి ప్రవహిస్తోంది రాజధాని నగరంలో. పౌరులు పూచికపుల్లల్లా కొట్టుకు పోతున్నారు.

నగలనక రాత్రనక శబ్దప్రసారక యంత్రాల ధాటికి తట్టుకొని, సెమ్మదిగా అలవరచు కొన్న పౌరులకు హఠాత్తుగా నిశ్శబ్దం ఆవ హిస్తుంది. ఈ నిశ్శబ్దం భయంకరంగా, దుర్భరంగా ఉంటుంది.

ఈవారం మదిపలుకు

స్వామీ అఖర్థానందులు కొన్ని వారాల క్రితం ఒక లేఖలో నేషనల్ థియేటర్ రూపకల్పనను విమర్శించారు.

ప్రభుత్వం తరువాత శ్రీ బి. ఎస్. రెడ్డి నాయకత్వాన ఒక ఉపసంఘం నియమించింది. శ్రీ బి. ఎస్. నియామకం కోరిక లేదు. థియేటర్ కు మనసంస్కృతికి అను గుణంగా ఉన్న రూపకల్పన చేస్తారని, మద్రాసునుంచి ఒక శిల్పశాస్త్రజ్ఞుడు వస్తాడని రూఢిగా తెలుస్తోంది. బి. ఎస్. కి జేజేలు చెప్పాలి.

....

అంటే, జ్ఞాపకం వచ్చింది; ఈ వారం మళ్ళీ స్వామీజీ లేఖ వ్రాయలేదు.

మనసు

'సంఘం'

చిన్ననాడు మనసు మనసుతో
చేశాను మాయమ్మ బొమ్మ!

ఆ బొమ్మ కలకాలం, అటులే ఉంటుందని,
అనుకొన్నా అందరితో, ఆశించా అందరితో!
చిన్నతనం కొన్నాళ్ళకు, చెప్పకుండ వెళ్ళిపోయె!
చిన్ననాని బొమ్మొక్కటి, చేశానది తెలియకనే!

చిన్ననాని బొమ్మైనా, చిరకాలం ఉంటుందని,
ఊహించా నలుగురితో, ఊరకొట్టా నలుగురితో!
గుండె కాలిబు చేసి—కొమ్మ కొన్నాళ్ళకు వెళ్ళిపోయె!
నింపుగ నీ రూపమ్మును నిలిపితి నే తెలుసుకునే!

కాలే నాగుండెల్లో, కాలూనిన నీ కన్నుల
జాలి చినుకులేరాలెను, చల్లబడెను, ఎడదమరల!
కన్నయ్యా! నువ్వుకూడ, నన్ను విడచి పడుపకురా!
కన్నుమూత పడువరకూ, నినుజూస్తూ నిలుతునురా!

కవితాకింకిణి


ప్రకటించినటం తరువుగా రచనలు పంపి 'కవితాకింకిణి' కవిత్వపు పోటీలో పాల్గొన్న పలువురు సహృదయులకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాము. తొలిపోటీలో ఉత్తమమైనదిగా నిర్ణీతమైన 'మనసు' రచించిన 'సంఘం' (హైద్రాబాదు) ను అభినందిస్తున్నాము. బహుమతిగా రు. 10లు పంపుతున్నాము.

ఇదే విధంగా ఈ పోటీలో ఇక ముందు కూడా పాల్గొని మా యీ ప్రయత్నం విజయవంతంగా కొనసాగడానికి తోడ్పడమని కవయిత్రులను తిరిగి అర్థిస్తున్నాము.

రచనలు పంపేవారు కవరుమీద 'కవితాకింకిణి'కి అని స్పష్టంగా వ్రాయాలి. ఉత్తమ రచన ఎన్నికలో తుదినిర్ణయం సంపాదకులదే. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

'కవితాకింకిణి' పోటీలో వచ్చిన రచనలను వారం విడిచి వారం ప్రచురించటం జరుగుతుంది. తక్కిన్నా వాటిలో శ్రేష్ఠమైన వాటిని తరువాత వేరుగా ప్రచురించగలము.

—సంపాదకుడు.



రత్న

శర్మ వేలిమీద ఉంగరం చూడగానే కొందరు చుట్టూ మూగారు. వారిలో ఒకరు శర్మచేతిని పైకెత్తి గచ్చకాయంత ఉన్న కెంపుని ఆశ్చర్యంతో పరీక్షిస్తూ ఉంటే తక్కినవారిలో దానిగురించి చిన్నవాదం చెలరేగింది. నిజమయినదే నని కొందరంటే 'ఇమిటేషన్' అని మరి కొందరన్నారు. ఒకవేళ నిజమయితే శర్మ కింత పెద్దరాయి కొనేందుకు డబ్బు ఎక్కడిదని మాట తప్ప ఎవరికీ తోచినట్లు లేదు.

"శుద్ధ 'ఇమిటేషన్'! అనుమానం లేదు." ఒక పెద్ద కంఠం వినిపించగానే గదిలో గొడవ కొంచెం తగ్గింది. "అంతే నంటారా?" శర్మ నవ్వుతూ చెయ్యి విడిపించుకుని తనచుట్టూ మూగినవారి తలలపైన నుంచి గణపతిరావుగారివైపు చూశాడు. కాని అంత ఖచ్చితంగా 'ఇమిటేషన్' అని చెప్పిన గణపతిరావుగారు తల తిప్పేసుకుని ఒక బల్లదగ్గర కూర్చున్నాడు.

కొ. తిరుమలరావు

"అవును, గణపతిరావుగారూ! సరిగానైనా చూడలేదు. ఎలా చెప్పగలిగారూ?" అని ఎవరో అడిగారు. ఆయన జవాబేమీ చెప్పలేదు; పైగా జేబులోనుంచి చిన్న చుట్ట ఒకటి తీసి వెలిగించటం మొదలుపెట్టాడు. ఆయన చుట్టూ చేరినవారిలో ఇద్దరు దాని ఘాటుకు తట్టుకోలేక దూరంగా జరిగిపోయారు. శర్మమాత్రం గణపతిరావుగారికి ఎదురుగా కూర్చుని, "చెప్పాలి! తప్పించుకు పోతే ఊరుకోం," అన్నాడు. అప్పటికీ గణపతిరావుగారు మాట్లాడలేదు. పొగ వదులుతూ కూర్చున్నాడు. మా క్లబ్బులో ఏది జరిగినా సరే ఆయన వాక్యం కలిగించుకో వలసిందే; అందుచేత ఈ మౌనం మాకు నచ్చలేదు. "చెప్పి తీరా" లన్నాము, కొన్ని క్షణాలతర్వాత గణపతిరావుగారు. "ఏదీ, ఉంగరాన్నిలా ఇవ్వండి," అన్నాడు. దాన్ని పరీక్షించి, "అనుకున్నట్టే, పూర్తి నకిలీ!" అని బల్లమీద నిర్లక్ష్యంగా విసిరి వేశాడు.

"రత్నపరీక్ష క్షుణ్ణంగా తెలిసినవాడికి వొక లెక్కటోయ్!" అన్నారెవరో వెనకనుంచి. అందరూ గొల్లుమని నవ్వారు. గణపతిరావుగారు గంభీరంగా, "అనుమాన

పరీక్ష



మేమన్నా ఉంటే 'ఎక్స్‌రే' తీయించండి." అన్నాడు. ఇందాక వెనకనుంచి అరిచిన అతను, "వీటికన్నా పెద్దవి మాసిన మనకి ఒక లెఖ్ఖా ?" అన్నాడు మళ్ళీ.

"నిజంగా మాశారండీ !" శర్మ ఆశ్చర్యం నటిస్తూ అడిగాడు.

"కావలిసినన్ని." గణపతిరావుగారు చుట్టపొగ దట్టంగా వదిలారు.

"ఎంత పెద్దవండీ ?" శర్మ మళ్ళీ అడిగాడు.

"నిమ్మకాయ లంతవా ?'' ఈ మాట ఇంకొక రెవరో వెక్కిరింపుగా అన్నారు. గణపతిరావుగారు గొంతుక సవరించుకున్నారే గాని మాట్లాడలేదు.

"పోనీ కోడి గుడ్లంతవా ?"

"అంతకన్నా" గణపతిరావుగారి గొంతుక కొంచెం బొంగురు పోయింది." చూస్తు కొదు, బూడిదచేసి పారేశా."

"బూడిద చెయ్యాటమేమిటండీ ?" శర్మ కనుబొమ లెగరేశాడు.

గణపతిరావుగారు గొంతుక మళ్ళీ సవరించుకుని "ఈ లోగ కాఫీ తాపుంచన్నారు. ఒకరస్కోసం కబురుపంపించండి ఎవరైనా..." అన్నాడు. "చెప్పిస్తే చెప్పాలి!" మొదట అయన్ని వెక్కిరించిన కంఠం మళ్ళీ వ్యంగ్యంగా పలికింది.

"భరతపురం జమీందారుగారి కాలంలో ..." అని గణపతిరావుగారు మొదలు పెడుతూ ఉండగా కాఫీ వచ్చింది.

"పోదాం పద! భరతపురం జమీందారు అరి కాలమూ, క్రీస్తుపూర్వమూనూ" పట్టాభి ఖంతగట్టిగా మాట్లాడ్డంలో తాత్పర్యం లోపించిందనిపించిందిమాకు. కాని గణపతిరావుగారు ఒకసారి ముఖం చిట్లించుకోవడంతప్ప వేరేఏమీ చెయ్యలేదు. పట్టాభి కావాలని పెద్దచప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయాడు. 'ఓ! ఆయనకాలంలో ?" శర్మ గణపతిరావుగారిని కుతూహలంతో అడిగాడు. అతని ఉంగరం సంగతి అందరూ మరిచిపోయినట్లున్నారు.

"ఇది పాతిక ముప్ఫై సంవత్సరాల క్రింటటి మాట. (అని గణపతిరావుగారు చెప్పడం మొదలు పెట్టాడు) అప్పటికి నా కన్నా నా అంతే వయస్సుంటేదేమో! భర్త్యారాయుడు గారు-జమీందారుగారి పేరు అదే - ఒకసారి [illegible] నా [illegible] కబురు [illegible]. [illegible] అప్పటికి నా [illegible] [illegible] [illegible].

రత్నపరీక్ష

అయినా వారిద్దరూ ఆయనకేదో అభిమానం వల్ల వెంటవస్తున్నారు. ఇంతకీ ఆయన బొంబాయికి వెళ్లడం ఒక పెద్ద రత్నాన్ని కొనడంకోసమని చెప్పడం మర్చిపోయాను. అది ఈ దేశానికి వచ్చినట్లు పేపర్లలో కూడా పడింది. చాలామంది దాన్ని కొనటానికి ఎగబడుతున్నారని శర్వారాయుడుగారు చెపితే నేను ఆశ్చర్యపడలేదు. కాని ఈయన ఎలాగయినా తక్కినవారికంటే ఎక్కువ పాడి కొనేస్తాడని నాకు తెలుసు. నేను కూడా వెంట వెడుతున్నానాయన...

"బొంబాయి చేరిన గంటలోనే ఆ రత్నం అమ్మకానికి పెట్టిన వర్తకుని అంగడికి వెళ్ళాము. వెళ్లిన అరగంటలోనే బేరం ముగించివేశాము. కనీసం ఒక పార్సీ, ఇద్దరు గుజరాతీలు, ముగ్గురు మార్వాడీలు, నలుగురు మహారాజులు ఆయనతో పోటీగా పాడారు. కాని ఏంలాభం? ఓడిపోయారు......

"రత్నాన్ని అమ్మిన వర్తకుడు దాన్ని ఎలా తీసుకువెడతారని అడిగాడు. 'ఇన్సూరెన్సు' విషయమై ప్రస్తావిస్తే శర్వారాయుడుగారు అతన్ని ఉరిమి చూసి, 'మా దగ్గరున్న వాటికెప్పుడూ బీమా చేయవలసిన అవసరం రాలేదన్నారు. నాదు కిక్కురుమనకుండా ఊరుకున్నాడు. సరే, మేము దిగిన హోటలుకు తిరిగి వచ్చేశాము. నమ్మితే నమ్మండి, లేకపోతే పోండి కాని ఆ రత్నం కనీసం కోడిగుడ్డంతేనా ఉంది. శర్వారాయుడుగారు విశ్రాంతి తీసుకుంటూ ఉండగా నేను దానిని ఓవంక జాగ్రత్తగా పరీక్షిస్తూ ఉన్నాను.

"టెలిఫోన్ గంట మోగింది. 'రిసీవర్ తీసి, 'హల్లో' అన్నాను. "భరతపురం జమీందారు గారా?" అని అడిగారు. 'ఆయన నిద్రపోతున్నారు నాతో మాట్లాడవచ్చు,' అన్నాను. "మేము హోటలువాళ్లమండీ, ఆయనకోసం ఎవరో అడుగుతున్నారు." 'నాకు "కనెక్షన్" ఇవ్వండి' అన్నాను. కొంతసేపైన తర్వాత ఎవరో భరతపురం జమీందారుగారి కార్యదర్శితో మాట్లాడుతున్నామా?" అని అడిగారు. 'ఇంచుమించు' అని జవాబిచ్చాను. 'మీరు కొన్న రత్నాన్ని బీమా చెయ్యలేదని విన్నాను. నా పేరు రారాబింగ్ - దాన్ని కాజేయ్యబోతున్నానని ముందే చెబుతున్నాను. జాగ్రత్త పడండి!...' అవతల రిసీవర్ పెట్టేశారు. రారాబింగ్ అనగానే నాగుండె కొంచెం కొంచెంగా కొట్టుకుంది. అతని పేరు వినని వారెవరు! [illegible]

రాయుడుగారు టెలిఫోన్‌గురించి అడిగారు. దాచకుండా చెప్పేశాను. ఇద్దరం దాని విషయమై ఆలోచించసాగాము. పోనీ ఫిర్యాదు చేయించి పోలీస్ రక్షణక్రింద పెడదామా అంటే సర్వారాయుడుగారు నామీద కూడా విరుచుకుపడ్డారు.

"చివరకు ఈ నిర్ణయానికి వచ్చాము— ఏం! పట్టాభి! వెళ్ళిపోతానన్నావ్ మళ్లీ వచ్చావేం?" అంటూ గణపతిరావుగారు మధ్యలో కథని ఆపేసి ప్రశ్నించాడు. మేమెవరం పట్టాభి రాకని గమనించనే లేదు! ముందు కొంచెం తికమకపడ్డా, తర్వాత, 'నీ కథని విని ఆనందింపాలనికాదు! ఏం కోస్తున్నావో తెలుసుకుందామని!' అని నవ్వేశాడు పట్టాభి. వారిద్దరిమధ్యా ఉన్న పోటీవల్ల ఇటువంటి సంఘర్షణలు జరుగుతూనే ఉండేవి; పట్టాభి కూడా ఏదో కల్పించుకుండా మనసు నేనాడు కాని ఎప్పుడూ గణపతిరావుగారు అతన్ని మాట్లాడనీయకుండా చేసేవారు.

"సర్లే; అయినా ఇటువంటివి నాలాంటి వాడు చెప్తేతప్ప నీకెలా తెలుస్తాయి?

"ఏమంటున్నావు? ఏర్పాట్లనుగురించి కదూ? అసలు మేము అనుకున్నాడు బొంబాయిని వదిలి తిరిగివచ్చేద్దామనుకున్నాము. ఇప్పుడు సర్వారాయుడుగారూ నేనూ కొత్త 'ప్లాన్' వేశాము. ఆ రత్నానికి గాజు నమూనా ఒకటి చేయించి దాన్ని నేను తీసుకువెళ్తూ, ఈ సంగతి ఎవరికీ తెలియనీయకుండా అసలు రత్నాన్నే నేను తీసుకుని వెడుతున్నట్లు పుకారు పుట్టించేట్లూ నిశ్చయించాము. మీకు రెండు అనుమానాలు కలుగవచ్చు. ఒకటి, వెంటనే నకిలీ రత్నాన్ని సంపాదించటం ఎలాగ? రెండు, ఈ పుకారు పుట్టించడం ఎలాగ?

"సర్వారాయుడుగారికి ఇవే అనుమానాలు తోచాయి. కాని నా సలహాప్రకారం నడుచుకున్నాడు కనుక చిక్కేమీ లేకపోయింది. వెంటనే నాకు తెలిసిన గాజు వర్తకుడి దగ్గరకుపోయి ఒకనకిలీ చేయించుకుని వచ్చాను. (అతను నాకు బాగా స్నేహితుడు గనుక చిక్కేమీ లేకపోయింది.) ఇంతలో హోటల్‌వాళ్ళతో చెప్పి రైలు ప్రయాణానికి నా టిక్కెట్‌ను ఆ వేళకే మార్చుకున్నాను. ఇది చెప్పేటప్పుడు, వీలుంటే ఒకపెట్టె మొత్తంగానే 'రిజర్వ్' చెయ్యమని కోరాను. వీలునిబట్టి ప్రయత్నిస్తామన్నారు. సర్వారాయుడుగారు అసలు, నకిలీరత్నాలు రెండిటినీ రెండు పెట్టెలలో పెట్టారు. ఇవి రెండూ అచ్చం ఒకవిధంగానే ఉన్నాయి. [illegible] నకిలీది నాకిస్తానన్నాడు. మద్రాసు చేరగానే తనకు హైద్రాబాద్‌కు టెలిగ్రామ్ ఇవ్వమని కోరాడు. అక్కడ ఆయన [illegible] దాన్నే నిచ్చినట్లు మాట

అన్నట్లు చెప్పటం మర్చిపోయాను. మేమిద్దరం కూడా హైద్రాబాద్ మీదుగా వద్దామని మొదట అనుకున్నామంలెండి. "గణపతీ! తుపాకీ ఏమైనా తీసికెళ్తావా?" అని అడిగాడు ఆయన. నేను అక్కర్లేదన్నాను. అదీకాక నాకు లైసెన్సు కూడా లేదు. 'పోనీ కనీసం ఒక కత్తి అయినా దగ్గర ఉంచుకో!' అన్నాడు సర్వారాయుడుగారు. దేవుడిచ్చిన చేతులున్నాయి చాలు అన్నాను.

"రైలు టిక్కెట్టు దొరికిందని వేరే చెప్పనక్కర్లేదు. సిద్ధమయి బయలుదేరబోతూ ఉంటే సర్వారాయుడుగారు, 'ఇదిగో!' అని రత్నాన్ని ఇచ్చారు. లాగూ జేబులో పెట్టుకున్నాను. ఆయనదగ్గర సెలవు పుచ్చుకుని స్టేషన్‌కు బయలుదేరాను. విశేషమేమీ లేకుండానే ప్రయాణం మొదలుపెట్టాను. పెట్టె మొత్తం నా క్రిందే ఉండి గనుక తలుపులన్నీ బిగాయించిపడుకున్నాను. పడుకున్నానే కాని నిద్రపట్టిందని చెప్పలేను. రాత్రి రెండుమూడు సార్లు కిటికీని, తలుపుని ఆడించి చూసినట్లు అనుమానం వేసింది. దొంగలొస్తేమాత్రం నకిలీరత్నాన్నే కదా అని నవ్వుకున్నాను.

"సక్రమంగా మద్రాసు చేరుకున్నానండీ: స్టేషన్‌కు సర్వారాయుడుగారి తాలూకు కారూ, డ్రైవరూ వచ్చారు. నా ప్రయాణంలో జరిగిన అకస్మికమయిన మార్పువల్ల, తన యజమాని ఊళ్లో లేకపోవడం వల్ల, తను మాత్రం వచ్చానని చెప్పాడు కారు డ్రైవరు. నేను వెళ్ళేచోటు అడయారులో ఉంది. చుట్టుపక్కల ఇళ్లు అట్టేలేవు. ప్రస్తుతం తనూ ఇంకా ఇద్దరు ముగ్గురు నౌకర్లూ తప్ప ఇంట్లో మరెవరూ లేరని డ్రైవరు చెప్పాడు.

"ఇంటిలో సామాను విడిచిన తర్వాత స్నానానికి వెళ్లాను. పనివాళ్లలో ఒకడు అప్పటికే వేడినీళ్లు కాస్తున్నాడు. మధ్య బొగ్గు వేసి చుట్టూ కాగు ఉండే రకం బాయిలర్ మీరు చూసే ఉంటారు. అతన్ని పంపివేసి తలుపు వేసుకున్నాను. లాగూ జేబులో పెట్టె చేతికి తగిలింది. ఎందుకో దాన్ని తీసి రత్నాన్నొకసారి చూడ బుద్ధివేసింది— గాజుదే అయినా అందంగా ఉంది. ఆ గదిలో వెలుగు అట్టే లేకపోయినా ధగధగ మెరిసిపోతోంది! సర్వారాయుడుగారి నడిగి దాన్ని తీసుకోవాలనుకున్నాను! సరే, దాన్ని ఒక మూలపెట్టి చొక్కా తీసెయ్యబోతూఉంటే తలుపునెవరో తట్టారు. 'ఎవరది?' అన్నాను కసురుగా. 'నేను, రామసింగును!' అని జవాబు వచ్చింది. సందిగ్ధంలో పడ్డాను. గాజు రత్నాన్ని వాడికి ఇచ్చేసెయ్యడమా లేక ఎదిరించటమా, అని. ఆ అవస్థలో కూడా

([illegible] వ పేజీ చూడండి)

మీ సాహిత్య పరిచయం ఎంత?

సాహిత్య ప్రపంచానికి సీమలు లేవు. కాలదేశాలకే కాదు దానికి రాజకీయాలకి మార్గాలు లేవు. సాహిత్యం పట్ల అభిరుచి కలుగజేయడం కొంత కష్టమే. ఆ పుట్టుకతో వచ్చిన వారికి అఖండమైన ఆసక్తి జిజ్ఞాస వృద్ధి చివరికి వ్యాధిగా పరిణమించడం మాత్రం చాలా సులభం! ఆసక్తి ఎంత అయినా సాహిత్యం అంతా చదవడానికి జీవితకాలం చాలదు. కేవలం రుచిచూడడం మాత్రమే సాధ్యం.

ఎన్ని రకాలు ఎంత పుట్టుకు రుచి చూస్తున్నా వానిలో రకరకాల భేదాలు ఉంటాయి.

అయితే ఒక్కటి నిజం. అన్ని రకాలు క్షుణ్ణంగా అవలోకించడానికి వ్యవధి లేక పోయినా ప్రతి రకంలోను పైపైగా రుచిచూడడమే కాదు పూర్తిగా నమిలి మ్రింగి జీర్ణించుకొనదగిన ఉత్తమమైన సాహిత్యం ఉంటుంది. అలాంటివి అన్నీ చదువుకోవడానికి మన ఆయువు పూర్తి కావలసి లెక్క.

అలాంటివి కొన్ని మీరు పొరపాటున ఎవరిమట్టుకు వారు తమకు సాహిత్యంలో ఉన్న పరిచయం ఎంతో పరీక్ష చేసుకొనడానికి సాధనంగా వానిని మీకు అందజేస్తున్నాము. తీరిక సమయంలో తీరికగా అన్ని ప్రశ్నలు చదవండి. సమాధానాలు ఇట్టే స్ఫురిస్తాయి. వాటిని ఒక కాగితంమీద వ్రాసి ఉంచండి. తరువాత పేజీలో ఇచ్చిన సమాధానాలతో పోల్చి చూడండి.

ప్రతి ప్రశ్నకు దానికి సమాధానం దొరికే వ్యవధి అంచనా వేసి కొన్ని మార్కులు నిర్ణయించాము. మొత్తం ప్రశ్నలు ప్రధానమైనవి అయిదు. ఒక్కొక్క దానిలో కొన్ని ఉపప్రశ్నలు ఉన్నవి. మొత్తం మార్కులు 25.

సమాధానాలు అన్వేషించే వారికి లభించే మార్కులనుబట్టి వారికి ఈ దిగువ పేర్కొన్న విధంగా యోగ్యతలు నిర్ణయించాము. ప్రశ్నలకు సమాధానం చెప్పి మీ మీ స్థానాలు మీరే నిర్ణయించుకొనండి.

22½ మార్కులు అంతకు మించి లభించేవారు సాహిత్యంలో గొప్పదైన పరిచయం అధికారం సంపాదించినవారు.

20 పైగా 22½ లోపు—చెప్పుకోదగిన పరిచయం సంపాదించినవారు.

15 పైగా 20లోపు—తగుమాత్రం పరిచయం సంపాదించినవారు.

12½ పైగా 15లోపు—సామాన్యమైన పరిచయం సంపాదించినవారు.

ప్రశ్నలు

1. (అ) తెనుగులో మొట్టమొదట రామాయణ గాథ రచించిన కవి ఎవరు?

(ఆ) 'కలుపటము ఒంటె కొలిచట్నము.'
ఇది ఏది కాదగును?

(ఇ) గోటేవాధము వేంకటపతి
సాహితీసేవకు నిదర్శనము ఏమి?

(ఈ) "సింగంబాకటితో గుహాంతరమునం జేడ్పాటుమైనుండి
మాతంగస్ఫూర్జిత యానదర్శన సముద్యత్క్రోధమై
వచ్చు నోజం గాంతార నివాస ఖిన్నమతి నస్మత్సే
నపై వీఁడు వచ్చెం గుంతీసుతు మధ్యముం డదె సమరస్థేమాభి
రామాకృతిన్."

ఈ పద్యం ఏ కావ్యములోనిది? ఆ కావ్య కర్త పేరేమి?

(ఉ) 'దేశభాషలందు తెలుగు లెస్స' అని తొలిపాటి సిద్ధాంతి
[illegible]

(ఈ ప్రశ్నలకు ఒక్కొక్క మార్కు.)

2. ఈ దిగువ పేర్కొన్న వాక్యాలు ఏయే గ్రంథాలలోనివి?

(అ) "శారద నీ తలపున రామకృష్ణ కవిచంద్రా సాంద్ర కీర్తిసాంద్రా!"

(ఆ) "ఆ రాణి ప్రేమ పురాణం
ఆ ముట్టడికైన ఖర్చులూ
మతలబులూ కైఫీయతులూ
ఇవి కాదోయ్ చరిత్ర కర్థం."

(ఇ) "ప్రాగ్వనప్రకరంబున కసముకేడు
లెస్సు గొన్నది నవకథా కృతిని మించి"

(ఈ) "బుద్ధి జాడ్యజనితో దాదుటె నగా గోద్రియల్."

(ఉ) "పుత్రుల్ సిద్ధిన తెలుగన్న జనకుల్
కోటింతు కల్ల వృత్తుక మిత్రత్వంబుల
బుద్ధి చెప్పి..............."

(ఈ ప్రశ్నలకు ఒక్కొక్క మార్కు.)

3. ఈ దిగువ వరుసగా కొందరు రచయితల పేర్లు, కొన్ని రచనల పేర్లు ఉన్నవి.
ఏయే రచయితల రచనలు ఏవి?

రచయితలు

(అ) కందుకూరి రుద్రకవి. (ఆ) శ్రీనాథుడు. (ఇ) ఉన్నవ లక్ష్మీనారాయణ. (ఈ) వెంటూరి వెంకటసుబ్బారావు (ఉ) కంకంటి పాపరాజు. (ఊ) బహుజనపల్లి సీతారామాచార్యులు. (ఋ) సురవరం ప్రతాపరెడ్డి. (ౠ) పిల్లలమర్రి వీరభద్రుడు. (ఎ) కట్టమంచి రామలింగారెడ్డి. (ఏ) విశ్వనాథ సత్యనారాయణ.

రచనలు

(అ) పల్నాటి వీరచరిత్ర. (ఆ) [illegible]. (ఇ) సుగ్రీవ విజయం. (ఈ) 'హిందూలా' (ఉ) శబ్దరత్నాకరం. (ఊ) ఉత్తర రామాయణం. (ఋ) ముసలమ్మ మరణం (ౠ) హిందువుల పండుగలు. (ఎ) శృంగార శాకుంతలం. (ఏ) ఋతు సంహారం.

(ఈ ప్రశ్నలకు ఒక్కొక్క దానికి అరమార్కు.)

4. (అ) కాళిదాసు రచించిన ఒక నాటకం పేరు, ఒక కావ్యం పేరు చెప్పండి.

(ఆ) 'మృచ్ఛకటికం' రచించినది ఎవరు?

(ఇ) 'గోరా' రచించిన వారెవరు?

(ఈ) 'నిర్మల' నవల రచయిత ఎవరు?

(ఉ) తమిళ సాహిత్యంలో కల్లా ప్రసిద్ధి చెందిన రామాయణం రచయిత పేరేమి?

(ఈ ప్రశ్నలకు ఒక్కొక్క మార్కు).

5. (అ) 1. 'టామ్ జోన్స్'
2. 'కెనిల్ వర్త్' నవలలు రచించినవారు ఎవరు?

(ఆ) 1. "ప్రెల్యూడ్" ఖండకావ్యం,
2. "కింగ్ లియర్" నాటకం రచించినవారు ఎవరు?

(ఈ ప్రశ్నలకు ఒక్కొక్క దానికి పావుమార్కు).

(ఇ) 1. 'ఫాదర్ గోరియట్' నవల రచించిన వారు ఎవరు?
2. గెటే రచించిన ప్రసిద్ధ నాటకం పేరు ఏమి?
3. బోరిస్ పాస్టర్ నాక్ రచించిన ఒక నవల పేరు ఏమి?
4. 'కాప్టన్స్ డాటర్' రచించినది ఎవరు?
5. సెర్వాంటిస్ రచించిన నవల పేరు ఏమి?
6. 'డివైన్ కామెడీ' రచించినది ఎవరు?
7. 'టామ్ సాయర్' నవల రచించిన దెవరు?
8. "డాల్స్ హౌస్" నాటిక రచయిత పేరు ఏమి?

(ఈ ప్రశ్నలకు ఒక్కొక్క దానికి అరమార్కు).

(సమాధానాలు 69-వ పేజీలో)



తెలుగు వెలుగులు 41

వీణావాణిలో లాలిత్యానికీ, శైలికీ, శాస్త్రీయతకు, నవ్యతకు ఈమని శంకరశాస్త్రి గారి పాణి పెట్టింది పేరు. విద్యపై ప్రభుత్వం, దానిని సవ్యంగా నడపగల విచక్షణ, నిగ్రహం, చక్కగా ఉపయోగించుకోగల భావుకత, అందుకుతగిన ప్రయోగశీలత, దానికి కావలసిన సాహసం, ఆత్మవిశ్వాసం కూడబలుక్కున్నట్టు గుమిగూడే అరుదైన సందర్భాలలో ఆయన వీణమీటు మేటిదని పండితులంతా మెచ్చుకొంటారు.

శంకరశాస్త్రి గారు వైణిక వంశంలో పుట్టి పెరిగారు. తండ్రి అచ్యుతరామశాస్త్రి గారివద్ద శాస్త్రం మాత్రం సంగ్రహించి, కొద్ది కాలంలోనే తనకొక శిల్పాన్ని తానే సృష్టించుకున్నారు. తన కొత్తతరానికి తానే 'స్వరవడి' మీటి ఒక సంప్రదాయానికి నాంది వ్రాసుకున్నారు. కళ ఆలంబనంగా పుటిన శాస్త్రానికి, కళను శాసించి దిగ్బంధం చేసే దుడుకుపాటు ఉంది; ఇదితగదైన మార్గమని మాత్రం చెప్పతగు సంప్రదాయం అటూ ఇటూ ఆకాశకుడ్యాలు కట్టి, 'ఇదేదారి' అనిపించచేసే బంధనా శిల్పాన్ని అవలంబిస్తుంది. చూడ్డానికి మెత్తనివాడైనా, నిజానికి 'గట్టి' వాడైన శాస్త్రి గారు ఈ రెంటినీ కాదన్న రోజులలో, ఈనాటి నాదన్న రోజులలో, తోటివారికి వెంటివారికి కూడా ఉట్టిపోకిరీగా, కట్టుతప్పుతున్న వాయిదుడుగా కనబడ్డారు. అయినా మెలిపెట్టి, జనరంజకం కాని సంగీతం కాసేరదన్న దొకటి గీటురాయిగా, కళ నిత్యవరిష్ణు వన్న మహావాక్యం జీవితంలో తూచా మన్నించతగ్గ సూత్రంగా ఆయన ప్రయోగ సాధన, నాదారాధన సాగించారు; తలపాగా చుట్టుకుని, ఊపిరి సలపకుండా కందువాలు చేసుకొని కూతం పెట్టి కూర్చుని కాక రాగిణులతో సరాగాలాడారు. గిలిగింతలు పెట్టి చిరునవ్వు లొలికించారు. కొత్తదారులవెంట తీసుకువెళ్లి కొత్తదృశ్యాలు చూపించారు. వాది ప్రతివాది స్వరాలను అపూర్వమైన ఛేదించి నిర్వర్తించి కొత్తస్నేహాల పట్ల ఉత్సుకత కలిగించారు. నవనవస్వరపదాలలో అలంకరించి అందాలకు అద్దాలు పట్టారు. "నాతెలిసి నాదు శుద్ధస్వరాలనే శాస్త్రీయమైనవి చేశాను. ఇప్పుడవే ఎన్నో కొత్తవి వచ్చాయి. ఇంకెన్నో రావాలి" అని వాదించారు. సంగీతానికి జన్యం, గమ్యం ఓంకారమే. అది తప్పనంతవరకూ మధ్యలో ఎన్నో విధాల విహరించి ఓంకారం విశ్వరూపాన్ని బహుముఖాల దర్శించవచ్చునని నిరూపించారు. ఇవన్నీ ఇన్నివాక్యాలలో చెప్పేచోరకే ఉంటే శాస్త్రిగారు ఇంకా చాలా గొప్పవాడనిపించుకునే వారేకాని, ఆయన వాదమంతా వీణాతంత్రీ నాదమే.

ఉత్తరాది-దాక్షిణాత్య సంగీతరీతుల సమ్మేళనం సాధించే శ్రవణానందాన్ని ఆయన వీణ మీద మీటి చాటారు. ఉత్తరాదిన ప్రసిద్ధ సితార్ విద్వాంసుడు అబ్దుల్ హలీం జాఫర్ ఖాన్‌తో ఆయన చేసిన సంయుక్తగానసభ కచ్చేరీల ప్రశంసలనూ అందుకొని, ఆ సమ్మేళన వాదానికి మరింతబలం చేకూర్చింది.

(ఎవరెస్టు విజయం సందర్భంగా) ఆదర్శ శిఖరారోహణం, మధుర స్మృతి, స్వరతరంగిణి, వేణు ప్రణయం, (వేణువులతో సింఫనీ), ఉదయ వసంతం (ఆమనికి ఈమని స్వాగతం) వంటి సమ్మేళనాలను కూర్చిన మొదటి రచయిత ఆయనే. పాశ్చాత్య శిల్పమైనా, దానికి భారతీయత ఉందనిపించే రీతిగా చేసిన ఈ కృతులలో అద్భుతమైన ప్రయోగాలున్నాయి. స్థాయివారీగా ఎన్ని ఏర్పరచిన గాత్రాలలో స్వర సమ్మేళనం విశిష్టమైనది.

ధనంజయుని ధనుష్టంకారంలాగే ఈమని వారి వీణాఝుంకారానికి ఒక విశిష్టత ఉంది; ఆయన రాగప్రస్తారానికీ, స్వరకల్పన శిల్పానికీ, ఆవిరిపోయేమూర్ఛనలకూ ఒక ప్రత్యేకత ఉంది. వేదమంత్రాలను, ఆయన వీణ ఉచ్చరించినపుడు అది ఓంకార 'ఘోషవతి' అయి వ్యాప్తయంలో మారుమ్రోగుతుంది. బాధ, భక్తి, ప్రేమలపై ఆయన వ్యాఖ్యానించినపుడు, ఆయన మూర్ఛనలు ఉదాత్తమైన ఉపన్యాసాలై సాగుతుంటాయి. రాగలతాంతాలు, త్యాగరాజ స్వామితో ఆడిన సరాగాలలా, వారిద్దరికీ పరస్పరం ఉన్న అనురాగాలలా కోమలంగా పరిమళ భరితంగా వాసిస్తాయి..!

★



మాస్కో వీధుల్లో రాష్ట్రపతికి స్వాగతమిస్తున్న సోవియెట్ ప్రజలు

న్యూఢిల్లీ లేఖ — శ్రీ కృష్ణ

రాజధానిలో మాంద్యం; విదేశపర్యటనల పరంపర

గడచిన వారం రాజధాని నగరంలో సందడి [illegible]. అంతా మందకొడిగా ఉన్నది. [illegible] ఇంతటి స్తబ్ధత్వం ఇదివరకు ఎన్నడూ [illegible] ప్రత్యేక విశేషములు కూడా [illegible] కొత్త [illegible] కార్యక్రమం [illegible] [illegible]

ప్రధాని శ్రీ [illegible] [illegible]

[illegible] ఢిల్లీ [illegible] [illegible]

కాపురం ఉండేది. [illegible] కాలంలో [illegible] అంతరాయం కలిగేది. కాని [illegible] కాలం అంతా కాదు.

[illegible] ప్రారంభంలో [illegible] [illegible] ప్రభుత్వ కార్యకలాపాలన్నీ [illegible]

[illegible]

(60-వ పేజీ చూడండి)

సభాపర్వము-1

కలౌ పాపహర్త్రే
స్థావరస్య చరస్య చ
జగతః సుఖకర్త్రే
ప్రభవిష్ణూ మహేశ్వరో
బుద్ధిప్రియాయ బుద్ధాయ
ప్రబుద్ధాయ మహాత్మనే
హారయే విష్ణవే తుభ్యం
నమః సర్వాత్మనే గురో

అరిష్టునికి అరిష్టము కలిగినమాట వినగా కంసునకు తనకు అరిష్టము కలిగినట్లు వుంది. దారులవలన అరిష్టవధోదంతం విని కంసుడు నిజం ప్రియుడైన భూతాత్ముడు పోగొట్టుకొని గతానుప్రతిముడై పోయినాడు. ఈ అరిష్టుడు తనకు హార్దికబంటులలో బంటు. అతని తరువాత తాను నమ్మినవాడు, తన నమ్మకమునకు అనర్హుడైనవాడు ఒక్కడే మిగిలి వాడు. అతడు కేశి. ఈ కృష్ణుడు ఈ కేశినిగూడా హతమారుస్తాడు. మరితన్ను వదిలి పెడతాడని ఎక్కడవుంది! ఇది దేవుడో మహామాయలాడుడు పోతువున్నాడు! తాను బాలుడై, అబాలమైన చేష్టలు చేస్తున్నాడు. అతనిముందు ప్రాణమనిల్వదేదు. కదలుడు ఆగదేడు. ధనమదు పనికిరాదేదు. తన మాతలలో, బంటులలో, స్నేహితులలో, అనుచరులలో, మంత్రులలో అందరిని ఈ కృష్ణుడు కొట్టుకు పెట్టుకుంటున్నాడు. ఈ కృష్ణుడు ఎవరు? నందగోపుని నందనుడా? నందగోపనందనుడే అయితే ఇన్ని అద్భుతకృత్యాలు ఎట్లా చేస్తాడు? పల్లె గొల్లల ఇండ్లలో సింహం ఎట్లా పుడుతుంది? కంసుని మనస్సులో ఒక అనుమానం మెదులుతోంది. ఈ కృష్ణుడుగూడా వసుదేవుని నందనుడై వుంటాడు! కాని అట్లా అని చెప్పడం ఎట్లా! అది కంసునికి తెలియదు. అది తెలియదు గనుక ఈ కృష్ణుని ఏమి చేయాల్లో తోచదు. ఇప్పుడు అరిష్టుని వధ జరిగిన మాట విన్నంతగా, అసలు కంసునికి ఏమీ తోచడం లేదు. ఏమీ తోచని వాని విధంగా భయాలు ప్రమ్మురుకున్నాయి. ఎవరెన్నా చుట్టుకొ కనుకుంటున్నాడు. అతనికి తన్ను గూర్చిన భయం అధికమైపోతున్నది. ఆ భయంలోనే మనస్సును సమాధానం పెట్టుకుంటున్నాడు. ఈ కృష్ణుడు పట్టెపనివాడు. అతనిమీద కేశిని ప్రయోగిస్తాను. వాడు బాలుడో, కువలయాపీడాన్ని ప్రయోగిస్తాను. అదిగూడా చాలని పక్షంలో, చాణూర ముష్టికులు వుండనే వున్నారు. వారు పినుగుల పిడికిలిలోపట్టి నువ్వుగింజను నలిపినట్లు నలిపేయగలబంటులు. వారి ముందు ఈ కృష్ణుడు ఆగలేడు. అట్లా ఆగలేడు అనుకోగా, కంసునికి ఒక ధైర్యం వస్తున్నది. ఆ వచ్చిన ధైర్యం అత్యనిష్టంకాదు గనుక నిల్వడంలేదు. అందువలన అంతలో ధైర్యంగా, అంతలో భయంగా అతని మనస్సు వేగిపోతున్నది. ఆ ధైర్యంలో అతనికి తన భృత్యులు, జ్ఞాపకం వస్తారు. అభయంలో అతనికి నారదుడు జ్ఞాపకం వస్తాడు. ఆ నారదుడు తన్ను దేవకికి అష్టమ గర్భంగా ఉదయించిన వాడు చంపగలడని చెప్పిపోయినాడు. దేవకి అష్టమగర్భం ఎవ్వరు? ఈ కృష్ణుడే దేవకి అష్టమగర్భం అయితే, తాను దేవకి పురిటిగదిలో చూచిన దెవరు ఎవ్వరు! ఇందులో ఏదీ పొసగడంలేదు. అంతా తన జీవితంలాగా వుంది. ఏది ఏదో తెలియకుండావుంది. తన్ను చూచినా భయంగావుంది. యమునను చూస్తే భయం; మథురను చూస్తే భయం; అవరోధప్రాంతాన్ని చూస్తే భయం; దేవకిని చూస్తే భయం; వసుదేవుణ్ణి చూస్తే భయం; యదువృష్ణిభోజఅంధకరాజ ప్రముఖులలో ఎవ్వరిని చూచినా భయం; కాని ఈ అందరు తన్ను చూచి భయపడుతూ వుండటమే కంసునికి ఆశ్చర్యంగావుంది. తన్ను వారు చూడగా, తనలోని భయం వారికి కన్పిస్తుందేమోనని తాను చేసే ఉద్ధత నిరంకుశాన్ని చూచి వారు భయపడుతున్నారు అనుకున్నాడు కంసుడు. తన మనస్సులోని భయాన్ని వారు చూడలేక పోతున్నారు అనుకున్నాడు కంసుడు! కాని అంధకుణ్ణి చూస్తే అట్లా అనిపించదు. వాడు పరమవృద్ధు. వృద్ధాబుద్ధి. తన్ను చూచి కన్నులలో అవహేళనగా నవ్వుతాడు. పెద్ద మర్యాదలు పోతాడు. ఎవ్వరులేని సమయాలలో ఇద్దరూ తారసపడితే రాజశబ్దం చేతగూడా తన్ను గౌరవించడు. "ఏమి! మనుమడా! ఎంతవరకు వచ్చింది!" అంటాడు. ఎంతవరకు రావడం ఏమిటి! ఆ మాట తనకు అర్థం అవుతుంది; కాదు. తాను తెల్లపోగా, తెల్లనిగడ్డంలో నవ్వులుగా కారిపోవు పూస్తాడు అంధకుడు. వాడే వృద్ధుడు. కొంట్టె బ్రతికిపోతున్నాడు.

కంసుడు తనలోని ఈ భయంయొక్క స్వరూపాన్ని నిర్ణయించుకోవాలని యత్నం చేస్తాడు కాని, దాని స్వరూపం అతనికి అందడంలేదు. ఆ భయం ఇదమిద్ధం అని నిర్ణయించుకోరానిదిగా వుంది. అనిర్వచనీయమైనది అర్థంకాకుండావుంది. తనకు చావుఅంటే భయమా? ఛా! అనుకున్నాడు కంసుడు. పుట్టినతర్వాత చావు అంటూ లేకుండావుండేవాడు ఎవ్వడు వుంటాడు! తాను అంతే అనుకున్నాడు కంసుడు. మరి ఈ భయం దేన్నిగూర్చి? అదే అర్థం కావడంలేదు. అది అర్థం అయితే ఈభయమే లేకపోనుగదా! అనుకున్నాడు కంసుడు. కంసుడు తిరిగి ఆలోచించాడు. ఇంతమందిగల తనకు వున్నదిగదా! ఇందరిలో తాను ఒక్కడై మెలగుతున్నాడా! తనకు ఏదో అంతా ఒంటరిగా వున్నట్లు వుంటుంది. ఎంతమందిలో వున్నా తాను ఏదో ఒంటరితనాన్ని భరిస్తున్నట్లు వుంటుంది. తన ఈ భయానికి అది కారణం ఏమో అనుకున్నాడు కంసుడు. ఒంటరితనం భయం ఎట్లా అవుతుంది అని తనలోతానే ప్రశ్నించుకున్నాడు. భయం అనేదానికి ఒక రూపం వున్నదా! అది ఎట్లా వుంటుంది! సంతోషంలాగానే అదిగూడా ఒక క్షోభం. సంతోషంలోనే భయంలోగూడా ఒడలు గగుర్పొడుచుకుంటుంది. ఒడలు చెమటపట్టడం వుంటుంది. గొంతుగోపడం వుంటుంది. ఒళ్లు జలదరించడం వుంటుంది. అన్ని లక్షణాలు ఒక్కటిగానే వుంటున్నవి. కాని భయం సంతోషం కావడంలేదు. అదే కంసునికి విచిత్రమనిపించింది. తన్ను ఎవ్వరు భయపెడుతున్నారు! ప్రపంచంలో వున్న కృష్ణుడంచేత్తే తన్ను భయపెడుతున్నాడా! పోనీ ఎవ్వరెన్నా మధురకు వస్తారేమో, ఆ కృష్ణుడు వాడు. వాని అట్టే తాను అతిదీర్ఘాలుగా హింసించేస్తున్నాడు! ఆ కృష్ణుడుగూడా తనకు వలెనే భయపడుతున్నాడా! భయపడేవాళ్లు గలవాడు అట్లా ఎందుకు ఉంటాడు! అట్లా ఎందుకు చేస్తాడు! భయపడేవాని లక్షణాలన్నీ తనలో వున్నవి. కాని ఆ భయంయొక్క అసలు లక్షణం తనకు అర్థంకావడంలేదు. ఇట్టి భయంకన్నా చావు నయము అనుకున్నాడు కంసుడు.

"మహారాజా! కేశి అయింది."

కంసుడు తన ఆలోచనలోనుండి తేరి, తేరిన కన్నులతో ఆ మాట అన్నది ఎవ్వరో! అని చూచాడు. ఎదుట ప్రతిక్రియ కనుపించింది. అది వచ్చిన వార్తాహరుని త్రిభంగిగా నిలచివుంది. "ఎవ్వరు నువ్వు! రాణిగారా. విష్ణువు పంపగా వచ్చినావా!"

హరివంశము



అన్నాడు కంసుడు. దానికి అది ఏమీ అర్థంకాలేదు' "మహారాజ! నేను కుబ్జను" అన్నది త్రివక్ర.

"ఓహో! నీవా, నీవు కుబ్జవు. మామసునిపోలినదానవు" అన్నాడు కంసుడు.

"మహారాజ! నేను సైరంధ్రిని. నాపేరు కుబ్జ మీకు అలంకారాలుచేసే దాసిని"

"కాదు. నీవు నా భయానివి" అని కంసుడు వికటాట్టహాసం చేశాడు. కుబ్జకు భయంవేసింది కంసమహారాజు ఎప్పుడు యిట్లా మాటాడి ఎరుగడు దానికి భయముతోడి ఆశ్చర్యంకల్గింది. అది అక్కడ నిల్వలేదు. అంతఃపురాలకు పోయింది అక్కడ అస్తి, ప్రాప్తి - కంసుని దేవేరులు - జరాసంధుని కూతుండ్రు - కన్పింపగా, కుబ్జ వారితో ఇట్లా అన్నది. "అమ్మా! మహారాజు ఏదోగా ఉన్నారు! నాకు ఆయనకు అలంకారాలం చేయడంఅంటేనే భయంగా ఉంది."

అస్తి అన్నది. అది యేమే మహారాజును చూస్తె యేమి భయమే! కుబ్జ! నీ వ్యవహారం అంతా క్రొత్తగా ఉన్నది

కుబ్జ. అవును స్వామిని! మహారాజు యివ్వాళ పూర్వంలాగా లేరు.

అంతలో కంసుడే అక్కడకు వచ్చాడు వికటాట్టహాసం చేసుకుంటూవచ్చాడు "ఏమే! కుబ్జ! ఆ భగవంతుడెవడో నీకు అందమైన ముఖమును, అందమైన వివిధాంగములను ఇచ్చినాడుగాని, చివరకు మతిభ్రమ కల్గి, త్రివక్రను చేసినాడే! ఏవీ లేపనములు; ఏవీ అంగరాగములు; అలంకరిద్దువుగాని రా! నీ ముఖం తామరపూవు, నీ కన్నులు మీనులు; నీ కంఠం కంబువు, నీ చేతులు తామరతూడులు; నీ వక్షోజాలు కల్హారకోరకములు; నీ నాభి పారుతున్న ఏటిలోని సుడి; నీ తొడలు రంభాస్తంభములు, ఇన్ని చల్లని ద్రవ్యాలను ఒక్కచోట చేర్చి బ్రహ్మ నిన్ను సృష్టించాడు. ఏవీ ఆ చేతులు; ఇట్లా నా శరీరాన్ని అంటు కొంచెం చల్లబడుతుం

హారిత శివశర్మ

హరివంశము

ఏమే! అట్లా బెదురుతావేమే! నేను ఎవ్వరిమహారాజును. కానా? నీవుగూడా వసుదేవాది యదువులకుపట్టిన పిచ్చేమన్నా పట్టినదా! వారు ఇప్పుడు నన్ను రాజువలె చూడటంలేదు. నీవుగూడా అట్లాఅయిపోయినావా? ఓసీ! ఆ కృష్ణుణి గూర్చి నీకేమైనా తెలుసునటే? ఏమే! మాట్లాడవు?" అంటూ కంసుడు మళ్లీ వికటంగా నవ్వులకు దిగినాడు.

కంసుని ఈ విప్రలాపాలకు అతని దేవేరులు భయపడిపోయినారు. దేవకి అష్టమగర్భమును ప్రసవిస్తున్న దినమునగూడా తమ ప్రభువు ఇంతగా భయపడలేదు. ఇంతగా అప్రతిభుడు కాలేదు. ఇంతగా విసంజ్ఞుడు కాలేదు. ఇప్పుడు ఇది ఏమిటాఅని వారు అనుకున్నారు. అస్తికి, ప్రాప్తికి ఒక్కవిచారంవుంది. వారికి ఇంతవరకు సంతానం కల్గలేదు. తమసవతులలో ఎవ్వరికీ ఇంతవరకు సంతులేదు. వారి ఆ విచారాన్ని చూడగా కంసునకు కోపంరావడం వున్నది. దుఃఖముకల్గడమువున్నది. అందరురాజులు సంతానవంతులవుతున్నారు. ఒక్క మధురేశ్వరునకు మాత్రమే సంతు కల్గడంలేదు. కృష్ణుణ్ణి గూర్చి వినగా తమనాథునకు కల్గుతున్న కోపమునకు, భయమునకు ఇది కారణంకాదు అనుకున్నారు అస్తిప్రాప్తులు. ఎంతకోపం అయితేమాత్రం, ఎంతటిభయం అయితేమాత్రం, మేరువునిపోలి ధైర్యాన్ని చెడని తమనాథునికి ఈమనోవైక్లబ్యం ఏమిటి? అనుకున్నారు అస్తిప్రాప్తులు. ప్రాప్తిఅన్నది: "స్వామి! మీరు మనస్సును స్థిమితపరచుకోండి." అనగా కంసుడు కోపపూర్ణుడైపోయినాడు. "నామనస్సు స్థిమితంలేనిదనా! ప్రాప్తీ! అంటున్నావు. అవును! అవును! మగధేశ్వరుని కూతురవు! మనస్సు స్థిమితుకలదానివి! నాకు ఆ స్థిమితము కొంచెం అప్పుపెట్టు" అని ఎఱ్ఱనిచూపులుగా ప్రాప్తిని చూచినాడు. అస్తిని చూచి "అస్తీ!! నీవేలవు! అస్తిని పోలి నెత్తురు చీము లేనిదానవు. ఏమిపేరులు పెట్టినాడే మీతండ్రీ మీకు. నీవు అస్తివి. మీ చెల్లెలు ప్రాప్తి. మీరు నాకు దేవేరులు" అంటూ వికటహాసంచేసినాడు. అస్తిప్రాప్తులు భయముతో కదలిపోయినారు. మహారాజు పద్ధతి ఈ రోజున విచిత్రంగా వుంది. ఆయన తమ్మునెప్పుడు ఇట్లా మాట్లాడి ఎరుగడు. ఈదినమున ఈ ప్రలాపములు ఏమిటా అనుకున్నారు. ఈ ధైర్యం చెడటం ఏమిటా అనుకున్నారు. కన్నులలో బాష్పములుగా, ఒడలెల్లా దుఃఖంగా తమ నాథునివంక చూచారు. కంసునకు వారి ఆ విచారము గూడా కోపకారణమే అయినది. "ఓసీ! అస్తీ! ఓసీ! ప్రాప్తీ! మీ ఈ ఏడుపులతోనే నేను మూఢుడనవుతున్నాను. నా జీవితంలోని అసుఖం రూపం దాల్చినవాళ్లుమీరు. ఎవ్వరుకాదు! అంతా అంతే" అంటూ విధురధూననంగా అంతఃపురంఅంతా క్రుమ్మరిల్లాడు కంసుడు. అస్తిఅన్నది: "ప్రభూ! నీవుపోయిమహామాత్రుణ్ణిపిలుచుకురా! ఇదిఏమో విపరీతం వచ్చిపడింది!". కంసునకు ఆమె ఏమిచెప్పినదో వినిపించలేదు. అంతఃపురజాలకములవద్ద నిలబడి యమునను చూస్తున్నాడు. యమునదరినివున్న ఉద్యానవనాలను చూస్తున్నాడు. క్రీడాపర్వతాలనుచూస్తున్నాడు. మధురను చూస్తున్నాడు. ఇందులో ఏదీ తనకు రుచించడంలేదు. తనకు ఏమీ తోచడంలేదు. ఈ కృష్ణుడు ఎవ్వరో తెలిస్తేనేగాని, తనకు తోచడం అంటూ వుండదు. అది ఎట్లా తెలుస్తుంది. వసుదేవుణ్ణే అడిగితే! ఛీ! అనుకున్నాడు కంసుడు, ఈ ఆలోచనలలో అతనికి కుబ్జ కదిలిపోయిన సంగతి తెలియలేదు. మహామాత్రుడు వచ్చిన సంగతి తెలియలేదు.

"మధురేశ్వరా! మహారాజ! జయము! జయము!

ఆ జయశబ్దములను విని ఒక్క ఉదుటున ఆ మాటలు వినిపించిన దిక్కువైపు ముఖము నిలిచినాడు కంసుడు. "మహామాత్ర! ఏమి జయము! ఎక్కడి జయము" అన్నాడు.

"మహారాజా! వ్రజంనుంచి క్రొత్త వార్తలు వచ్చాయి. రామకృష్ణులు నందగోపాదులతో సహా మిథిలకు బయలుదేరి వెళ్ళినారు. తెలుసుగదా తమకు, కుంభకుని మందలోని వృషములను గురించి...

ఆ మాటలు వినపడగా కంసుడు ఏదో విషయము జ్ఞాపకం వచ్చినవానివలె మహామాత్రునివంక చూచాడు. "మహామాత్ర! ఏమి అన్నావు! రామకృష్ణులు మిథులకు పోయినారనా! అక్కడ కుంభుని మందలో ఏడు వృషభాలు వున్నవి. అవి మన అరిష్టుని కన్న బలము కలిగినవి. వేయిమంది కృష్ణులను, వేయిమంది రాములను మట్టుపెట్టగలిగినవి. అహో! అస్తీ! అహో! ప్రాప్తీ! ఈ దినం నాకు క్రొత్తదినంగావుంది. జీవితంలో మరచిపోయిన సంగతులేవో జ్ఞాపకానికి వస్తున్నాయి. ఓ హయగ్రీవ! ఓ రిష్ట! ఓ వరాహ! ఓ కిశోర! ఈ నాటికి నాకు ధైర్యం వచ్చింది. మీరు ఇంతమంది వుండి నాకు ధైర్యాన్ని కల్పించలేక పోయినారు. మహామాత్ర! హయగ్రీవుణ్ణి రమ్మను! రిష్టుణ్ణిపిలు. కిశోరునికి నా ఆజ్ఞ తెలియచెయ్యి! వరాహుడు వానితోనివాడే! అందర్ని రమ్మను. నేను మాట్లాడాలి". కంసునకు ఇప్పుడు వేయి ఏనుగులబలం వచ్చినట్లు వుంది. తన రెండు చేతులు వేయి చేతులైనట్లు కంసుడు భావిస్తున్నాడు. ఆ చేతులవంక చూచుకొని "అహో!" అనుకొని సంతోషిస్తున్నాడు. అద్దంముందు నిలబడి తన రూపాన్ని తాను చూచుకుంటున్నాడు. అందులో తన ప్రతిబింబం తనకన్నా పెద్దదిగా కన్పిస్తున్నది. తనకువున్నవి రెండుచేతులు. ప్రతిబింబమునకు వేయి బాహువులు కన్పిస్తున్నవి. తనకు వున్నది ఒక్కశిరస్సు. ప్రతిబింబమునకు వేయిశిరస్సులు కన్పిస్తున్నవి. ఆ ప్రతిబింబాన్ని చూచుకొని కంసుడు వికటాట్టహాసం చేశాడు. ఈ అట్టహాసంలో భయంలేదు. తనయందు తనకు అవజ్ఞలేదు. ఇంతవరకు సుప్తం అయివున్న అస్త్ర ఏదో అతనిలో మేల్కొన్నట్లు అతడు అవభాసిస్తున్నాడు. ఆ కంసుణ్ణి చూడగా మహామాత్రునికి విచిత్రమైపోయింది. కంసుని భార్యలకు అస్తికి, ప్రాప్తికి, అతడు కంసుడు కాడువలె కన్పించాడు. కంసునిలో ఏదో పెద్ద మార్పు వచ్చింది. అతడు మాట్లాడితే ఇప్పుడు వేయిగొంతుకలుగా మాట్లాడినంత భీకరంగా వుంటున్నది. అతడు కదిలితే వేయి ఏనుగులు కదిలినట్లు వుంటున్నది. అతడు బాహువులను కదిలిస్తే, వేయి బాహువులు కదిలినట్లు వుంటుంది. ఈ కంసుడు ఎవ్వరు? అక్కడ వారికి అర్థం కాలేదు. ఆ కంసుడు రిష్టుణ్ణి పిల్వమంటాడు. వరాహ కిశోరులకు తన ఆజ్ఞలను తెలియచేయమంటాడు. ఆ రిష్టుడెవరో, వరాహ కిశోరులెవరో ఆ మహామాత్రునికి తెలియదు. అతడు ఆ తెలియనితనాన్ని కన్నులలో పెట్టి కంసుని భయంగా,దీనంగాచూస్తాడు. కంసునికి నవ్వువస్తుంది. అతడు నవ్వితే అక్కడివారు భయపడుతున్నారు. వేయి ముఖములుగా నవ్వినట్లు వుంటుంది ఆ నవ్వు. "మహామాత్ర! నీవుపోయి కువలయాపీడాన్ని తీసుకురా! రథానికి పూన్చు. చాణూరముష్టికులను భట్యాంగణానికి రమ్మని చెప్పు. మనం అక్కడికి పోతున్నాము" అని పంపాడు కంసుడు. రిష్టునకు, వరాహ కిశోరులకు, కువలయా చాణూరముష్టికులకు సంబంధమేమో, సామ్యమేమో మహామాత్రునకు అర్థంకాలేదు. అస్తిప్రాప్తులకు అర్థంకాలేదు. కంసుడు లేదు. ఇప్పుడు కంసుడు కంసుడుగాలేదు. కంసుని కిరీ

కాలనేమి ఆత్మ మేలుకుంటున్నది. పూర్వదేహికమైన జ్ఞానం మనస్సులో తళుక్కొత్తగా, అందువల్ల కలిగిన ఒత్తిడిగా, కంసుడు కదలాడి పోతున్నాడు. మిథిలలో కుంభుని మందలోని వృషభములమాట చెవినిపడగా, అతనిలో ఈమార్పు ఎందుకువచ్చిందో అక్కడఎవ్వరికి అర్థంకాలేదు.

మహామాత్రుడు కంసుని పనుపు ప్రకారం వెళ్లిపోయినాడు. కంసుడు మాత్రం వికటచంక్రమణంగా అంతఃపురంలో తిరుగు తున్నాడు. ఆ అంతఃపురం అంతఃపురం అనుకొని అతడు తిరుగు తున్నట్లులేదు. యుద్ధరంగంలో ఎవ్వడో మహావీరుడు తిరుగుతున్న ట్లువుంది. అస్తికి, ప్రాప్తికి ఇదియేమో తెలియడంలేదు. వారు కంసుణ్ణి పల్కరించి చూద్దా మనుకుంటారు. కాని పల్కరించలేక పోతున్నారు. అతణ్ణి చూడగా వారికి భయం వేస్తున్నది. అస్తి ధైర్యం చేసింది. "మహారాజా!" అని సంబోధించింది. కంసుడు పల్కలేదు. ఆ పిలుపు అతనికి విన్పించినట్లేలేదు. అస్తి మళ్లీ సంబోధించింది: "మహారాజా! కంసమహారాజా!". కంసుడు ఆమె వంక విచిత్రంగా చూచాడు. "నీవు ఎవ్వరుకవు? కంసమహారాజు ఎవ్వరు? నేను కాలనేమిని" అన్నాడు. అస్తి హడిలిపోయింది. ప్రాప్తి బెదిరిపోయింది. మహారాజుకు ఏదో పిచ్చి ఎత్తినట్లువుంది. ఈయన కాలనేమి ఏమిటి? కంసమహారాజు కాకపోవడం ఏమిటి? వారిలో దుఃఖం, భయం, ఆవేగం, ఒక్కసారిగా తొణికిసలాడి నాయి. కంసుడు వారివంకే చూడలేదు. అంతలో మహామాత్రుడు వచ్చివాడు. "మహారాజా! రథం సిద్ధం చేసుకువచ్చాను" అన్నాడు. "ఎవరునువ్వు?" అన్నాడు కంసుడు. "మహారాజా! నేను మహా మాత్రుణ్ణి. తమకు అమాత్యుణ్ణి. సారథిని" అన్నాడు మహామాత్రుడు. "అవును! అవును! అస్తియేది! అవును! అవును! నీవు అస్తివి. నీవు ప్రాప్తివి. అవును! అవును! నేను కంసుడను. మథురేశ్వరుడను. మీరు మాగధునిపుత్రికలు. నాకు భార్యలు. అవును. అవును. మహా మాత్ర! రథం ఎక్కడ! పద. ఖట్వాంగవనాన్ని దర్శించాలని, దర్శించి అందులో విహరించాలని నాకు కోర్కె కలుగుతున్నది. అస్తి! నేను ఖట్వాంగ వనవిహారంకోసం పోతున్నాను. ప్రాప్తి! నేను ఖట్వాంగ వనవిహారం చేసివస్తాను. మహామాత్ర! పద! పద! రథంఎక్కడ?"

అంతలో కంసుడు కంసుడు. అంతలో కాడు. అస్త్రీ ప్రాప్తులు తెలుసుకోలేక పోయినారు. ఇప్పుడు ఈయన ఈ ఖట్వాంగ వనానికి పోవడం ఏమిటా! అనుకున్నారు. అస్త్రీప్రాప్తులు ఆవనాన్ని ఎప్పుడు చూడలేదుగాని, దాన్నిగూర్చి వారివలన వీరివలన విని వున్నారు. మథురకు ఒకవైపున బృందావనంవుంది. మరియొకవైపునఈఖట్వాంగ వనంవుంది. బృందావనం అతిలోకరమ్యంఅని అంతా అంటారు. కాని ఈ ఖట్వాంగవనాన్నిగూర్చి ఎవ్వరుగాని ఇంతవరకు ఆమాట అనగా నారు వినలేదు. బృందావనంలో తులసివనాలు అధికం. ఇతరవృక్షాల మాట చెప్పనే అక్కరలేదు. ఆమ్రములు, చూతములు, పనసలు, పలాశములు, వటములు, అర్జునములు, సర్జములు, కురంటకములు మొద లైన బహువృక్షములచేత సేవితమై తన్ను సేవించినవారికి క్షేమాన్ని కూరుస్తూవుంటుంది బృందావనం. మరి ఖట్వాంగవనమో! దానికి ఒక చరిత్రఅంటూలేదు. అది నిజానికి వనంకాదు. రెల్లుపొదలు, జమ్ము దుబ్బులు పెల్లయి జల్లించిన ఇసుకలుగా పెల్లయివుంటుంది. ఎవ్వరు ఎప్పుడు ఆవనానికిపోయిన జాడ కన్పించదు. అస్తికి, ప్రాప్తికి, తమ అత్మేశ్వరుని ఈఖట్వాంగవనవిహారవాంఛ విచిత్రమనిపించింది. వారికి దుఃఖంకలిగింది. విచిత్రంగా మారిపోయిన తమ భర్తకు చిత్రమైన ఈ కోరిక కలగడం చిత్రం ఏమీ లేదనుకొని వారు తమ మనస్సులను తృప్తిపరుచుకున్నారు. తాము వద్దంటే ఆయన ఆగుతాడా! అయినా అస్తి సాహసించింది. "మహారాజా! ఖట్వాంగవనం విహార యోగ్యం కాదంటారు. తమకు ఈకోర్కె కల్గినదేమి! స్వామి! తమరు ఇట్లా అయిపోయినారేమి?"

"ఎట్లా అయిపోయినాను! మా గతి! అగాధమైన జాతివితం లోతులను వేధించకు. మహామాత్ర! పదపద" అంటూ మథురేశ్వ రుడు కదిలిపోయినాడు. అస్త్రీప్రాప్తులు భయంతో కొట్టుకుపోయి నారు. ప్రజలకు భయంగా కువలయాపీడాన్ని పూన్చినరథం, మహా మాత్రుడు సారథిగా, మథురేశ్వరుడు రథిగా వీధులవెంట ఖట్వాంగ వనాభిముఖంగా సాగిపోతున్నది. కంసుడు మనస్సులో అనుకు న్నాడు. ఈ ఖట్వాంగవన విహారేచ్ఛయే విచిత్రంగావుంది. ఇప్పుడు ఈ అవేళలో విహారం ఏమిటి?" అనుకున్నంతలో అతని మనస్సు ముందుకు ఉరికింది. కువలయాపీడం ముందుకు దూకింది. మథురేశ్వ రుని ఈ వాహ్యాళిని చూచి ప్రజ నవ్వుకున్నారో! భయపడ్డారో! ఆరథాన్ని చూచి ఎక్కడివారు అక్కడ తగ్గుకున్నారు. కంసుని మనస్సునుపోలి ఆరథం వేగవల్గనంగా నగరాన్ని దాటింది. కంసుని మనస్సు మథురలోలేదు. మిథిలలోవుంది. కంసునిమనస్సు కంసునిది కాదు. కాలనేమిది. మిథిలలో నవ్వవృషభములు ఇప్పుడు అతనిమన స్సులో ఆడుతున్నాయి. అవి ఒక్కొక్కటి ఈ కువలయాపీడం అంతవుంటాయి అనుకున్నాడు కంసుడు. కృష్ణుడు మిథిలకురాగా ఆ వృషభములప్రవర్తన ఎట్లావుంటుందోమనస్సులోఊహించుకున్నాడు కంసుడు. కుంభకునిద్రజంవాటిధాటి ముందు ఆగివుండదు. గోగర్భిణీ వత్సశాక్వరసంఘాలకు రక్షవుండదు. వాటికొమ్ముల తాకిడికి చితికి అవి నెత్తురులుకారుతూవుంటాయి. కడూఆగ్రములై గోసంఘాలు కలిగి పోయి త్రొక్కిడిగా దశదిశలకు పరచిపోవడం కంసుడు తనకళ్లతో చూడగలుగుతున్నాడు. ఈతలపులలో కంసునికి నవ్వువచ్చింది. పిడుగులు పడినట్లు కంసుడు నవ్వినాడు. అడుగులు పిడుగులుగా కువలయా పీడం భూమి అదురగా రథాన్ని లాగింది. కంసుడు అనుకున్నాడు! మిథిలలోని గోవృషములు అంతటితో ఆగవు. కుంభుని ఇంటిని గగ్గోలు పరుస్తాయి. భాండసంభారములను పగులగొడతాయి. గోడలు కూలుస్తాయి. గరిసెలు కూలద్రోస్తాయి. బండ్లు విరగదీస్తాయి. పందిళ్లు పడత్రోస్తాయి. తలుపులు విరగదీస్తాయి. కుంభునికూతురు స్వయం వరం ఇట్లా సాగుతుంది. ఆడువారికి, శిశువులకు ఆర్తితప్ప మరిఒకటి వుండదు. ఆ వృషభాలను ఆపే మొనగాడు ఎవ్వడు." అనుకున్నం తలో కంసునికి అరిష్టుని వధోదంతం జ్ఞాపకం వచ్చింది. అరిష్టుణ్ణి వధిం చినవాడు సామాన్యుడుకాడు అనుకున్నాడు. మరి ఈ వృషభములు మాత్రం సామాన్యమైనవా? కాని అతనిమనస్సు ఆగడంలేదు. ఆమన స్సును పోలి ఎదురుగా ఖట్వాంగవనం విస్తరించి కన్పించింది. మహా మాత్రుడు రథాన్ని ఆపగా, కంసుడు రథావతరణంచేసి వనంలో ప్రవే శించాడు. వనంలో ప్రవేశించిన తర్వాత కంసుడు కంసుడు కాడు. వాడు కాలనేమి.

కాలనేమికి బహుమంది పుత్రులు. ఆ బహుమంది పుత్రులను భగవంతుడైన విష్ణువు తారకామయ సమయంలో సంహరించాడు. వారిలో ఏడుగురు ఆ పగను మనస్సులో పెట్టుకొని కడిది ఆశోనుకొ కుంభకప్రజంలో అవతరించారు. కుంభునకు ఇప్పుడు కృష్ణుడై పోనె మిన విష్ణువు పోరాని చుట్టము. మిథిలకు ఎప్పుడో తప్పకుండా వస్తాడు. అప్పుడు అతణ్ణి వధించవచ్చు—అనుకొని గోవృష రక్కస్సులు అతనిరాకకు కారణం కల్పిస్తూవచ్చారు. ఇప్పుడు కృష్ణుడు మిథిలకురాగా రెచ్చి ప్రవర్తించారు. రెచ్చినవారి ప్రవర్తన ఖట్వాంగ వనంలో కంసునికి - కాలనేమికి—అచ్చుగ కళ్ళకు కన్పిస్తున్నది. కుమార్తెను వీర్యశుల్కను చేసి, కుంభుడు అంతమంది వల్లవ కుమారు లను ఆహ్వానించడమే కాలనేమికి నవ్వుగావుంది. వీరు ఆ వృషభా లను ఏమిచేయగలరు! కృష్ణుడే ఏమన్నా చెయ్యాలి. ఈ సారి గూడా విజయం అతనిదే అయితే! తన ఈ జన్మ వృథా అనుకు న్నాడు కాలనేమి. అతనిమనస్సులో కొడుకులమీద తీపి. ఆ కొడు కులు మేటి వృషభాలై తమమీదవచ్చిన ప్రతివల్లవకుమారుణ్ణి కొమ్ము లతో పొడిచియెత్తి ధరణిపైవేచి నేసమట్టి, ఖురపుటములతో

(46 వ పేజీ చూడండి)



పొడుపుకథ



ఆరోజు సికింద్రాబాదు స్టేషను మీటరుగేజి ప్లాట్ ఫారం ఒకటే కోలాహలంగా వుంది. అది వర్షాకాలం. బెంగుళూరునువెళ్లే రైలుబండి రొదచేసుకుంటూ వచ్చి ప్లాట్ ఫారంపై నిలిచింది.

సీటుచిక్కుతుందో లేదో అన్న భయంతో ఆత్రుతగా బండిలోకి ఎగబడ్డారు జనం. ఒకవంక సీటుదొరక్క కొంతమంది ప్రయాణీకులు అవస్థపడుతుంటే మొదటబండిలో ఎక్కినవారు సామాన్లు పైకెక్కించి పరుపులు పరిచి చిద్విలాసంగా సీట్లో కూర్చొని ధూమపానం చేసేవారు. అదే అదనుకొని దమ్ములు కొట్టూ యింజను వద్దనుంచి చివరి క్యారేజి వరకు బండిలోని కన్యకామణుల అందచందాలను వీక్షించేందుకు అటుఇటు పచార్లు చేసే బంధుమిత్రాదులకు వీడ్కోలిచ్చేందుకై వచ్చిన యువకాగ్రేసర శిఖామణులు— "హౌ సింపిల్ అండ్ బ్యూటిఫుల్ షీ ఈజ్! ఈజ్ ఇట్ నాట్ మిస్టర్ వేదూ?!" అని మిత్రులతో సంభాషించుకొంటూ అప్పుడే కాలేజీలో అడుగుపెట్టి నవనాగరికతను పొగడటం నేర్చుకొంటున్న కాలేజీ కుర్రాళ్ళతో ప్లాట్ ఫారం మరీసందడిగావుంది.

ఓలేటి నరసింహులుగుప్త

అంతలో గార్డ్ విజిలూది పచ్చజండా చూపించాడు. బండికదలి ప్లాట్ ఫారం వదలి కొంచెం దూరము వెళ్ళింది.

తత్సమయంలో మంటల నార్పేందుకై త్వరితంగావెళ్లే ఫైరింజనులా ఓ రుమాలాసామి గసబోసుకుంటూ చంకలోని తిత్తిని చేతిలోనికి తీసుకొని దౌడుతీసుకుంటూవచ్చి కదుల్తున్న బండిలో ఎక్కాడు.

అది రైలుబండి చివరి రెండవక్యారేజీ. అందులోనూ మిలటరీవాళ్ళ రిజర్వుడు క్యారేజీ. క్యారేజికమ్మిని పట్టుకొని ఫుట్ బోర్డుపై నిలబడ్డాడు. బండెక్కగనే ఆ ఆసామీ మనస్సు కుదుటపడింది. ఏపనిమీద అంత అర్జంటుగా వెళ్తున్నాడో మరి? పైపంచతో కారుతున్న చెమటను తుడుచుకొంటున్నాడు.

అంతలో "క్యోన్‌హై బాహర్" అని క్యారేజిలోంచి వచ్చిన మిలటరీ ఆఫీసర్ పిడుగులాటిగర్జనకు ఉలిక్కిపడ్డాడు కమ్మిని పట్టుకొన్న ఆసామి. ఇంకొంత గట్టిగా అరచివుంటే కమ్మి పట్టుతప్పి పట్టాలపై

పడుండేవాడు. దైవకృపవల్ల అతనికి రైలు గండం తప్పిందనుకోవచ్చు.

"స్టేషనుకువచ్చేందుకు కొంత ఆలస్యమయింది బాబూ! బండి కదలటంచూసి పరుగెత్తుకొచ్చి మీ క్యారేజిలో ఎక్కాను. ఐదునిముషాలకు కొంతజాగాయిస్తే "ఫలక్‌నుమా స్టేషనులో దిగిపోతాను" అని వినయముగా వేడుకొన్నాడు ఆ ఆసామి.

"తుమ్‌కేకు డేర్ కరా! సహాతేఅనాథా! హం క్యాకరేగా? జగే దూసరా డబ్బేమే ఢూండ్‌లేవ్!! జావ్!!! జానేతే హో ఏ రిజర్వ్‌డ్ క్యారేజి హై" అన్న మాటలు క్యారేజిలో మూలకూర్చుని ఉక్కపిండంలా వున్న మీసాలరాయుడు నోటిలోంచి వెలువడ్డాయి.

"ఇక చాలించరా! నీ వధవతెలివి నీవూనూ అతనేమో అచ్చతెలుగులో బతిమాలుకొంటుంటే నీవేమో వచ్చిపోకిస్తానీ వాలిలా మాట్లాడుతావేంరా! ఆంధ్రుడవైనందుకు సార్థకంచేసుకొన్నావు! పోయి వాకిలితీరా" అని చీవాట్లుపెట్టాడు ప్రక్కనున్న మిత్రుడు.

ఏమనుకొన్నాడో ఏమో వచ్చి వాకిలి తీసాడు మీసాలరాయుడు. గుమాలాసామి "రక్షించావు భగవంతుడా" అని మనసులో అనుకొని క్యారేజిలోనికి వెళ్ళాడు.

తనకు సపోర్టుచేసిన మిలటరీ ఆఫీసరుకు వందనంచేసాడు కృతజ్ఞతా సూచకంగా. క్యారేజి చుట్టు కలయచూసాడు. నలుగురు మాత్రమే వున్నారు. ఇరవైమంది కూర్చునే క్యారేజిలో నలుగురు మాత్రమే అందులో ప్రయాణంచేయటం అన్యాయకల్గింది అరుమాలాసామికి. కాని ఏంచేయగలడు. "రిజర్వుట! రిజర్వు!! బోడిరిజర్వు!!! వీడి తాతగారు సంపాదించిపెట్టినట్లు. ప్రజాస్వామ్యం అన దేశం ప్రజలకు బాగుగా వంటపట్టిందనుకొన్నాడు మనసులో. లోపలమాత్రం భయంగానేవుంది, అతనికి మిలటరీడ్రస్సులోవున్న వారిని చూసేసరికి. ఎక్కువ మాట్లాడితే ఏంతారేమోఅన్న భయంకూడ కల్గింది. ఎలాగో ప్రాణం బిగపట్టి ప్రయాణంచేస్తేసరి అని తనకుతనే సమాధాన పరచుకొన్నాడు.

"ఇలా కూర్చోండి! పరవాలేదు" అంటూ పక్కనున్న ఖాళీచోటు చూపించాడు శ్రద్ధాలమనిషి. అప్పుడే ఆరిపోయిన ట్టును నలిగించుకొంటూ. ఆ వినయపూర్వక నమాటలు విన్న తరువాత అరుమాలాసామికి న్న కొంత భయం తీరిపోయింది. మ్మదిగా చేతిలోవున్న సంచిని తలుపు రగావున్న సీటుపైపెట్టి అతను కూర్చున్నాడు.

"నీ పేరేమి" అని తిరిగి ప్రశ్నించాడు ట్టుకొలుస్తున్న వ్యక్తి.

"నారాయణా అంటారండి.

"ఈ వూరేనా! ఏ బస్తీలో వుంటున్నావ్?"

"ఈ వూరే బాబూ. ఫలక్‌నుమాలో వుంటున్నా."

"ఇంకా ఎన్ని స్టేషన్లు దాటాలి?"

"ఇప్పుడు మనముండేది సీతాఫల్‌మండి స్టేషను బాబూ. దీని తరువాత వరుసగా యూనివర్సిటీ బిల్డింగ్స్, జామై వుస్మానియా, అడిగమేట్, కాచిగూడ, మలక్‌పేట, ధబీర్‌పుర, యాకుట్‌పుర, ఉప్పుగూడ" స్టేషన్ల తరువాత ఫలక్‌నుమా స్టేషను వస్తుందండి. అన్ని చిన్నవేలెండి. ఒక్క కాచిగూడాలోతప్ప తక్కినా స్టేషన్లలో బండి నిలవదులెండి. అంతా ఐదు నిముషాల ప్రయాణం." అలా చెప్పకపోతే ఎక్కువ స్టేషనున్నాయని దిగి పొమ్మంటారన్న భీతితో అదోరకంగా వారివంక చూస్తూ చెప్పాడు.

క్యారేజంతా నిశ్శబ్దంగావుంది. మాట్లాడదామంటే తన వాగెవరూ లేరు. మొదట హిందూస్తానీలో మాట్లాడినతరువాత అచ్చం తెలుగులో అంత స్పష్టంగా మాట్లాడుతుంటే ఏ ప్రాంతమువారైయుంటారో తెలుసుకో

> భార్య : ఏమండోయ్! కాఫీ మానేస్తే ఏవైనా పుణ్యక్షేత్రాలను చూడవచ్చుగదండీ!
>
> భర్త : భోజనమే మానేస్తే వైకుంఠమే చూడవచ్చుగా!
>
> రచన : కె. వి. రావు

వాలన్న కుతూహలం కల్గింది, అరుమాలాసామికి. చిన్నగా పొడిదగ్గు దగ్గుతూ "తమ పేరేమిటో తెలుసుకోవచ్చునా బాబూ. తెలంగాణాప్రాంతంవారా లేక రాయలసీమా లేక సర్కారువారా" అని స్టాటిస్టికల్ ఆఫీసరులా ప్రశ్న వేశాడు.

కాలిపోయిన చుట్ట తుంటను కిటికీలో గిరాటేసి "మా పేరు కావాలా! ఎందుకు? జోస్యతిష్యం చెప్తావా ఏమిటి? నీకు ఏ వయస్సు పేరు కావాలో చెప్పు?"

"నాకు తెలీకడుగుతా బాబూ. వయస్సు మారేకొద్ది పేరుకూడా మారుతాయుంటారా! యిచిత్రంగా వుందే" అని నోరు తెరిచాడు నారాయణ.

"ఔనోయ్. ఈ కాలంలో తల్లి తండ్రి పెట్టిన పేరుతో ఎవరు పిలుస్తున్నారో చెప్పు. అదీకాక ఆ ఇంట్లోనే పదిరకాలుగా పిలుస్తుంటారు. అంతెందుకు నా పేరు చిన్నప్పుడు--అంటే నా నామకరణంరోజు "మల్లికార్జున ఆనందదేవ్" అని పెట్టారు. మాఅమ్మ తొట్టుర్లు లేనికారణాన "మల్లి" అని ముద్దుగా పిలిచేది. మా నాన్నేమో కడపటి రెండక్షరాలు జతకలిపి "దేవ్" అని పార్వతీదేవ నాథుడు కూతేసినట్లుగా పిలిచేవాడు. ఈ రెండు పేర్లు ఏమి బాగులేదని, మా అమ్మకు నాన్నకు పోటీగా "అర్జునానంద్" అని పిలిచేది మా కమలమ్మత్తమ్మ. ఇది బాల్యావస్థ. తరువాత స్కూల్లో చేరగనే, పేరు రాయించేప్పుడు యింటి దైవంపేరు పెడితే చక్కగా వుంటుందని యింట్లోవారంతా ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చి ఇంటిపేరు కూడ కలుపుతూ "చింతపులుసు హనుమాను అని రాయించారు. ఆ పేరుతో పిలుస్తుంటే నాకేదో జెఱ్ఱులు ప్రాకినట్లుండేది. పేరు మార్చుకు దరఖాస్తు పెట్టుకొని సింపిల్‌గా 'సుదర్శనం' అని పేరు పెట్టుకొన్నాను. అదేమి ఖర్మమో ఆ పేరు మార్చినప్పటినుంచి ఒకటే జబ్బు పట్టుకొంది నాకు. అకస్మాత్తుగా కాలేజీ చదువైన వెంటనే మిలటరీలో ఉద్యోగం చిక్కింది. మా ఆఫీసరంతా ఏదైనా మంచి పేరు పెట్టుకోరా అని సలహా యిచ్చారు.

నాకేమి పేరుతోచలేదు. కడకు నాబావ మరిది స్టైలిష్‌గా వుంటుందంటూ నాముందు పేరును నిలువునా ఖూనీచేసి పుటాక్షరములతో M. A. D. చింతపులుసు అని పెట్టాడు. అప్పటినుంచి నేను M.A.D. చింతపులుసు అని వ్యవహరింపబడుతున్నా. కాని కొన్ని సమయాల్లో మా మిత్రులు నన్ను మ్యాడ్ చింతపులుసు అనటంకూడాకద్దు. కడకు పిచ్చోడన్న పేరు సార్థకంచేసారు నాకు. అంతానాఖర్మ! ఇప్పుడో గొడవెందుకులే" అని గతాన్ని తలచుకుంటూ [illegible] గారు విచారించా[illegible]

"మా [illegible] ఇంకా— మిగతావారి పేర్లు చెప్పారుకాదు" అని తలపాగ సర్దుకొన్నాడు.

"అతను కాప్టెన్ కృష్ణమూర్తి. తలుపు వదనిలబడి వున్నాడే అతనిపేరు హరనాథ్. అతనిపేరుక్యాప్టెన్ సత్యం"అంటూ బెర్తుపై పడుకొన్న మనిషిని చూపించాడు.

"సత్యం" అన్న మాటలు వినబడగానే లేచి కూర్చుని ఏమిటోయ్ సత్యమంటున్నారు. ఏదయినా లాటరీ తగిలిందా నువ పేరుతో."

"ఆ...ఆ...తగులుంది...ఓ పదివేల రూపాయలకు ఇన్సూరెన్సు చేసావంటే పాతిక సంవత్సరాల తరువాత నీ కూతురు దమయంతి పెండ్లికి వడ్డితో సహా తీసుకోవచ్చు. ఎలా వుంది మన సలహా" అని చెప్పి చిరునగవు నవ్వాడు.

"పోరా! నీదంతా వెళాకోళం ఎప్పుడూ! అని సివిల్ డ్రస్సులో వున్న నారాయణను చూసి ఎవర్రా ఈ మనిషన్నట్లుగా కృష్ణమూర్తి వంక చూసాడు.

(45-వ పేజీ చూడండి)



6-7-60 బుధవారం మొదలు

12-7-60 మంగళవారం వరకు.

బంగారుధర 7, 8 లలో కొంచెంతగ్గి తరువాత పెరుగుతుంది. వెండిధరలో పెద్ద మార్పేమీ ఉండదు.

పసుపుధర వారం ఆరంభంలో కొద్ది మందీవచ్చి నిలుస్తుంది. వేరుశెనగపప్పు, నూనెధరలు 9, 10 లలో తేజీ. ఆహార ధాన్యాలు ధరలో మందీవస్తుంది. శెనగలు, మినుములు ధర వారంఆరంభంలో కొద్దిగా పెరుగుతుంది.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం చాలా సంతృప్తికరంగా ఉంటుంది. ధన విషయంలో ఇంతకుముందు కనిపిస్తున్న చిక్కులు తొలగిపోతవి. వృత్తి ఉద్యోగాలలో మంచిమనుష్యులతో పరిచయం లభించగలదు. లోగడ మీరు ఇతరులకు చెప్పిన మాటను కోపాదుకో గలుగుతారు. ప్రయాణాలు సుఖంగా జరుగకపోయినా అనుకున్న పనులుమాత్రం సకాలంలో నెరవేరుతవి. పొరపాటువల్ల ముఖ్యమైన వస్తువులు నష్టపోవలసి వస్తుంది. దూరముందున్న బంధువులవద్దనుంచి బాధాకరమైన వార్తలను వినవలసి వస్తుంది. దేవభాషలలో ఆడంబరంగా కనుపిస్తు వంచించటానికి ప్రయత్నించే మనుష్యులు చేరతారు. జాగ్రత్త. 10, 11 లలో సంఘ కార్యాలు వృత్తిలో అనుకూలత. అకస్మాద్ధనలాభం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రస్తుతం అన్ని విషయాలలోను ఓర్పు అవసరం. మీరు ప్రారంభించే ప్రతి పనికి ఆటంకాలు రావచ్చు. కుటుంబంలో కూడా తరచు అశాంతి నెలకొనగల సమయం. మీ పొత్తుతిని మిమ్మల్ని ఇబ్బంది పెట్టగల మనుష్యులుంటారు. జాగ్రత్తగా ఉండండి. మీ ఆరోగ్యం సరిగా ఉండదు. పదిమందికి సంబంధించిన కార్యక్రమాలలో ప్రవేశించవలసి వస్తుంది. దుబారా ఖర్చులు పెరిగిపోయే అవకాశా లున్నవి. పెద్దమనుష్యుల సలహావల్ల మీ సమస్యలు క్రమక్రమంగా తీరిపోతవి. అకస్మాత్తుగా ఎత్తుమీదనుంచి పడటంవల్లగాని, కత్తివల్లగాని బాధ కలిగే అవకాశాలున్నవి. 11, 12 లలో వృత్తిలో మంచి మార్పు, మంచివారి మైత్రి.

* * *

> మేషంలో అంగారకుడు, మిథునంలో సూర్యుడు. మిథున - కర్కాటకాలలో శుక్రుడు. కర్కాటకంలో బుధుడు. సింహంలో రాహువు. ధనుస్సులో గురు శనులు. కుంభంలో కేతువు. వృశ్చికధనుర్మకరకుంభాలలో చంద్రుడు.

మిథునం :

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో మీరు అనుకున్న ప్రతి పనీ వెంటనే పూర్తికాకపోయినా మార్గం అనుకూలంగా ఉంటుంది. ఆదాయంతో పాటు ఖర్చులు కూడా పెరగవచ్చు. కాని మనస్సంతోషము, సుఖము లభిస్తవి. మంచివారితో సహవాసం లభిస్తుంది. నీచులతో కలహాలు రాగల సూచనలున్నవి. ప్రశాంతంగా పరిష్కరించుకోవటం మంచిది. మీ ఆంతరంగికవిషయాలను గ్రహించటానికి అనేకమంది ప్రయత్నిస్తారు. సాధారణంగా ఎవ్వరినీ నమ్మవద్దు. కుటుంబంలో శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి. ముందు చేసిన పొరపాట్లు ఈ సమయంలో మీ మనస్సును చీకాకుపరుస్తవి. 6, 7 లలో సంతోషవార్తలు. బాధ్యతతో కూడిన పనులు.

* * *

కర్కాటకం.

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

మీ ఆలోచనలకు, చేసే పనులకు సంబంధం కనుపించదు. గౌరవము, పలుకుబడి పెరుగుతవి అయితే అందువల్ల ప్రత్యేకంగా ప్రయోజనంమాత్రం ఉండదు. విశ్రాంతిగా ఉందామనుకున్న సమయంలో ఏదో ఒకపని వస్తూ ఉంటుంది. ఆందోళన, నిరాశ అప్పుడప్పుడు కలుగుతూ మిమ్మల్ని ముందుకు పోగకుండా చేస్తవి. ఆదాయం చేతికి రాకముందే ఖర్చులు ఎదురు చూస్తూ ఉండటంవల్ల క్రొత్తగా ఏ పనీ చేయలేకపోతారు. ఆడంబరంమాత్రం బాగుంటుంది. ఇతరుల వ్యవహారాలలో మధ్యవర్తిత్వం నిర్వహిస్తారు. వారాంతంలో దొంగతనంవల్ల ధననష్ట సూచనలున్నవి. 8, 9 లలో దేహ అస్వస్థత, శుభవార్తలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అనేక సందర్భాలలో మానసికంగా అసంతృప్తిఉన్నా పైకిమాత్రం ఎంతో నిబ్బరంతో ఉండి సకాలంలో మీ పనులను సాధించుకోగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులు. పెద్దమనుష్యుల సహవాసము లభిస్తవి. బంధువుల బాధ్యతలనుంచి తప్పుకుందా మనుకుంటారు, కాని అందుకు అవకాశం లభించకపోవచ్చు. కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి. శుభ, పుణ్యకార్యాలలో పాల్గొంటారు. నౌకరులు మొదలయినవారివల్ల అనుకూలత ఉంటుంది. ఒకటి రెండు సందర్భాలలో మీ తొందరవల్ల ఎదటివారి మనస్సును నొప్పించటం జరుగుతుంది. 9, 10 లలో ధనలాభం, విలువగల వస్తువులను కొంటారు.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ప్రస్తుతం మీరు ఏ ఆలోచన చేసినా మరొకరి సలహామీద ఆధారపడవలసివస్తుంది. క్రమక్రమంగా భారాన్ని తగ్గించుకోవలసిన సమయం. మొత్తంమీద దైవబలం కలసివచ్చి మీ ఆందోళన నివృత్తిఅవుతుంది. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. బంధువర్గంలో మీమీద ఇంతకుముందు ఉన్నటువంటి సందేహాలు, అసంతృప్తి తొలగిపోతవి. ఆదాయం లభిస్తుంది. మీ ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. వృత్తి ఉద్యోగాలలో శ్రమ అధికం. మీరు నెరవేర్చవలసిన పనులయందు అశక్తి తక్కువ. బంధుమిత్రులవల్ల ఖర్చులు పెరగవచ్చు. 10, 11 లలో ధన

లాభం. స్త్రీ తమ సన్నిహితులతో స్నేహం, నూతన ప్రయత్నాలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఒక విధంగా మంచికాలమనే చెప్ప వచ్చు. అయితే ప్రతి చిన్న విషయము ఆరంభంలో సమస్యగా కనుపిస్తుంది. ప్రతి పనీ ప్రయత్నించి అది ఫలించక నిరాశపొందే సమయంలో అకస్మాత్తుగా అనుకూలిస్తు ఉంటుంది. డబ్బు కూడా ముందుగారాదు. అంతా అయిపోయె చిక్కు తప్పదని అను కునే సమయంలో లభిస్తుంది. మీ న్యాయ బుద్ధి, పరోపకార స్వభావము అన్నిరంగా లలో మిమ్ములను ముందుకు తీసుకుని పోతవి. అధికారము, గౌరవము పెరుగుతవి. పాత మిత్రులను కలుసుకుంటారు. వృత్తిలో ముందు ముందు బాగా ఫలితం పొందగల మార్పులు వస్తవి. కుటుంబంలో శాంతి, సౌఖ్యము బాగుంటవి. 6, 7 లలో కలహ ప్రసంగాలు, అగ్నివల్లగాని, ఆయుధము వల్ల గాని బాధ.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఒకపని నెరవేరాలంటే ఎంతో శ్రమ, ధన వ్యయము చేయవలసి ఉంటుంది. ఇంతకు ముందున్నటువంటి ప్రతిబంధకాలు క్రమ క్రమంగా తొలగిపోతవి. కార్యభారం మాత్రం అధికం. ఎదటివారి ఆదరాభిమానాలు పొందగలుగుతారు. ప్రయాణ సూచనలున్నవి. ఈ సమయంలో కార్యదీక్ష, ఉత్సాహము బాగుంటవి. కుటుంబంలోని వారికి స్వల్ప అనారోగ్యంచేసి వెంటనే నివర్తిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. కాని ఖర్చులు కాచుకుని ఉండటంవల్ల మరొక విధంగా ఉపయోగించుకోనటానికి, వీలు కను పించదు. వారాంతంలో మీ ఆరోగ్యం లోపిస్తుంది. 8, 9, తేదులలో శుభవార్తలు, వృత్తిలో ఉత్సాహ సూచనలు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా 1)

కారణం కనుపించని ఆందోళన అధికంగా బాధించే సమయం. ఒక్కొక్క సమయంలో మంచివారిని కూడా సందేహించి దూరం చేసుకోనటం, అనంతరం పశ్చాత్తాప పడటం జరుగుతుంది. ఆదాయం బాగుంటుంది. మీ స్నేహితుల సలహాలు మీరు అంతగా ఉపయోగించవు. అజాగ్రత్తవల్ల ధన, వస్తు నష్టం కలుగుతుంది. మీరు సహాయం చేస్తామన్న పెద్ద మనుష్యుల మాటను నమ్ముకుండా మీ స్వశక్తిని వినియోగించు కుని ముందుకు పోవటం అవసరం. పిల్లల మూలంగా సుఖ సంతోషాలు లభిస్తవి. పుణ్యకార్యాలు జరుగుతవి. 10, 11 తేదులలో ఆదాయవృద్ధి, దక్షిణ దిక్కునుంచి శుభవార్తలు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

వృత్తి వ్యాపారాలలో నిదానం కనుపిస్తున్నా మార్గం అనుకూలంగా ఉంటుంది. ధనాదాయం బాగుంటుంది. దూరముందున్న బంధుమిత్రుల వద్దనుంచి సంతోషవార్తలు తెలుస్తవి. కుటుంబంలోని వ్యక్తులతో అభిప్రాయభేదాలు వస్తవి. వ్యవహార విషయాలలో అనుకూలసమయం. అయినా స్వల్ప విషయాలలో మీరు సర్దుకుపోవలసి ఉంటుంది. పుణ్యకార్యాల నిమిత్తము ఖర్చులు, పెరుగుతవి. అధికారులవల్ల కార్య సిద్ధి ఉంటుంది. పోటీవారివల్ల నిష్ఠురాలు, అపవాదులు రాగలసమయం. ప్రయాణ సూచనలు కనుపించి నిలచిపోవచ్చు. 9, 10 తేదులలో విలాసవినోదాలు, ధనలాభం.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఎప్పటికప్పుడు మనస్సుకు ఆదుర్దా తోస్తు ఉంటుంది. ఏదోవిధంగా మీ కార్యక్రమాలను సాగించుకుంటు ముందుకు పోతూ ఉంటారు. మొత్తంమీద బండి సాగుతూ ఉంటుంది. మిమ్ములను నిరుత్సాహపరిచే వార్తలను ప్రస్తుతం లెక్కచేయవద్దు. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు. వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. విలువగలవస్తువులు కొనే ప్రయత్నాలు అనుకూలించవు. ప్రస్తుతం మీ ధనాన్ని మీ అభిప్రాయానికి విరుద్ధమైన పనులలో వినియోగించవలసివస్తుంది. ఎవరిని మీరు ద్వేషిస్తారో వారితోనే మైత్రి చేయవలసివస్తుంది. 7, 8, లలో శత్రుబాధ, పనులలో శ్రమ, ఆలస్యం.

* * *

మీనం

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఆడంబరంతో కూడినకాలం. సుఖము శాంతి తక్కువ. వృత్తి వ్యాపారాలలో చిక్కులను ఎదుర్కొంటు ముందుకు పోవలసినసమయం. అయితే ఈ సమయంలో ధనాన్ని స్థిరపైసనలు జరుగుతవి. ఖర్చులు తగ్గించుకోనటం అవసరం. కలహాలు రాకుండా చూచుకోవండి. మీరు ఎదురు చూసే వార్తలు సకాలంలో రాకపోవచ్చు. వ్యవహార కార్యాలలో అనుకూలసమయం కాదు. మీరు పెద్దమనుష్యులు అనుకొనే వారివల్ల ప్రయోజనం కలుగకపోవచ్చు. 11, 12 లలో త్రిప్పట అధికం. అనారోగ్య సూచనలు.


మల్లిగాదు

ఎక్కడో ఉన్న ఓ చిన్ని జలపాతము నడిరేయి నిశ్శబ్ద వాతావరణములో గంభీరముగా ధ్వనిచేస్తున్నది. ఎక్కడో ఉన్న నక్కలు స్వేచ్ఛగా గొంతెత్తి రాగాలు తీస్తున్నవి. కీచురాళ్ళ శబ్దముతో అడివి అంతా ప్రతిధ్వనిస్తున్నది.

ఏమాత్రం అలికిడైనా ఊరి కుక్కలు భౌయ్యమని మొరుగుతున్నవి. నడిరేయి ప్రకృతిమాత ఒడిలో లోకమంతా ఆదమరచి ప్రశాంతముగా నిదురపోతున్నది.

ఊరిప్రక్కనే వున్నది బ్రహ్మాండమైన కారడివి. పట్టపగలే సూర్యరశ్మిసైతము ప్రవే

తుమ్మల రాఘవరావు

శింపవీలుకాని కారడివి. కండ్లు పొడుచుకొన్నను కానరాని కటికచీకటి. అల్లిబిల్లిగా అల్లుకొన్న తీగెలు, ఆకాశాన్నంటే వృక్షాలు, అటువంటి మానవదుర్భేద్యమైన కారడవిలో ప్రవేశించే మానవమాత్రుడు ఒక్కడేనని ప్రతివారూ ఘంటాపథముగా చెప్పగలవ్యక్తి మల్లిగాడు.

మల్లిగాడంటే ఆ ప్రాంతములో సింహస్వప్నము. ధైర్యసాహసాలలో నీరుత్రాగే పులిసైతము వెనుకంజవేస్తుంది. బుద్ధిలో బృహస్పతి, మాయోపాయములో సృష్టికర్తను మించినవాడు. ప్రజలలో గజదొంగని పేరుపడ్డాడు.

మల్లిగాడికి లచ్చిఅంటే ప్రాణము. తన మనస్సు నీచమైన నికృష్టపు జీవితమునకు అలవాటుపడినను లచ్చిమాటను జవదాటడు. మనస్ఫూర్తిగా లచ్చిని ప్రేమించాడు. లచ్చికి మల్లిగాడంటే దైవసమానుడు.

లచ్చికి తల్లిదండ్రులులేరు. ఊరి బయట ఒక చిన్న గుడిసె వేసుకొని, పనిపాటలు చేసుకొంటూ కాలము చేస్తున్నది. మల్లిగాడి పరిచయ మయినప్పటినుండి తన జీవితానికి భాగస్వామి దొరికినాడని ఆనందించినది. ప్రతిరోజూ రాత్రి లచ్చి, మల్లిగాడికి ఆహ్వాన చిహ్నంగా చిమ్నీలైటును బయటపెట్టి వెలుగును ప్రేమ వెలుగుగా ప్రసారము చేస్తుంది. మల్లిగాడు దానిని ప్రియురాలి పిలుపుగా భావించి ప్రేమతీరా మాట్లాడుకొని వెళ్ళిపోతూ వుంటాడు.

మల్లిగాడు రోజువలె ఆ రోజుకూడా కారడవిలోనుండి కాళరాత్రి తడుముకొంటూ ఊరివెలుపలికి వచ్చాడు. కానీ ఆ రోజు లచ్చి ప్రేమవెలుగు కనుపించలేదు. మల్లిగాడికి ఆశ్చర్యం వేసింది. కారణము తెలుసుకొందామనే ఆందోళన ఎక్కువయినది. నిశ్శబ్దముగా గుడిసె దరిచేరి కిటికీనుండీ లోపలికి తొంగిచూచాడు. కానీ! లోపల అంధకారములో బావురు మంటున్నది. ఏమాత్రం సవ్వడి వినిపించుటలేదు.

గుడిసె తలుపులు బారగా తెఱచివున్నవి. తడుముకొంటూ తలుపు దగ్గఱకు వొచ్చాడు. తన పాదములక్రింద ఎవరిదో శరీరము నలిగినదైనది. వెంటనే క్రొత్త గొంతోకటి చావుకేక వేసింది. మల్లిగాడీ అపరిచితమైన కేకకు చలించాడు. ఇంతలో బయట గుబురుచెట్లక్రింద అలికిడి అయినది. మల్లిగాడిది అంతా అవగాహన చేసుకొనుటకు ఎంతోకాలము అవసరము లేక పోయింది. సంగతిఅంతా ఊహించాడు. అంతే మాయమయిపోయాడు.

గుబురుచెట్లక్రిందనుండి వచ్చిన పోలీసులు గుప్పుమని ఒక్కసారి టార్చిలైట్ల కాంతిచేత ఆ ప్రదేశము అంతా పట్టపగలు గావించారు. తమకు కావలసిన వస్తువుకోసము అంతా గాలించారు. లాఠీ కఱ్ఱలతో ప్రతిగోడను తడిమారు.

పొన్నచెట్టుకు బంధింపబడి ఉన్న లచ్చి ఒక్కసారి పకాలున నవ్వింది. ఆనవ్వు అనేక శ్రుతులు కలుపుకొని ప్రతిధ్వనించింది. పోలీసులకు ఇదేమియు అర్థం కావటములేదు. ఇప్పుడు వచ్చిన మల్లిగాడేడి? ఇంతలో ఎలా మాయమయిపోయినట్లు? ఆలచ్చినవ్వు అర్థము కావటములేదు. పోలీసులు ప్రశ్నలతో బుర్రలను వేడిచేసుకొంటున్నారు.

సబిన్‌స్పెక్టరు చేతిలో హంటరు ఝుళిపిస్తూ లచ్చిపై నిప్పులవర్షం కురిపిస్తున్నాడు. "చెప్పు నీవెందుకు నవ్వావు. మేమంటే అంత పరిహాసముగా ఉన్నదా!" అని హంటరు పైకెత్తాడు. లచ్చి ఇంకా నవ్వుతూనే "మీ తెలివికి సంతోషించి నవ్వాను, ఊ" అని కొంటెనవ్వు నవ్వింది.

ఇనస్పెక్టరు మొహంపై నెత్తురుచుక్క లేకపోయింది. క్రోధంతో పళ్లు పటపట లాడించాడు. "మమ్మల్నే నీవు పరిహసిస్తావా!" అంటూ గర్జించి హంటరును శక్తికొలది మోదవలెనని పైకెత్తాడు.

ఇంతలో చేతులోని హంటరు ఎలా మాయమయినదో క్షణములో జరిగిపోయినది. ఇనస్పెక్టరుకు ఆ క్రోధంలో హంటరు ఏమైనదో కూడా తెలియలేదు. లచ్చిపైనున్న ద్వేషంతో ఉద్రేకపూరితుడై చెంపదెబ్బకు చేయిఎత్తాడు. అంతే వెలికిలా పడిపోయాడు. పోలీసులు గుడ్లప్పగించి చూచుటయేతప్ప తమకండ్లెదుట జరిగిన దానికి ఏమియూ ప్రతీకారము చేయలేక పోయారు. కాళరాత్రి కీచురాళ్ల శబ్దము తప్ప ఏమియూ సవ్వడి వినిపించుటలేదు.

ఇనస్పెక్టరుకు అప్పటికిగాని తెలివి రాలేదు. బట్టలు దులుపుకొంటూనే "ఫూల్స్! హంటరు ఏమైంది? నన్నెవరు క్రిందకు పడవేశారురా! అలా గుడ్లప్పగించి చూస్తారే!" అంటూ చింతనిప్పులు కురిపించాడు. పోలీసులకు ఇదంతా లీలగా గోచరించుటయేతప్ప తమకేమియు తెలియదని చెప్పి గజగజ లాడిపోతున్నారు. వారిలో ఒక జవాను మాత్రం చిఱునవ్వు నవ్వుతూ తొణకకుండా అంతా పరికిస్తున్నాడు. అతనిని మాత్రము ఎవ్వరు గమనించలేదు.

పోలీసులు లచ్చిని పట్టుకొని మల్లెగాడి కోసము ప్రయత్నించుట అవివేకమని తలంచి, కట్టు విప్పకుండానే లచ్చిని అలానే వదిలేసి చేతులూపుకొంటూ వెళ్లిపోయారు. ఆ చీకటిలో వారిలో ఒకడు మాత్రము నిలచిపోయాడు.

పోలీసు జవాను, యూనిఫారమ్‌లోనున్న మల్లెగాడు, లచ్చి ప్రియురాలి కట్లను తొలగించాడు. లచ్చి మల్లెగాడు తనకు తిరిగి లభించినందులకు ఎంతో సంబరపడినది. చకోర పక్షికి వెన్నెల కాచినట్లుగా తన బాహువత్సలముపై ఆనందాశ్రువులు రాలుస్తూ కరిగిపోయినది.

మల్లెగాడిని చేజిక్కించుకోవాలని పోలీసు డిపార్టుమెంటు తీవ్రాన్వేషణ కొనసాగిస్తున్నది. వారి ప్రయత్నాన్వేషణ అధికమయిన కొలది మల్లెగాడి దెబ్బ కూడా ఎక్కువయినది. చివరకు ప్రభుత్వము విసిగి, వేసారిపోయి ఈ విధముగా ప్రకటన చేయించినది.

"మల్లెగాడినిగాని, శవమునుగాని తెచ్చి పోలీసు సూపరింటెంటుగారికి చూపించిన ఎడల రెండువేల రూపాయలు బహుమానము ఇవ్వబడును."

ఈ ప్రకటన అందరికి ఆశ గొల్పినదే! కానీ మల్లెగాడినిపట్టి తీసుకుపోయేటంత

మల్లిగాడు

ధైర్య మెవ్వరికి ఉన్నది! మల్లిగాడి ఉనికి తెలిసినను బయటపెట్టేటంత అమాయకులు ఎవ్వరూ లేరు. ఆ అరణ్య పరిసర ప్రాంతములలోని ఆటవిక ప్రజలకు మల్లిగాడు దైవము వలె కష్ట సమయములందు ఆదుకొంటాడు.

ఆటవికులునవీనులు చేసే పచ్చిమోసములో పడి ఎంతో నష్టాలకు గురిఅవుతూ వుండేవారు. వారుకష్టపడి సంపాదించిన పుట్టతేనె, వెదురు, రకరకాల ఓషధులకు సరియైన ధర ముట్టచెప్పకుండానే ధనవంతులు వాటిని కొని అధికలాభాలు పొందుతుండేవారు. వారు చేసే పచ్చి మోసాలకు, అన్యాయానికి ప్రతీకార వాంఛకు పూనుకొన్నాడు లచ్చిగాడు.

ఒక్క ధనవంతులసొమ్మే కొల్లగొడుతూ వుండేవాడు. ఆ సొమ్ముతోనే తన సహచరులను, ఆటవికులను పోషించుతూ వుంటున్నాడు. ప్రభుత్వము ఇస్తానన్న రెండు వేల రూపాయలకన్న తమ మల్లిగాడు ఎన్నోవేల రూపాయల విలువకలవాడు తమకు. ఎవ్వరును మల్లిగాడినిపట్టి ప్రభుత్వమునకు అప్పగించే బాధ్యత నెత్తినవేసుకొని తమ నాయకునికి అన్యాయము తలపెట్టలేక పోయారు.

ఒకనాడు పోలీసుస్టేషనుకు ఒక వింత వ్యక్తి వచ్చాడు. చింపిరి గడ్డము, చినిగిపోయిన వస్త్రాలతో కనపడుతున్నాడు. తనకు మల్లిగాడి స్థావరము తెలుసునని చెప్పి పోలీసులకు నమ్మకము కలిగేటట్లు చెప్పాడు. తమ పన్నాగము ఫలించిందని చేతిలోపడినట్లుగా తలంచారు పోలీసులు. మల్లిగాడిని పట్టుకోవలెనని పన్నాగాలతో నూతనవ్యక్తి వెంబడి బయలుదేరారు.

ఆ నూతనవ్యక్తి పోలీసులను అటుత్రిప్పి, ఇటుత్రిప్పి చివరకు కారడవిలోనికి తీసుకొని వెళ్ళాడు. అప్పటికి వారికి కాళ్ళనొప్పి ప్రారంభమయినది. ఒకవైపు మల్లిగాడు ఎక్కడనుండి ఊడిపడతాడో అనే భీతితో కూడలిపోతున్నారు. కారడవి మధ్యకు వచ్చారు. నూతన వ్యక్తిమాత్రము తొణకకుండా ముందుకు పోతూనే వున్నాడు.

ఉన్నట్లుండి ఆ నూతనవ్యక్తి ఆగిపోయాడు. పోలీసులుకూడా తమ గమ్యస్థానము చేరుకొన్నంత సంబరంతో చెట్టు, పుట్టలు గాలించడము మొదలెట్టారు. హఠాత్తుగా పెద్దనవ్వు ప్రతిధ్వనించినది. ఆదరిన తెల్లబోయి పోలీసు లంతా తమ చూపులు అటువైపు మళ్ళించారు. ఆశ్చర్యము! నూతనవ్యక్తి స్థానే మల్లిగాడు కోరమీసము దువ్వుతూ, చిరునవ్వులు చిందిస్తున్నాడు.

మల్లెగాడి చిఱునవ్వులే తమపాలిట మృత్యుదేవత నవ్వులుగా గోచరించాయి పోలీసులకు. ఈ హఠాత్ సంఘటనకు తాము వచ్చిన కార్యమే మఱచిపోయారు. భుజాన తగిలించుకొన్న తుపాకులు చేతిలోనికి వచ్చుటకు నిరాకరించాయి. చచ్చు దద్దమ్మలవలె మల్లెగాడిముందు మోకరిల్లారు. తలవంచుకొని వచ్చినదానికి తిరోగమించారు.

ఈ సంఘటనంతా పోలీసు ఇనస్పెక్టరు విని తన బలగముయొక్క అసమర్థతకు వాపోయాడు. అప్పటినుంచి ప్రతి పల్లెలోను మల్లెగాడిని పట్టుకొనుటకు కాపు ఎక్కువయినది. లచ్చిని పట్టుకొని మల్లెగాడి ఉనికిని తెలుపమని ఎంతో పీడించారు. కానీ! లాభము లేకపోయింది.

చాలాదినములనుండి లచ్చికి, మల్లెగాడి దర్శనభాగ్యమే లభింపలేదు. ఈ నికృష్టపు జీవితముకంటే స్వతంత్రముగా ఎక్కడికి అయినా పోయి హాయిగా జీవించవలెనని ఉవ్విళ్ళూరుతూ మల్లెగాడి పునర్దర్శనమునకు ఎదురుచూచుచున్నది లచ్చి. సరిగా ఆహారము తీసుకొనుట మానివేసి కళ్ళలో వత్తులు వేసుకొని మల్లెగాడికొరకు పలవరిస్తున్నది.

మల్లిగాడికి ఇదివఱకటిఅంత స్వేచ్ఛ లభించుటలేదు. ఎప్పటనున్నను తనవెనుక పోలీసుల పీడ తప్పుటలేదు. లచ్చిని కలుసుకొని ఒక్కసారి తనివితీరా మాట్లాడితే చాలనుకొనేవాడు. తనకోసము లచ్చిని ఎంత బాధపెట్టుతున్నారో అని విచారము వ్యక్తము చేసేవాడు. తనలచ్చిని దూరప్రాంతములకు తీసుకొనిపోయి ఇకనైనా సుఖపెట్టవలెనని ఉవ్విళ్ళూరుతుండేవాడు.

ఒకనాడు రాత్రి ఒంటరిగా మల్లిగాడు తెగించి లచ్చి గుడిసెదగ్గఱకు చేరుకున్నాడు. లచ్చి ప్రేమపూర్వకముగా స్వాగతమిచ్చి బావ ఒడిలోనికి జారగిలబడినది. మల్లిగాడు ఎన్నడూ అనుభవించని తీయని అనుభూతి ఈనాడు లచ్చిలో కనుపించి తన్మయుడయిపోయాడు. లచ్చి మల్లిగాడిపై పరవశముతో వాలిపోయింది.

ఆ శాంతముగా నిశ్శబ్దవాతావరణములో పెనుతుఫానురేగే సూచనలుగా గుబురుచెట్ల వల్లనినీడలందు చప్పుడయినది. ఒక్కొక్క ఎఱ్ఱటోపీ భయంకరముగా ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తున్నది. గుడిసె చుట్టూ ఎఱ్ఱని టోపీలు మసలుతున్నాయి. ఒక్కొక్క అడుగే సింహపు పంజా చూపుగా ముందుకు వస్తున్నారు.

మల్లెగాడు ఇదంతా తెలుసుకొన్నాడు. తనకిక ఈ స్వేచ్ఛాభూమిలో నీళ్ళు లేవనుకొన్నాడు. గత్యంతరములేక వారికి లొంగిపోవటమే ఉత్తమమని నిర్ణయించుకొన్నాడు. తన అంతిమ నిర్ణయము లచ్చికి తెలియచేసినాడు. లచ్చి తనచుట్టు క్రమ్ముకొన్న కారుమేఘాలు తొలగిపోయేకాలము దాటిపోయినదనుకొన్నది. కానీ! లచ్చి, మల్లిగాడిని తను జీవించిఉండగా వారికి చిక్కనివ్వకూడదని నిర్ణయించుకొన్నది.

గుడిసె బయటకు వెళ్ళుటకు సిద్ధముగానున్న మల్లెగాడికి లచ్చి అడ్డము నిల్చుని ఒక్క అడుగు ముందుకు వేయనీయలేదు. మల్లిగాడు లచ్చి ప్రయత్నములు పిచ్చి ప్రయత్నములుగా తలంచాడు. ప్రక్కనే ఉన్న చిమ్నీలైటు లచ్చి అందుకొని పూరికి అంటించినది. మల్లెగాడికిదంతా లచ్చియొక్క పిచ్చిచేష్టలుగా గోచరించి నిర్ఘాంతపడి చూస్తున్నాడు. చూస్తూ వుండగనే ఎఱ్ఱని మంటలు గుడిసె నలువైపులకు వ్యాపించాయి.

ఎఱ్ఱని మంటలు మింటిని తాకుతూ ఎఱ్ఱటోపీలను వెక్కిరించాయి. ఆ వెలుగులో ఎఱ్ఱటోపీల కాంతి ఇంకా ఎఱుపయినది. టోపీల కదలిక కూడా క్షణక్షణానికి ఎక్కువయినది. చూస్తూఉండగనే గుడిసె అగ్నికి ఆహుతిఅయి బూడిదయినది.

పోలీసులు తమకు కావలసిన వస్తువు కోసము బూడిదను అటూ ఇటూ కదలిస్తున్నారు. తమ జోక్యము లేకుండానే మల్లెగాడు అతితేలికగా ప్రాణాలు కోల్పోయినందులకు సంతోషిస్తూ వుండగా తూర్పు దిక్కున ఎఱ్ఱని రెండు మంటలు వేగముగా వెళ్ళుతున్నాయి.

పోలీసులు ఆశ్చర్యముతో ఆవైపే నోళ్లు తెఱచుకొని చూస్తూవుండిపోయారు. ★



జీవన గంగ

పురాణం సూర్యప్రకాశరావు

(గత వారం తరువాయి)

అతను కుర్చీలోంచి లేవలేకపోయాడు. "ముఖ్యమయిన వార్తలేమయినా ఉన్నాయా?" అన్నాడు.

"ఉన్నాయి. చాలా ఉన్నాయి."

కుతూహలంగా ముందుకు జరిగి "ఏవిటవి?" అన్నాడు మల్లిబాబు.

జానకమ్మ లోపల పిల్లలకి అన్నాలు పెడుతూంది. లక్ష్మమ్మగారు గుడినించి ఇంకా ఇంటికి రాలేదు.

"మీ గురించిన వార్తలే!" అంది రాధ.

మల్లిబాబు వెనక్కి వాలబడి "అంతేనా! ఏవిటో చెప్పండి వింటాను" అన్నాడు.

"మీ శిష్యుడు ఒకతను మీగురించి చాలా విషయాలు చెప్పాడు."

"వాడు ఏం చెప్పాడో నాకు తెలుసు."

"అవి నిజమే అంటారా?"

"కాకపోతే వాడెందుకు చెబుతాడు?"

"పాప చాలా బాధపడ్డాడు. రెండుసార్లు మీకోసం వచ్చాడు. మీరు దొరకలేదు"

మల్లిబాబు కుర్చీలోంచి లేచి "ఇంకు కేనా ఉంచమన్నారు?" అన్నాడు.

"అవును. ఇందుకేవుండమన్నాను. ఎవరూ ఎవర్నీ ఇలాంటి ప్రశ్నలు వెయ్యరు. కాని స్నేహధర్మంమీద నేను వేస్తున్నాను. ఇలా చెప్పటంలో తప్పేమీలేదు. నేను ఈ సర్వసాధారణమైన దురలవాట్లు గురించి చెప్పటం లేదు. ఆ వెనక మీ మనసులో గూడుకట్టుకుంటూన్న నైరాశ్యానికి బాధపడుతున్నాను. దాన్ని నాశనం చెయ్యకపోతే అది ఎలాంటి దారుణపరిణామాలకి దారితీస్తుందో మీకూడా తెలియకపోదు."

అతను మాట్లాడలేదు.

"మీరు ఆ గది విడిచిపెట్టి వెళ్ళిపొండి."

"ఎక్కడికి?"

"ఏవిటా ప్రశ్న? ఎక్కడ మంచివాళ్లుంటారో వాళ్ళమధ్యకి వెళ్ళండి. మీరు చాలా దృఢమైన మనస్సు కలవారని అనుకున్నాను. చెడ్డవారి ప్రభావానికి ఇంత తేలిగ్గా లొంగిపోతారని మేం ఎవరం అనుకోలేదు. అందుకని మీరు మంచివారి మధ్యనే ఎల్లప్పుడూ ఉండటం అవసరం."

ఈ తీవ్రమయిన విమర్శకి తెప్పరిల్లి త్వరలో ఈవూరే వదిలి వెళ్ళిపోవాలనుకుంటున్నాను" అన్నాడు.

"మీ స్వగ్రామం వెళ్ళిపోతారా?"

"అక్కడికి నాకంఠంలో ప్రాణంఉండగా వెళ్ళను. ఆ ఊరికి నాకు ఋణంతీరిపోయింది. నాలుగు డబ్బులు సంపాదించుకుని దూరదేశాలుపోయి సుఖంగాఉండాలని ఉంది."

"మనసు స్థిరంగా ఉంచుకోగల్గితే సుఖం ఎక్కడయినా వుంది."

"లేదు. ఇక్కడమటుకులేదు" అని అతను ఇవతలకివస్తుంటే "గులాబిచెట్టు ఒడిలిపోతూంది"అంది రాధ.

ఆమాట చెవినిపడి ఒక్కక్షణం ఆమొక్కవైపుచూసి "ఫర్వాలేదు. కొత్త చిగురు తొడుగుతుంది" అని వెళ్ళిపోయాడు. వీధిలో దీపాలు వెలిగాయి.

జానకమ్మ 'మల్లిబాబు' అంటూ ఇవతలకి వచ్చేసరికి రాధ వరండా అంచుని నిలబడి అతను వెళ్ళిన దిక్కుకేచూస్తూ ఉండటం గమనించి ఆ నిశ్శబ్దాన్ని భంగం చెయ్యటం" ఇష్టంలేక వంటగదిలోకి వెళ్ళిపోయింది.

* * *

ఇంకా తెల్లగా తెల్లవారలేదు. మల్లిబాబు పుస్తకం తెరిచి కిటికీవార చదువుకుంటున్నాడు. చల్లటిగాలిమందమందంగావీస్తుంటే దుప్పటి ఒత్తిగించి "భాయీ ఏమీ అనుకోకపోతే ఒకసిగరెట్టు ఇప్పిస్తావూ" అన్నాడు బాబూరావు.

"నాదగ్గర సిగరెట్లు లేవు" అన్నాడు మల్లిబాబు.

"నేను తర్వాత కొనిస్తానయ్యా."

"అంటే అబద్ధం ఆడుతున్నాననా నీఉద్దేశం"

"హతోస్మి...అనుకుంటూ మంచమీంచి కిందవాళ్లు అదిరిపోయేలా ఎగిరి మీదకిదూకి "మరి నీమాటా?" అన్నాడు బాబూరావు.

"నేను ఇవాళనించీ సిగరెట్టుతాగదల్చుకోలేదు."

బాబూరావు బాంబు ప్రేలినట్టుగా అదిరిపడి మల్లిబాబు బుజంపట్టుకుని "ఏవిటి విశేషం?" అన్నాడు.

"విశేషమేమీలేదు. ఎందుకు మానెయ్యకూడదు అనుకున్నాను. మానేసాను. అంతే"

"అదొక్కటేనా మానేసింది?"

"కాఫీకూడా ఇవాళనించీ తాగదల్చుకోలేదు.

బాబూరావు తేలిగ్గా నవ్వేస్తూ "భాయీ అలవాటంటే నీకింకా తెలియలేదు. రెండు మాసాలు బాగా అలవాటుచేసుకున్న సిగరెట్లు, కాఫీలు అంతతేలిగ్గా మానగలనని అనుకుంటున్నావుకాబోలు. అది జరిగేపని కాదు. నామాటవిని ఇలాంటి ప్రయత్నాలు విరమించుకో. నాబోటివాళ్ళని ఎందుకు ఇబ్బందిపెడతావు"అంటూంటే.

పట్టుదలగా "ఎందుకు మానలేము. తేచూస్తాను. మీరంతా అంత బలహీనుడ్నని ఎందుకనుకుంటున్నారో! అది తప్పనిరుజువు చెయ్యదల్చుకున్నాను." అన్నాడు మల్లిబాబు.

"మీరు అంటున్నావు ఆ రెండోవారు ఎవరు?"

"నిన్ను దృష్టిలో పెట్టుకునే అన్నాను ఇంకెవరూ లేరు."

"నేనూ చూస్తానుగా" అనుకుంటూ మొహం కడుక్కోకుండానే బాబూరావు సిగరెట్లకోసం బయటికి వెళ్ళిపోయాడు.

రాధచేసిన తీవ్రమయిన వ్యంగ్యాత్మకమైన విమర్శ అతనిలో పౌరుషాన్ని రెచ్చగొట్టింది. ఆమె మాటలు ఆ రాత్రంతా అతనిలో తీవ్రమయిన సంచలనాన్ని తెచ్చాయి. అంతేకాదు. ఆమె దృష్టిలో తను బలహీనుడ్ని, అనే అభిప్రాయం చెరిగిపోవాలి.' అని కూడా అతనికి అనిపించింది.

వారంరోజులు పోయింతర్వాత "నువ్వు దేవాంతకుడిలాగ ఉన్నావే" అన్నాడు బాబూరావు.

మల్లిబాబు గర్వంగానవ్వి ఊరుకున్నాడు.

"అదికాదయ్యా. రోజుకి పెట్టె సిగరెట్లు ఊదేసే మనిషివి అంత తేలిగ్గా ఎలా మానే

సావు? రోజుకు మూడుసార్లు కాఫీ తాగే వాడివి. ఎలా మానెయ్యగలిగావు?"

"మన మనస్సు దృఢంగా ఉండాలి, ఆ దృఢమైన మనస్సే ఉంటే ఇంతకంటె వెయ్యిరెట్లు మించి పలుచేయ్యొచ్చు. ఇదో లెఖ్ఖా?" అన్నాడు మల్లి బాబు:

23

లక్ష్మణరావు గుండెలు గోక్కుంటూ లోపలికి వచ్చాడు. వంటగదిలో భోజనాలు చేస్తున్నారు పిల్లలు. లక్ష్మమ్మగారు వాళ్ళకి ఎదురుగా కూచుని వడ్డన చేస్తున్నారు. గుమ్మంలో ఆగిపోయి వాళ్ళ భోజనాలు పూర్తయేవరకూ ఓపికపట్టి లోపలికి వచ్చి "కొంప మునిగిపోయింది అత్తగారూ" అన్నాడు.

ఆవిడ ఏవిటి నాయనా అంటూ కంగారుగా చేతిలో గంటె వదిలిపెట్టి ఇవతలికి వచ్చారు. రాధ కంచాలు ఎత్తుతున్నదల్లా ఆగి కంగారుగా చూసింది. జానకమ్మ పరుగు నడకలతో వచ్చేసింది. రామచంద్రం చొక్కా వేసుకుంటున్నవాడల్లా గుండెలు జల్లుమన్నట్టయి ఆగిపోయాడు. ఇదంతా లిప్తలో అనుభవం. "ఏవిటి నాయనా?" అన్న ప్రశ్న లక్ష్మమ్మగారు వేసిన పదినిముషాలకి లక్ష్మణరావు నోట మాట పెగిలింది. "సుగుణమ్మ... భ...ర్త...పో...యా...డు" చేతిలో టెలిగ్రాం చటుక్కున లాక్కున్నాడు రామచంద్రం.

లక్ష్మమ్మ నిలువునా కూలిపోయి పెద బొబ్బలు పెట్టసాగారు. అంతా గొల్లుమన్నారు. ఎటొచ్చి ధైర్యంగా ఉన్నదల్లా రామచంద్రం, లక్ష్మణరావూను. ఇరుగూ పొరుగూ గోడలమీంచి తొంగిచూస్తున్నారు.

రాధ కోలుకుని కళ్ళు వత్తుకుంటూ లేచి కూర్చుని తల్లిని వారించసాగింది. ఒక గంట వరకూ తల్లీమ్మా ఇద్దరూ కోలుకోలేకపోయారు.

లక్ష్మణరావు అత్తగార్ని ఓరడిస్తూ "ఇప్పుడు ఏడుస్తే లాభంలేదు. మీరు ప్రయాణానికి సిద్ధం కావాలి" అన్నాడు. అనటమే కాదు ఆమెకి సంబంధించిన ఏర్పాట్లన్నీ అతనే సిద్ధం చేశాడు.

ఆసాయంత్రం బండిలో రామచంద్రాన్ని తోడు తీసుకుని లక్ష్మమ్మగారు ఏలూరు బయల్దేరారు. రామచంద్రాన్ని చాటుగా పిలిచి రెండు వందల రూపాయలు అతని చేతికిచ్చి "ఈ డబ్బు అన్నయ్యకియ్యి. నే చెప్పానని చెప్పు" అన్నాడు. జానకమ్మ తల్లిని ధైర్యంగా ఉండమంది.

* * *

స్టేషనుకి మధుసూదనం మనిషిని పంపించాడు.

లక్ష్మమ్మగారు ఇల్లు దగ్గరపడి బండివాడు 'దిగండి బాబూ' అనేసరికి వెన్నులోంచి వణుకు పుట్టుకొచ్చినట్టయి గుండెలు ఝల్లుమన్నాయి. మధుసూదనం బండిదగ్గరకు వచ్చి 'దిగమ్మా దిగు...' అని ఒక చెయ్యి ఊత ఇచ్చి ఆమెను కిందకు దింపటానికి బ్రహ్మప్రళయం అయింది. ఆవిడ దుఃఖతీవ్రతతో భారమంతా కొడుకుమీద మోపుతూ 'నా తల్లి ఏది నాయనా. ఎక్కడ వుంది? దాన్ని ఎలా చూడగలను నాయనా?" అంటూ ఆవిడ తూలుతుంటే పొదివి పట్టుకుని "నువ్విలా అయితే ఆమె ఏంకావాలి? నువ్వు ధైర్యంగా ఉంటే ఆవిడా ధైర్యంగా ఉంటుంది" అంటూ అనునయించసాగాడు.

కూతురుముఖం చూడగానే అణుచుకున్న దుఃఖం పైకి పొర్లుకొచ్చి లక్ష్మమ్మగారు బావురుమన్నారు. గోడవార సోష వచ్చి పడివున్న సుగుణమ్మ లేచి తల్లిని చూసి పూడుకుపోయిన గొంతు పెగలక చూస్తూ ఉండిపోయింది.

పోస్టుక్లర్కు: ఇంత బరువయిన కవరుమీద తక్కువ స్టాంపులు అంటించారేమండీ?

అతను: అసలే కవరు బరువైతే దానికి తోడు స్టాంపు బరువు కూడానా?

తులసి భాస్కరరావు, కాకినాడ.

ఉయ్యాలలో పిల్లాడు 'క్యార్' మంటూ గొంతు ఎత్తేసరికి సుభద్రమ్మ వచ్చితీసుకుంది. పిల్లలు నలుగురూ వచ్చి లక్ష్మమ్మగారి వైఖరి చూసి దూరంగానే నిలబడిపోయారు. లక్ష్మమ్మగారు కూతుర్ని కౌగలించుకుని తల నిమురుతూ మాట రాక అనునయిస్తున్నారు. రామచంద్రం పక్కని కూర్చున్నాడు.

ఆ తర్వాత చనిపోయిన వ్యక్తి గురించి ఒక్కొక్క విషయమే బయటపడసాగాయి.

"పోయినవాడు పోయాడు. ఈ అప్పులవాళ్ళు నన్ను పట్టుకున్నారు" అన్నాడు మధుసూదనం.

"అప్పులు బాగాఉన్నాయా?" అన్నాడు రామచంద్రం.

"పుష్కలంగా ఉన్నాయి. వచ్చిందంతా వినోదాలకే సరిపోయింది. డబ్బు ఖర్చు చెయ్యటం దగ్గర నదురూ బెదురూ లేదు. దగ్గర లేకపోతే అప్పయినా చేసి ఖర్చు చేసాడు. అప్పులాళ్ళు ఒకటే గోల. వాళ్ళకి సమాధానం చెప్పేసరికి నా తలప్రాణంతోకకి వస్తోంది."

"వాళ్ళని ఎలా సమాధానపర్చటం?"

"ఉన్నసామానేదో పట్టుకు పొమ్మన్నాను."

"అతని అన్నగారూ వాళ్ళు ఏమంటారు?"

"వాళ్ళకేం సంబంధం లేనట్టు మాట్లాడుతున్నారు."

"మరి లక్కయ్యా...పిల్లలూ..."

"నేను లేనూ. నేనే చూసుకోవాలి. తప్పదు"

బయట్నించి గొంతు వినిపించి మధుసూదనం బయటికి వచ్చాడు. ఇంటావిడ అరుస్తోంది. "మైలవాళ్ళు ఒకచోట ఉండకుండా ఇల్లంతా తిరుగుతున్నారండీ. ఆ బావి మీరు ముట్టుకుందుకు వీల్లేదు...అరె...దూరంగా ఉండండి"

మధుసూదనం "నీళ్ళుకూడా ముట్టుకుందుకు లేకపోతే ఎలాగండి" అన్నాడు.

"అహా. వీల్లేదండీ బావి మైలపడిపోతుంది"

"మరి ఏం చెయ్యమంటారు?"

"అది నాకు తెలియదు."

ఇంటాయన ఇవతలికి వచ్చి "మధుసూదనం గారూ ఈ విషయాల కేముందిగాని మీతో ఒక విషయం మాట్లాడాలి ఇలా రండి" అని అవతలికి తీసుకువెళ్ళాడు.

"నక్షత్రం మంచిది కాదని మీకు తెలుసనుకుంటాను..." అంటూ నసిగాడు...

"అయితే?"

"తెలియనట్టు అడుగుతారేమండీ. ఇల్లు మూడు మాసాలు పాడు పెట్టాలి. మూడు మాసాల నష్టం..."

"అయితే ఏమంటారు?"

"ఆ నష్టం మీరే భరించాలి"

"ఎందుకు నేనే ఉంటాను ఇంట్లో"

"అదలా వీలవుతుంది. ఇల్లు పాడు పెట్టాల్సిందే"

"తర్వాత చెబుతానులెండి" అని దాటుకున్నాడు మధుసూదనం.

రామచంద్రం ఉద్రేకపడుతుంటే పక్కకి తీసుకెళ్ళి "తప్పదు. ఇది దురన్యాయమే అనుకో. అయినా మనం గురి కావల్సిందే" అన్నాడు మధుసూదనం.

ఇంటాయన తనే కావలంటా ఇరుగుపొరుగు పెద్దమనుష్యుల చేతకూడా చెప్పించాడు.

"ఇక్కడ పద్ధతి అంతేనంట. ఇల్లు పాడుబెడితే ఆ మూడుమాసాల అద్దె మీరే భరించాలి" అన్నారాయన.

"నేను కనుక్కుని చెబుతానంటేనిగాని?"

"మేం చెబుతున్నాం కదండీ. ఇక మీరు మరో ఇల్లు చూసుకోవటం మంచిది"

"ప్రాణం పోయిన మనిషిని ఇంట్లో ఉంచితే ఈ శాస్త్రాలు ఉండనివ్వరు కదా?" అన్నాడింకో ఆయన.

"హఠాత్తుగా పోయే ప్రాణాలు ఎలా తెలుసుకుంటారండీ" అని ఎవరో సానుభూతి చూపించారు.

"శవసంస్కారాదికాలు పూర్తయి పాడె తెచ్చి సందుమలుపు తిరిగేవరకూ ఒక్క పెద్ద

జీవనగంగ

మనిషి తలుపు తీసుకుని తొంగిచూస్తే ఒట్టు. ఇప్పుడు పుల్లలు పెట్టి పుండు కెలికినట్టు కెలకటానికి తయారవుతారు" అని రామచంద్రం దగ్గర అన్నాడు మధుసూదనం.

ఆ ఏడుపుల్లో మొత్తుకోళ్ళల్లో పోయిన వ్యక్తి పడుకున్న మంచం, పరుపులూ, దిళ్లూ దుప్పట్లూ - అనుమానంగా ఉండి ఇంట్లో వాళ్ళు బైట పడేసినవన్నీ చాకలి తీసుకు పోయింది. అదేమని అడుగుతే ఇంటావిడ తీసుకెళ్ళమన్నారండి.

"మీరు తీసుకెళ్ళమన్నారా?" అని మధుసూదనం అడుగుతే.

"ఇక్కడ పద్ధతి అంతే. లేకపోతే వాడుకుంటారా ఖర్మ" అందావిడ.

"అవన్నీ ఖరీదైన వస్తువులే" అని గొణుక్కున్నాడు మధుసూదనం చేసేదేమీ లేక.

ఇంటాయన మరో విషయం చెప్పాడు "మూడుమాసాల అద్దె ఒకమారే ఇవ్వాలి" అని.

"మూడుమాసాల అద్దె ఎంత?" అన్నాడు రామచంద్రం.

"నూట ఇరవై"

రామచంద్రం నోరు అవులించి "నూట పాతిక రూపాయిలే" అన్నాడు.

"ఈ విషయం అలా ఉంచు. ఇప్పుడు మరో ఇల్లు అంటే అది పెద్ద సమస్య. విషయం తెలుస్తే ఎవరూ సుగుణమ్మ ఆవరణలో ఉండటానికి ఒప్పుకోరు. అందుకని అవిడకి ప్రత్యేకంగా మరొకచోట చూడాలి."

ఒక్కొక్క విషయం అగ్నిలో వేసే సమిధల్లాగా రామచంద్రంలో అగ్నిహోత్రం రేపుతున్నాయి.

"మనం బలహీనులం. తగాయిదాలు పడి నెగ్గలేం. ఆడది పోతే వుండే బాధలు వేరు మొగవాడు పోతే అలా కాదు. చాలా గొడవలున్నాయి" అన్నాడు మధుసూదనం.

రామచంద్రం మధుసూదనం ఊరిమీద పడ్డారు. పోయేముందు సుభద్రమ్మ అంది "ఎవరితోనూ అబద్దాలు చెప్పకండి, తర్వాత తగాయిదాలు పడలేం" అంది.

సుభద్రమ్మ చెప్పినట్టే అయింది. ఇల్లు అద్దెకు ఇవ్వబడును, అని రాసివున్న ఇళ్ళన్నీ తిరిగారు.

ప్రతివాడు "ఇదివరకు మీ రెక్కడ ఉన్నారు?" అన్న ప్రశ్న వేశారు.

ఫలానాచోటఅని చెబితే "అక్కడ్నించి రావటానికి కారణం?" అన్నది రెండవ ప్రశ్న కాగా అబద్ధం చెబితే బాగుండునని పించినా నిజం చెప్తున్నాడు మధుసూదనం.

"ఆ మాట వింటే చాలు తోకముడిగా పిల్లాజల్లాఉన్న వాళ్ళం కుదరదండీ" అని సమాధానం వచ్చింది.

కాళ్ళీడ్చుకుంటూ వూరంతా తిరిగారు. అందరూ ఒకటే సమాధానం.

ఊరిబయట ఒక పాక ఖాళీగావుందని ఎవరో చెబితే గత్యంతరంలేక వెళ్ళి వాకబు చేసారు. ఒక గది కాస్త విశాలంగానే ఉంది. ఇంటియజమాని ముసలితాత కూడా వుండి లోపలికి తీసుకెళ్లాడు. ఇంతవరకూ ఊళ్ళో ఎవరూ చూపని మర్యాద చూపించాడు.

"ఎంత అద్దె?" అన్నాడు మధుసూదనం.

"పదిరూపాయలు."

రామచంద్రం "ఒక్క అబద్దం ఆడితే ఈ అవస్థలు తప్పేవిగా" అన్నాడు.

"సంఘంతో చెలగాటం ప్రమాదం"

ముసలయ్య విషయం అంతా తెలిసి జాలి పడ్డాడు.

"అమ్మ అక్కయ్య ఒప్పుకుంటారా" అని సందేహం వెలిబుచ్చాడు రామచంద్రం.

"ఒప్పుకోక చేసే దేముంది?"

ముసలతను నిలబడి చూస్తున్నాడు.

"తాతా. మాకు ఇల్లునచ్చింది. రెండు మూడురోజుల్లో వచ్చిచేరతాం. ఇంక ఎవరికీ మాట ఇవ్వకు. కావలిస్తే ఈ అయిదు రూపాయిలూ దగ్గరవుంచుకో."

తాతపుచ్చుకుంటూ "ఎవరో అలగా వాళ్ళుండే కొంప మీ కెందుకుబాబూ" అన్నాడు.

"ఇప్పుడు మాకంటె మించిన అలగావాళ్లు లేరు" అని మధుసూదనం రోడ్డుమీదకు వచ్చేశాడు.

ముసలయ్యనోరు అవులించి చూస్తున్నాడు.

నడుస్తూ "నీకు తెలీదు, శవాన్ని గోడమీంచి వీధిలోకి దింపే సరికి నడుం విరిగిపోయింది" అన్నాడు మధుసూదనం.

రామచంద్రం అర్థంకాని చూపులు చూస్తుంటే "నక్షత్రం బొత్తిగా మంచిది కాదు." అన్నాడు.

"అవును గాని రాబడి బాగా వేఉండేదిగా. అక్కయ్య నగన్రటా కూడా ఏమీ చేయించుకున్నట్టు లేదే.?"

"చేయించుకున్నట్టు లేదు. డబ్బు మిగులు లేదా?"

ఇంటి దరిదాపులకి వచ్చేసరికి మొగలో 'లేడీస్ యండ్ జంట్స్ టెయిలరింగు షాపు' లోంచి మెళ్లో వేలాడ వేసుకున్న పొడుగాటి టేపుతో యజమాని ఇవతలికి వచ్చి "సార్ సార్" అంటూ పిలిచాడు.

మధుసూధనం సమీపించగానే "మీ బావగారు గుడ్డలు కుట్టించార్ సార్" అన్నాడు.

"ఆయన రెండురోజుల క్రితం గుండె జబ్బుతో పోయారు"

"అరె...అరె...అల్లా... అల్లా ... ఖుషీ అయిన మనిషండీ. ఖలే జల్సా మనిషి." అంటూ సానుభూతి వ్యక్తంచేసాడు టైలరు.

"ఖాళీ ఎంత?"

"ముప్పయిరూపాయిలుసార్. ఓ లెను పాంట్లు రెండు కుట్టించారు. ఇంకా చొక్కాలున్నాయి."

"అయ్యబాబోయ్" అనుకున్నాడు మధుసూనసనం.

"రేపువచ్చి తీసుక్కపోండిసార్" అని అతను లోపలికి వెళ్ళిపోయాడు.

"దారుణంగా ఉందే" అన్నాడు రామచంద్రం.

"ఇంకెన్ని ఉన్నాయో రానురాను ఒక్కటొక్కటే బయటపడుతున్నాయి"

"దురలవాట్లు ఏమన్నా ఉన్నాయా?"

"ఇవి మంచి అలవాట్లా?"

ఇంటికి చేరేసరికి ఇల్లు సందడిగావుంది. చుట్టాలు దండిగానే వచ్చారు. గొడవ గొడవగా ఉంది. ఇంటివాళ్లు ఏం గొడవ చేస్తారో అని మధుసూధనానికి భయంపట్టుకుంది.

పదోనాటికల్లా ఆ సంసారం రెండుగా చీలి ఎవరికివారు విడిపోయారు. లక్ష్మమ్మ గారు కూతురు సుగుణమ్మని తీసుకుని పిల్లలతో సహా ఊరిబయట పాకలోనే మకాం పెట్టారు. మధుసూధనం ఊళ్ళో మరో ఇల్లు చూసుకున్నాడు. లక్ష్మణరావు పంపిన డబ్బు పొదుపెట్టిన ఇంటి అద్దెకిందా, బట్టలకూలీ కిందా, సరిపోయింది. పైన పెదకార్యానికి, తిండికిందా, పై ఖర్చులే, రెండొందలు అప్పు చేసాడు.

రామచంద్రం శలవు లేక వెళ్ళిపోయాడు. మధుసూధనం లక్ష్మణరావుకి ఒక ఉత్తరం రాసి ఇచ్చాడు. ఆ ఉత్తరం కొంచం పెద్దదే.

"నీ సహకారంతో ఈ సంవత్సరం అప్పులు చాలావరకూ తీర్చుకుని కొంత నిల

ఉషా : ఓరే గోపీ నీ దగ్గర ఇరవై నయాపైసలున్నాయటరా. వాటిలో నాకు పదిహేను నయాపైసలిస్తే మిగిలిన వెన్నిరా?

గోపీ : మీకు పదిహేను నయాపైసలిస్తే మా అమ్మ కొట్టుతుందండి!

'మకరం', హైదరాబాద్



టిన పడ్డాను... ఇప్పుడిప్పుడే మానసికమైన ఆరోగ్యాన్ని కోలుకుంటున్నాను. శారీరకంగా కూడా నీరసం బాగా తగ్గిపోయి బలంగానే ఉంటూంది. అంతా బట్టలు కుట్టించుకున్నాం. పక్క బట్టలు పూర్తిగా చిరిగి చీంకిలయిపోయాయి. పరుపులు పూర్తిగా ముక్క ముక్కలయిపోయాయి. అన్నీ మళ్ళీ బాగుచేయించుకున్నాం. ఈమధ్యనే ఎవరన్నా వస్తే కూచుండుకు రెండు కుర్చీలు కొన్నాను: విజయవాడలో ఇల్లు పూర్తిగా అద్దెకిచ్చేసాను. మొత్తం అరవై రూపాయల అద్దె అక్కడ్నించి వస్తోంది. ఇక్కడ నా అద్దె పోను ముప్ఫయిరూపాయలు మిగుల్తున్నాయి. అందులో చాలావరకూ పన్నుల కింద పోతుంది. పిల్లల చదువుమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాను. వాళ్ళూ బాగానే చదువుకుంటున్నారు. ఒక క్లిష్టపరిస్థితినించి జ్వరం నించి కోలుకున్నట్టుగా కోలుకున్నాను. ఇలా సాఫీగా వెళ్ళిపోతున్న నా జీవితం ఈనాడు తిరుగులేని చావుదెబ్బతింది. ఉక్కులాంటి మనిషి అనుకోకుండా హఠాత్తుగా చనిపోయాడు. అనాలోచితమైన పనులుచేసి అప్పులు మిగిల్చి మరీ పోయాడు. ఎందుకూ పనికిరాని ఖరీదైన బట్టలు బీరువానిండా ఉన్నాయి. అందమైన రకరకాల చెప్పులజోళ్ళు వున్నాయి. బతికినన్నాళ్ళూ రాజభోగం అనుభవించి ఉన్న వాళ్ళని బికార్లనిచేసి తన దారి తాను చూసుకున్నాడు. ఫలితం నా జీవితం మళ్ళీ ఓనమాల స్థాయికి వచ్చింది. ఒక కొత్త కుటుంబం నామీద పడింది. సుగుణమ్మ పిల్లల్ని చూస్తుంటే నా కడుపు తరుక్కుపోతుంది. నేను కాదంటే వాళ్ళ గతేం కావాలి. రాధ చదువుకోవటంలో మంచి ఇప్పుడు నాకు బాగా అర్థం అవుతోంది. సుగుణమ్మకి చదవటం రాదు. రాయటం అంతకంటె రాదు. ఇంతమంది పిల్లల్ని పెంచి పెద్దచేసి వాళ్ళ జీవితాన్ని నిలబెట్టే బాధ్యత నామీద ఉందన్నమాట. ఏవిటో ఈ సంసారాలు! సమాధానం రాయి." అని రాసాడు.

* * *

"ఎప్పుడూ ఈ విషయాలే ఆలోచిస్తూ ఉండకండి. మనసు పాడవుతుంది. ఎప్పుడేది ముంచుకొస్తుందో మనం ఊహించలేం. ఒక విషయం ఆలోచించండి. సుగుణమ్మ జీవితం ఇలా అవుతుందని ఎవరన్నా అనుకున్నారా? బ్రతుకంతా ముందేవుంది. పరాధీనంగా ఉండవలసి వస్తుందని ఆమె కలలో కూడా అనుకోగలదా? ఆ పిల్లల్ని పెంచుకుని పెద్దవాళ్ళనుచేసుకుని భర్తతో పచ్చగా హాయిగా జీవితం గడుపుతాననే అనుకుంది గాని ఇలా జరుగుతుందని అనుకుందా? అలాగే ఏమేమో అనుకుంటాం. ఒకోక్కచోట కొంతమందికి అలా అనుకున్నవి అనుకున్నట్టుగా జరుగుతుంటాయి. అదృష్టవంతులంటారు వాళ్ళని. కొంతమందికి కేవలం వ్యతిరేకంగా జరుగుతూంటాయి. గంభీరంగా భరించాల్సిందే. తరణోపాయం గురించి ఆలోచించుకోవాలిగాని నీరు కారిపోతే ప్రయోజనం లేదు."

"ఆ విషయం నాకు తెలుసు. కాని నా శక్తిచాలటం లేదు సుభద్రా."

ఈ ఆఖరిమాటలు ఇంత దైన్యంగా, ఇంత అసహాయతగా అతను అంటే సుభద్రమ్మ చప్పున వెనక్కి తిరిగి కన్నీరు దాచుకుంది. బేలపడిన అతని స్వరం, అశక్తత సూచించే అతని చూపులూ వినలేక చూడలేక ఆమె లోపలికి వెళ్ళిపోయింది.

మధుసూదనం ఆలోచనగా వరండాలో స్తంభానికి చారబడ్డాడు.

వీధిలో దీపాలు వెలిగాయి. సుభద్రమ్మ పిల్లలకి అన్నాలు పెడుతూంది.

'ఇప్పుడేం చెయ్యాలి?' అన్నది ప్రశ్న. ఎంత ఆలోచించినా తెమలని ప్రశ్న! పక్క ఉద్యోగితో మాటల సందర్భంలో తన పరిస్థితి అంతా చెప్పి ఈ ప్రశ్న వేస్తే అతను తన గొడవంతా చెప్పి "ఇప్పుడేం చెయ్యాలి? అని మళ్ళీ అదే ప్రశ్న వేసాడు. మూడో ఆయన జోక్యం చేసుకుని మధ్యతరగతి కుటుంబాలన్నీ ఇలాగే ఉంటున్నాయండి. సంసారాలకి సంబంధించినంతవరకూ ఒకటే రకమైన సమస్యలు. నా కష్టాలు వింటే మీరు ఇక్కడ నిలబడలేరు" అన్నాడు. ఈ గొడవల్లో పరంధామయ్యగారిదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. ఆ నెల అద్దె చెల్లించలేనని వచ్చే నెల మొత్తం ఏభయిరూపాయలూ ఒక్కసారి పంపుతానని రాసాడు. అలా వీల్లేదని, తన పరిస్థితులు రాసుకొస్తూ ఖచ్చితంగా సమాధానం రాసాడు మధుసూధనం. డబ్బుమటుకు వస్తుందని ఆశలేదు. రెండు నెలల ఉత్తరం రావచ్చు. అందులో మొదట్నించి చివరవరకూ వేదాంతం ఉండవచ్చు. లేకుంటే

సంతోష వార్త → 'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళి

చివరకు ఈనాటికి!

ఇంటింటా స్వంతగ్రంథాలయం ప్రణాళిక

సులువుగా, చౌకగా ఎవరికి వారు స్వంత గ్రంథాలయం ఏర్పరచుకోవడం కొక అపాయం లేని ఉపాయం చిక్కింది.

అందుకోసం చెయ్యవలసిందల్లా—

నెలనెలా అయితే అయిదు రూపాయల చొప్పున పద్దెనిమిది నెలలపాటు పంపడం! అంతే!!

అలా పంపితే—

దేశంలోని ప్రసిద్ధ ప్రచురణకర్తలు ప్రకటించిన వేయింటికి దాటిన ఉత్తమ గ్రంథాలనుండి మీకు సర్వాత్మనా నచ్చిన రూ. 100 ల పుస్తకాలు మీ స్వంత గ్రంథాలయానికి లభిస్తాయి.

అవే కాకుండా— మరో తొమ్మిది మంచిపుస్తకాలుకూడ బహుమతిగా లభిస్తాయి. మొదటి నెల చందా చేరగానే మా బహుమతి గ్రంథాల జాబితానుండి మీరు కోరిన మూడు గ్రంథాలు తొలి కానుకగా పంపుతాము.

అంతే కాదు— సమకాలీన సాహిత్యప్రభలను, సాహిత్యపరిణామాన్ని ఎప్పటి కప్పుడు వెల్లడిపరచే 'పుస్తక ప్రపంచం' మాసపత్రిక కాలూను 18 సంచికలు వరసగా మీకు ఉచితంగా వస్తాయి.

పైగా— ఏ పుస్తకానికీ ఖంగీ రవాణా ఖర్చులు [illegible]

మూడు ముక్కల్లో చెప్పాలంటే—

నెలకు అయిదే అయిదు రూపాయల ఖర్చుతో పద్దెనిమిది మాసాల్లో చందా దారులు పుస్తకాలూ పత్రికల రూపంలోనైతేనేమి, తదితర సదుపాయాల రూపంలో నైతేనేమి, మొత్తంమీద రూ. 127 ల ఫలితం పొందుతారు. అంటే వారికి రూ. 90 మీద రూ. 37 అదనా [illegible]

పుస్తకాలు ఎప్పుడెప్పుడు ఎలాఎలా వస్తాయి?

1. పథకంలో చేరి మొదటి నెల చందా రూ. 5 కట్టంగానే మూడు మంచి పుస్తకాలు ఉచితంగా లభ్యమవుతాయి.
2. 7 నెలలు వరుసగా చందాకడితే, 7-వ నెలకు మా క్యాటలాగునుంచి మీరు కోరే రూ. 30ల పుస్తకాలూ, ఇంకొక మూడు ఉచితంగానూ వస్తాయి.
3. 13 నెలలు చందా కడితే, 13-వ నెలకు మా క్యాటలాగునుంచి మీరు కోరే మరి రూ. 30 ల పుస్తకాలూ, ఇంకొక మూడు ఉచితంగానూ వస్తాయి.
4. అనుకొన్న 18 నెలలూ చందాకడితే ఆలాగే మరి రూ. 40 లకు మీరు కోరే పుస్తకాలు వస్తాయి.
5. రూ. 100 ల పుస్తకాలతో నూ, 9 బహుమతి పుస్తకాలతో నూ సంసార పక్షంగా గౌరవప్రదమూ, గర్వహేతువూ అయిన చిన్న గ్రంథాలయం ఏర్పరచుకోవచ్చు.

ఇంకొక ముఖ్య సదుపాయం—

ఏప్పుడైనా, ఏ కారణంచేతనైనా మీరు మధ్యలో చందాకట్టడం మాని వేసినా అప్పటివరకూ మీరు చెల్లించిన మొత్తం విలువకు సమానమైన ఉత్తమగ్రంథాలు మీకు తప్పక వస్తాయి. కాగా, ఇందులో చేరడంవల్ల మీరు నష్టపోయేదేమీ ఉండదు. కాబట్టి తక్షణమే మొదటినెల చందా కట్టి, మీ స్వంత గ్రంథాలయానికి పునాదులు వేసుకోండి.

ఉచి

మొదటినెల చంద

ఉత్తమగ్రంథాలలో మీకు న

తొలికానుకగా

—వినోదానికి—



1. [illegible]
ఇటాలియన్ భాషకు కూడ ఎక్కిన మంజేరీ ఈశ్వరన్ అద్భుత నవలకు తెలుగు.



2. [illegible]
'కట్టుకథలు' చక్రవర్తి రాజగోపాలాచార్యుల రచనకు అనువాదం.



3. సిద్ధార్థ
నోబెల్ బహుమతి గడించిన హెర్మాన్ హెస్ నవలకు అనువాదం.

[illegible]

పోతన, శ్రీనాథుడు, పింగళిసూర రచించిన ఉద్గ్రంథాలు మొదలు పార్ల, చాటి, చలం, భరద్వాజ, విశ్వనాథ స వేమరాజు భానుమూర్తి, గోరాశాస్త్రి కృష్ణ, మాలతీచందూర్, శ్రీదేవి, వి రావు, పోతుకూచి సాంబశివరావు వి వివిధగ్రంథాలవరకూ పలువురు ప్ర సంపుటాలుగల మా క్యాటలాగులో అంతట మీరే ఏరుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్ బుక్

రాష్ట్రపతి రోడ్డు

[దీని యజమానులు గడచిన 30 సంవత్సరాలనుండి పు ఎక్కిన యం. శేషాచలం అండు క

మద్రాసులోను, సికిందరాబాదు

మద్రాసు ఆఫీసు :—7, [illegible]
సికిందరాబాదు ఆఫీసు :—మహాత్మాగాంధీ

సప్టెంబరు 5 వరకూ గడువు పొడిగింపు ← సంతోష వార్త


...ళం!

...ంగానే ఈ ఆరు
...్చిన మూడు గ్రంథాలు
వస్తాయి

— విజ్ఞానానికి —



ఆధునిక విజ్ఞానము-మానవుడూ
పామరజనానికిగూడ విజ్ఞానశాస్త్రంతో పరిచయం కల్గించే డా. దాగంటి సూర్యనారాయణమూర్తి రచన.



... పాశ్చాత్యుల వృద్ధిక్షయములు
...చార్య మామిడిపూడి ...ంకటరంగయ్య అద్భుత చిత్రణ.



... పౌరుడు-రాజ్యాంగము
భారత రాజ్యాంగాన్ని గురించి ప్రతిపౌరుడూ తెలిసికొని తీరవలసిన విషయాలు. ప్రొ. యం. రత్నస్వామి రచనకు తెలుగు.

...ంపు అవరణతో వెలువడినవి]

...వ మొదలైన ప్రాచీన మహాకవులు
...బుచ్చిబాబు, మునిమాణిక్యం, భమిడి...
...నారాయణ, ఆత్రేయ, గోపీచంద్,
...ద్ర, మహీధర్, ముద్దంశెట్టి, ముద్దు...
...ానందాదేవి, కొడవటిగంటి కుటుంబ...
...దలైన ఆధునికులు రచించిన ఆధునిక...
...రణకర్తలు ప్రచురించిన 1000
...ి మీకు నచ్చిన పుస్తకాలు మీ...



మహాశయులారా!

ఇదిగో ఇది మీకు బంగారు వంటి అవకాశం. దీనిని జారవిడుచుకోకండి. ఇది మీకు

మీ పనిపాటుల్లోనూ
మీ ఉబుసు పోకకూ
మీకు ఉపయోగపడే,
మీకు బాగా నచ్చిన,
మహామహులు వ్రాసిన
మంచి మంచి పుస్తకాలు
మీకు అట్టే శ్రమ లేకుండ

సమకూర్చిపెడుతుంది. ఒకటికాదు, రెండుకాదు- అనేకవిషయాలపై అనేక మంది పెద్దలు (మనవారూ, పైవారూ కూడ) రచించి, పెద్దపెద్ద ప్రకాశకులు ప్రకటించిన 1007 పుస్తకాల మా పెద్ద క్యాటలాగులోనుండి మీ చిత్తం వచ్చినవి ఏరుకోవచ్చు.

మీ ఇంటిలో మీకు మీదిఅని ఒక గ్రంథాలయం ఉండితీరాలి.

'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికలో వెంటనే చేరి మంచిదొకటి సమకూర్చుకోండి.

చందా కట్టే విధానం

★

ప్రక్కన ఇచ్చిన ఆరు పుస్తకాలనుండి మీకు కావలసిన 3 ఉచిత పుస్తకాలను ఉదాహరిస్తూ క్రిందికూపను నింపి మొదటినెల చందా

రూ. 5

మనియార్డరుగాగాని
పోస్టల్ ఆర్డరుగాగాని
నేరుగాగాని

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
మగన్ మహల్,
రాష్ట్రపతి రోడ్డు,
సికందరాబాదు

చిరునామాకుగాని, శేషాచలం కంపెనీ ఆఫీసుల్లో దేనికిగాని, మద్రాసు మౌంటు రోడ్డు 3/18 లోని టోమాన్ లిమిటెడ్ కుగాని చేర్చండి.



మహిళామణులారా!

మీరు కావాలంటూవచ్చిన అన్ని పుస్తకాలూ కష్టనష్టాలులేని కనీసపు చందాతో అవలీలగా మీకు లభించే అద్భుతమైన అవకాశం ఇదిగో.

కథలు కలాపాలు, నవలలు నాటకాలు, ఇహము పరము, గృహనిర్వాకత గృహాలంకరణ వగైరా వగైరాలపై మీకు ఏవి కావాలన్నా వస్తాయి. మీ తీరిక వేళల్లో, చల్లగా, హాయిగా కూర్చొని చదువుకు ఉత్తేజమూ, మనస్సుకు ఉల్లాసమూ కల్గించుకోండి. మీ పిల్లలకుకూడ వారి అవసరాన్నిబట్టి అభిరుచికి తగినవి తెప్పించి పెట్టండి. వారిలో చదివే అలవాటు పెంపొందించండి. భావిజీవితంలో వారు భవ్యంగా రాణించేటట్లు ఇప్పుడే తోడ్పడండి. ఈ పథకాన్ని గురించి మీ భర్తకుగూడ నచ్చచెప్పండి. మీ ఇంటిల్లిపాదీ మీకు కృతజ్ఞులై ఉంటారు.

అటు తరువాత నెలనెలా రూ. 5 వంతున ఆరూనెల...
... ఆఖరులోగా చందా మొత్తం రూ. 90
అయ్యేదాకా పై చిరునామాల్లో
దేనికైన పంపుతూ
ఉండాలి.

అప్పుడే దాదాపు
2000 మంది
చందాదారులుగా
చేరారు, ఇది
మంచి అవకాశం!
వెంటనే మీరు
కూడ చందా
కట్టండి.

కూపను

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,
సికందరాబాదు.

అయ్యలారా!

మీ సరికొత్త 'ఇంటింటా స్వంత గ్రంథాలయం' పథకానికి నన్నొక చందాదారుగా చేర్చుకొనగోరుతున్నాను. పథకం తాలూకు నిబంధన లన్నిటికి బద్ధుడనై ఉంటాను. మొదటి నెల చందా రూ. 5 మనియార్డరుగా/పోస్టల్ ఆర్డరుగా/నేరుగా కడుతున్నాను.

తొలి ఉచిత పుస్తకాలుగా ఈ క్రింద (✓) గుర్తించిన నంబర్ల పుస్తకాలు పంపండి.

ఇట్లు,

1 [ ] 2 [ ] 3 [ ] 4 [ ] 5 [ ] 6 [ ]

పేరు. ....

చిరునామా: ....

....

[దయయుంచి చిరునామా విడివిడిగా, విశదంగా వ్రాయండి.]

...డిస్ట్రిబ్యూటర్స్
సికిందరాబాదు

...ప్రచురణ, పరిశ్రమ, విక్రయ రంగంలో రాణి...
...వారే. వీరి ప్రధానకార్యస్థానం మచిలీపట్టణం.

...లకు బ్రాంచీలు ఉన్నాయి.

..., మద్రాసు - 1
...ష్ట్రపతిరోడ్డు, సికిందరాబాదు.]

తను చెయ్యబోయే వ్యవహారాలలో పెద్దపెద్ద లాభాలు ఎలా వచ్చేదీ రాయవచ్చు." 'రామ చంద్రం మీద ఆయన దృష్టి వుంది' అంటుంది సుభద్రమ్మ.

అందరికీ ఒక్కటే సమస్య. డబ్బు! డబ్బు !! డబ్బు !!!

ప్రపంచంలో డబ్బు సంబంధంలేని విలువలు చాలా ఉండొచ్చు. కాని అవి పొందటానికి డబ్బు అడ్డుపడుతూంటుంది. ఆడబ్బు అతిగా ఉన్నా అసలు లేకపోయినా ఇంతే జరుగుతూంటుంది. చెల్లెలు పెనిమిటి చనిపోతే బాధకంటె బెంగ ఎక్కువగా పట్టుకుంది మధుసూధనానికి.

సుభద్రమ్మ వచ్చి 'అన్నానికి లేవండి' అంది.

మధుసూధనం ఈ లోకంలో లేడు. ఆవిడ మాటలు అతను వినిపించుకో లేదు.

"మిమ్మల్నే."

"పిల్లలు తిన్నారా" అన్నాడు తెప్పరిలి.

"అందరూ తినేసారు. మనిద్దరం తినాలి. భోజనాలదగ్గర "ఈ పదిహేను రోజుల్నించీ పిల్లలు పుస్తకాలు ముట్టుకుంటే ఒట్టు. మన గొడవల్లో మనం ఉంటున్నాం." అంది సుభద్రమ్మ.

"ఇదిగో ఇవాళనించీ భోజనంచేసి ఓ గంట వాళ్ళని కూచోబెట్టుకుని చదివిస్తాను" అన్నాడు మధుసూధనం.

భోజనం చేసినతర్వాత నిద్రవస్తోందంటూ చాప పట్టుకుని బొంతలు వేసుకుని నడుం వాల్చబోతుంటే సుభద్రమ్మ వ్యంగ్యంగా నవ్వింది. మధుసూధనం గ్రహించి 'రేపట్నించీ చెబుతాను' అన్నాడు.

"మీరు మెలుకువగా కూచున్నా చిన్న పిల్లలు వాళ్ళు కూచో వద్దూ."

సుభద్రమ్మ భర్త కింద పడుకోవటం చూసి "అదేమిటండీ. మంచం వాల్చుకుని పడుకో బోయూరా?" అంది.

"ఏమీ లేదు. ఊరికేనే. ఆ మంచం బాగు లేదు."

"అసలు కారణం అదికాదు. మీ ఉద్దేశం నాకు తెలుసు."

"అవును. రాత్రి మంచంమీద పడుకుంటె అక్కడ పూరిగుడిశలో చాపలమీద పాత చీరలు పరుచుకుని వాళ్లు పడుకుని వుంటారనే తలపు వచ్చింది. నిద్రపట్టలేదు" అన్నాడు.

రాత్రి పన్నెండు గంటలు కొట్టటం ఆ భార్యాభర్తలిద్దరూ విన్నారు. "మీకు నిద్రరావటంలేదూ ?" అంది సుభద్రమ్మ.

"లేదు. ఏదైనా మంచికథ ఒకటి చెప్పు" అన్నాడు మధుసూధనం. పక్కసందులో వీధి దీపం వెలుతురు కిటికీలోంచి మీద పడుతోంది.

సుభద్రమ్మ సిగ్గుపడి "మీరు చెప్పనక్కర్లేదు. కథ చెప్పే పరిస్థితుల్లో మీరే ఉన్నారు. మీరే చెప్పండి" అంది.

ఒకనాటి రాత్రి జరిగిన సంఘటన ఇద్దరి మనో నేత్రాలముందూ మెదిలింది.

ఆ తర్వాత కొద్దిగా నిద్రపట్టిందో లేదో వీధి తలుపు దబా దబా బాదుతున్నట్టయి మధుసూధనం లేచి తలుపు తీసాడు.

ముసలయ్య ఆతృతగా "చిన్నమ్మగారు విగుసుకుపడిపోయారు బాబూ. పెద్దమ్మగారు మిమ్మల్ని పిలుచుకు రమ్మన్నారు" అన్నాడు.

మధుసూధనం చొక్కా వేసుకుని ఆతృతగా బయలుదేరాడు.

అతను తిరిగి ఇంటికి వచ్చే సరికి రెండు గంట లయింది. సుభద్రమ్మ మెలుకువగానే కూచుని ఉంది. భర్త రాగానే "ఎలావుంది?" అని ఆతృతగా ప్రశ్నించింది.

"డాక్టరు ఇంజక్షను ఇచ్చాడు. స్పృహ వచ్చింది. ఒక్కతివీ ఉంటావని వచ్చేసాను"

"చూసారా! కష్టకాలం వస్తే వాళ్లే ఆదుకోవాలి. ఓకనిండా మింగబెట్టటానికి మనకి మనవాళ్ళు కావాలి. అవసరానికి ఆదుకునే వాళ్లు వాళ్ళవుతారు. ఆ ముసిలితాత మన్న కనికరం ఇరుగు పొరుగుకి లేదు." అంది సుభద్రమ్మ.

"కాదు మరి. ఈ అర్ధరాత్రి ఇంతదూరం గుండెలు గొట్టుకుంటూ వచ్చి చెప్పాడు కనక ఆ తర్వాత అంతా నేను చూసుకో గలిగాను. ఈ రూపాయి ఉంచుకోతాతా అంటే అతను పుచ్చుకో లేదు."

ఇలా ఆ మాటా ఈ మాటా అడుకుంటూనే మధుసూధనం నిద్రతేలిపోయి పొడి కళ్లుపడి మంచంమీదలేచి కూర్చుని "రేపు ఆఫీసుకు సెలవు పెట్టాల్సిందే" అను కున్నాడు.

"మీరు నిద్రపొండి. నేను పన్లు చూసుకొంటాను. ఎలాగూ మూడున్నర యిపోయింది" అంటూ సుభద్రమ్మ లేవబోతుంటే "ఇప్పట్నించీనా ?" అని ఆశ్చర్యంగా ప్రకటించి "పడుకోకపోతే వేడి చేస్తుంది. నేనయితే సెలవుపెట్టి పొగలల్లా విశ్రాంతి తీసుకుంటాను. నీకల్లా కుదరదు. నా మాట విని నిద్రపో" అన్నాడు.

"ఇక నిద్ర పట్టదులెండి. పాచి తేసుకొని

అంట్లు తోముకొనేసరికి తెల్లవారిపోతుంది. పన్లు తొందరగా పూర్తిచేసుకుని నిద్రపోతాను.

"ఆ పనిమనిషిని మాన్పించవద్దని శాస్త్రీ నోరూ మొత్తుకుని చెప్పాను. వినిపించుకోలేదు. ఇదంతా వళ్ళమాలిన శ్రమ. ఎందుకొచ్చినబాధ చెప్పు"

సుభద్రమ్మ "ఫర్వాలేదు. ఆ మాత్రం పని చేసుకోకపోతే ఎలా? మన పన్లు మనం చేసుకోవటంలో నామోషీ ఏముంది?" అంది.

"నామోషీ అని కాదు. ఒంట్లో నీరసం పట్టుకుంటే ఈ లాభం గూబల్లోకి వస్తుంది."

సుభద్రమ్మ దృఢమైన స్వరంతో "మీకా భయం అవసరం లేదులెండి. నా ఆరోగ్యం చాలామంచిది" అంది.

అపాయంత్రమే సుభద్రమ్మకి నూటరెండు డిగ్రీల జ్వరంవచ్చేసింది. ఆ సూచనలు ముందు కనిపించినా ఆమె లక్ష్యపెట్టలేదు. పనిపాటలు చేసుకుంటూనే తిరిగింది. సాయంత్రానికల్లా జ్వరం అంకపంకాలమీద వచ్చేసింది. మధుసూధనం ఇంటికివచ్చేసరికి చలి వణుకుతో దుప్పటీ ఎగతన్ని మూలుగుతూంది సుభద్రమ్మ.

ఒంటిమీద చెయ్యివేస్తే చెక్కలమంటలా పేలిపోతుంది.

సుభద్రమ్మ కళ్ళుతెరిచి ముఖం మీంచి దుప్పటీ వత్తిగించి 'వచ్చారా' అంది.

"జ్వరం వచ్చిందికదూ?"

ఆమె తలవూపింది.

"జావకాచి ఇవ్వనా?"

"ఏవీ వద్దు. అదేతగ్గిపోతుంది లెండి" అంది సుభద్రమ్మ.

అతనువెంటనే సందు మొగలో ఉన్న ధర్మాసుపత్రికివెళ్ళి డాక్టర్ని తీసుకువచ్చాడు. ఆయన పరీక్షచేసి ఫర్వాలేదని చీటిరాసిచ్చాడు.

"ఈమందులు మనఆస్పత్రిలో లేవాండి"

డాక్టరు కోపంవచ్చి "ఉంటే చీటీ ఎందుకురాస్తానండీ" అన్నాడు.

మధుసూధనం క్షమాపణ చెప్పుకుని డాక్టరుగార్ని వీధివరకూ సాగనంపి లోపలికి వచ్చి చొక్కా వేసుకోబోతుంటే "ఎందుకా మందులు కొనటం? ఇలాంటిజ్వరాలు ఏవీ చెయ్యవండీ. అదే తగ్గిపోతుంది" అంది సుభద్రమ్మ.

"నాకన్నీ తెలుసు. నువ్వూరుకో" అని మధుసూధనం తెలుసున్నాయన కోకొట్టాయన దగ్గర అప్పుచేసి ఆమందులు కొనుక్కొచ్చాడు.

మధుసూధనమే ఆపూటవాలుగు రొట్టెలు వండి పిల్లలకి అన్నాలు పెట్టి తనుతిని సుభద్రమ్మకి ఇంతజావకాచి ఇచ్చాడు. తర్వాత తీరిగ్గా వంటఇల్లంతా శుభ్రంచేసుకుని ఇవతల వచ్చేసరికి రాత్రంతా నిద్రలేదేమో లోపల భోగులు భోగులుమంటూ మంటపెసాగింది. కళ్ళు నిద్రబరువుతో మూగుకుపోసాగాయి.

కాసేపు నిద్రపోయి లేచింతర్వాత గాని అతను తేలికపడలేదు. లేచి ముఖంకడుక్కుని భార్యమంచం వారకూర్చుని ఆమెనుదుటి మీద చెయ్యివేసాడు. ఆమె గాఢనిద్రలో ఉంది. జ్వరం తగ్గుముఖం పట్టిందికాబోలు ఆమె ముఖమంతా చెమటబిందువులతో నిండిపోయింది. ఆ చెయ్యి అలాఉంచే అతను మనసులోఏవేవిటో జ్ఞాపకంచేసుకోసాగాడు. పెళ్ళిచూపులు, పెళ్ళితతంగం, సుభద్రమ్మ కాపరానికివచ్చిన మధురమైన రోజులూ— ఆ తారుణ్యపు తొలిజీవనమంతా మధుర మధురంగా తలపుకురాసాగాయి. ఈ వ్యక్తివచ్చి తనప్రేమని పంచుకోవటంతో తల్లికీ అతనికీ మధ్యవచ్చిన మనఃస్పర్థలుకూడా తలపుకి వచ్చాయి. పెళ్ళికాకముందు ఎలాఉండేవాడో పెళ్ళయింతర్వాత అలాఉండటం లేదని తల్లి ఆరోపణ. ఆరోజుల్లో ఈడులో ఉన్నవాళ్ళు అలాఉండటం, అతిసహజమైన విషయమని ఆమె ఎందుకు గ్రహించలేకపోయిందో ఆశ్చర్యంగానే ఉంటుంది. తల్లి ప్రేమలోకూడా అంతస్వార్థం ఉంటుందికాబోలు!

సుభద్రమ్మ కళ్ళు తెరిచింది...నీరసంగా మూలిగింది.

"ఎలా ఉంది?"

"కాస్త తగ్గినట్టుంది."

"ఏదైనా ఆహారం ఇమ్మన్నావా? రొట్టె తెచ్చాను."

"వద్దు. ఏవీ వద్దు."

మధుసూధనం ఆమె నుదుటిమీద చెమట తుడుస్తూ "ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడైనా మొగుడుండావాడు చెప్పినమాట విన్నా. లేకపోతే ఇలాంటి బాధలే వస్తూంటాయి" అన్నాడు నవ్వుతూనే.

ఆమె ముఖంచాటు చేసుకుంది.

"పైగా నా ఆరోగ్యం చాలా మంచిది" అని టప్పాలు కొట్టావు."

"అవును మంచిదే. కాదని ఎందుకంటాను?"

"ఇదేనా మంచి అంటే?"

"జ్వరం రావచ్చు. అంతమాత్రాన రోగిష్టి కింద లెక్క కడతారా."

"ఎందుకొచ్చిన వాదనగాని ఒక మంచి పనిమనిషిని కుదుర్చుకో."

"శ్రమ ఎక్కువయి వచ్చిందంటే నేను వసేమీ వప్పుకోను. పనివాళ్ళు మనుషులు కారూ? వాళ్ళు ఇన్ని ఇళ్ళల్లో చాకిరీ చెయ్యగా లేంది మనం మన ఒక్క ఇంట్లో చేసుకోలేం. అన్ని సూకతాలూ మనకే వచ్చాయి. మన పక్కింటావిడ ఎంతపని చేస్తుందో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. అయిదారుగురుపిల్లలు, గొడ్డూ గోదా, అన్నీ ఆమే చూసుకుంటుంది. ఆవిడ చాకిరీముందు మనకష్టం ఏపాటి? కాస్త కష్టపడితే ఒళ్ళు అలిసిపోతుం దనుకుంటాం. అందుకే ఇలాగ ఉంటాం."

"వాళ్ళకి మొదట్నించీ అలవాటు."

"నాకు మటుకు కాపరానికి రాకముందు అలవాటేగా. ఇటొచ్చి ఈ పది సంవత్సరాలలోనూ నాజూకు ఎక్కువయింది."

"ఏమైనా నాకు ఆ రోజులే బాగుంటాయి."

"ఎవరికయినా అంతేగా. 'గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్' అన్నారు" అని నవ్వేసి పక్కనవున్న ధర్మామీటరు తీసుకుంది.

పిల్లలు బయట వరండాలో ఆడుకుంటున్నారు.

24

ఏ లోకంకోసమయితే లక్ష్మమ్మగారు తన పిల్లల అభిప్రాయాలనీ, వారి ఆవేదననీ, వారి భవిష్యత్తుని ఒక పక్కకు నెట్టి కేవలం పదిమంది మెరమెచ్చుమాటలకోసం, ఏ అంతస్థులకోసం తహతహలాడిందో ఆ లోకం తమ కుటుంబంపట్ల చూపిన కర్కశత్వానికి, దయారహితమైన, అమానుషమైన ప్రవర్తనకి ఆమెలో ఆ లోకంపట్ల కొంత ఏవగింపూ విరక్తి కలగసాగాయి. ఇలాంటి సంఘటనలు ఆమె యిదివరలో అనేకం చూసింది. బాధితులపట్ల, ఇప్పుడు లోకం తమ విషయంలో ఎలాంటి కాఠిన్యత కనబర్చిందో, తనూ అలాంటి స్వభావాన్నే ఒకప్పుడు బయటపెట్టింది. కాని యిప్పుడు ఆ బాధ తన దాకా రావటంతో లక్ష్మమ్మగారి ఆలోచనలు మరొకదారి తొక్కక తప్పలేదు. ఆమెలో యిప్పుడు తనకి వ్యతిరేకమయిన దేన్నయినా తీవ్రంగా ప్రతిఘటించగలిగే శక్తి పూర్తిగా కోల్పోయిందనే చెప్పాలి. లక్ష్మణరావు ఆధ్వాన్యంలోనే ఆమె చాలావరకూ కృంగిపోయింది. ఏ లోకాన్నయితే ఆమె అత్యంత విశ్వాసంతో నమ్మిందో ఒక విపత్కర సమయంలో, సహకరించకపోగా ఉన్న కష్టానికి తోడు ఆ లోకం మరింత బాధలపాలు చేసింది. మెడ పట్టుకొని గెంటి ఊరు పొలిమేరల్లోకి పోయి బ్రతకమంది.

(ఇంకా వుంది)

చెల్లెలు

* వాసమూర్తి *

వీరభద్రం ఇంట్లోకి అడుగు పెట్టేసరికి పిల్లలు ఎదురు పరుగెత్తుకు వచ్చారు. "అత్తయ్య వస్తోందిటు, నాన్నా" అంటూ

"ఏ అత్తయ్య?" అన్నాడు వీరభద్రం తెలబోతూ.

"దుర్గత్తయ్య, నాన్నా, రేపు సాయంత్రం వస్తోందట" అంటూ వాళ్లలో వాళ్లు 'అత్తయ్య నాకు మిఠాయిలూ అవీ తెచ్చి పెడ్తుంది.' నాకు 'ఆడుకుంటుకు గుడ్డబొమ్మ తెస్తుంది,' నాకు 'కీ యివ్వగానే పరిగెత్తే రైలుబండి తెస్తుంది, బలే బలే' అనుకుంటూ గెంతులేస్తున్నారు పిల్లలు.

ఇంతలో తల్లి ఎదురు వచ్చింది. "దుర్గొస్తోందిటరా అబ్బాయి. రేపు పదిగంటల బండిలో వస్తున్నానని ఉత్తరం వ్రాసింది. అతనుకూడా వస్తున్నాట్ట. పంటి పిల్లాడికి మీనాన్న పేరే పెట్టారట" అంటూ చెప్పుకు పోసాగింది ఆవిడ చెమర్చిన కళ్లతో.

వీరభద్రం ఏమీ మాట్లాడలేదు. లోపలికి నడిచి చొక్కా ఖండువా చిలుక కొయ్యకు తగిలించి కాళ్లు కడుగుకుందుకు దొడ్లోకి నడిచాడు. భార్య మహాలక్ష్మి చెంబుతో నీళ్లందిస్తూ "చెల్లెలుగారు వస్తున్నారట, ఉత్తరం చూశారా" అంది

వీరభద్రం గట్టిగా 'ఊఁహుఁ' అని మాత్రం అని మొగం కాళ్లు చేతులూ కడుక్కొని తువ్వాలుతో తుడుచుకుంటూ లోపలికి వచ్చాడు. భార్య కాఫీ తెచ్చి ఇచ్చింది. కాఫీ తాగి మళ్లా చొక్కా తొడుక్కొని వసారాలోకి వచ్చాడు. తండ్రి 'ఒరే అబ్బాయి' అని కేకేశారు. వీరభద్రం దగ్గరకు వెళ్లాడు. "ఒరేయి, అయిందేదో అయింది. రేపు అమ్మాయొస్తే దానినేమీ అనకురా. మనమైనా దానిసుఖం కోసమే గదా ప్రయత్నించేది. మళ్లీ దాని మొగం చూడగలుగుతున్నాం, అదే చాలు," అంటూ ఉత్తరం తీసి "నువ్వే చదువు" అంటూ ఇయ్యబోయారు.

వీరభద్రం కనుబొమలు చిట్లించుకొని, "చదవక్కర్లేదు" అంటూ వీధిలోకి నడిచి పోయాడు. సాయంత్రం ఏడయ్యేటప్పటికి భోజనానికి తిరిగివచ్చాడు. పిల్లలప్పుడే భోజనాలు చేసేశారు. తల్లీ, తండ్రీకూడా ఫలహారాలు తీసుకుంటున్నారు. పిల్లలు అత్తయ్య [illegible], నాయనమ్మ దగ్గరా చేరి దుర్గత్తను గురించి ప్రశ్నలు అడుగుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు. "దుర్గత్తయ్య పాపాయిని నేనెత్తుకుంటాను" అంటోంది వీరభద్రం పెద్దకూతురు పూర్ణ. "కాదు నేనెత్తుకుంటాను" అంటున్నాడు పెద్దకుర్రాడు రాము. వీరభద్రం త్వరగా భోజనానికి వెళ్ళాడు. భోజనందగ్గర భార్య దుర్గ ప్రస్తావన తెచ్చింది. "ఈనాటికి అన్నగారు జ్ఞాపకంవచ్చారు కాబోలు. అదైనా తల్లీ తండ్రీ ఇక్కడఉన్నారు కాబట్టి. లేకపోతే అన్నగారి అవసరమేమిటి ఆవిడకి" అంటూ ఇంకా ఏదో మాట్లాడబోతూంటే వీరభద్రం గట్టిగా "హుఁ" అని కసిరాడు. మహాలక్ష్మి ఇంక మాట్లాడలేదు.

వీరభద్రం భోజనంచేసివచ్చి తన పడకగదిలో పాలుకుర్చీలో వాలి వారపత్రిక చదువుకుంటున్నాడు. మరికొంత సేపటికి భార్యవచ్చింది. పక్కా అవీ సర్ది భర్తదగ్గరకువచ్చి "ఇదుగో మీ నాన్నగారు మీ చెల్లెలి ఉత్తరం మీ కియ్యమన్నారు. తీసుకొని చదువుకోండి" అని ఉత్తరం అందీయబోయింది. "అక్కర్లేదు, అలా పడేయి" అన్నాడు వీరభద్రం విసురుగా. "ఉత్తరం చదివినంతలో ఏమి పోతుంది. మీ నాన్నగారు చెప్పారనైనా చూడండి" అని చేతిలో పెట్టింది. వీరభద్రం కార్డు ఒక్కసారి చూసి బల్లమీద పడేద్దామనుకున్నాడు కాని చదవకుండా ఉండలేకపోయాడు. కార్డులో ఎక్కువకూడా ఏమీలేదు. దుర్గ తండ్రిపేర వ్రాసింది. "శ్రీ నాన్నగారికి అనేక నమస్కారాలు. అక్కడ అంతా క్షేమమే అనుకుంటాను. ఇక్కడ అంతా క్షేమం. మిమ్మల్నీ, అమ్మనీ, అన్నయ్యనీ, వదిననీ పిల్లల్నీ చూడాలని ఎంతో బెంగగా ఉంది. మా చిట్టిబాబుని మీ కందరికీ చూపాలని ఉంది. వాడికి మీ పేరే పెట్టాను. అప్పుడే బోర్లా పడుతున్నాడు. మేము గురువారం పదిగంటలబండికి అక్కడికి వస్తున్నాం.





చెల్లెలు

అన్నయ్యాని స్టేషనుకి రమ్మనవలసింది. అమ్మకీ పిన్నయ్యకీ, వదినకీ నా నమస్కారాలు. ...ల్లలకి నా ఆశీర్వాదాలు. ఇట్లు మీకు మీ చెల్లి దుర్గ" అనిమాత్రం ఉంది. వీరభద్రం ఉత్తరం బల్లమీదికి విసిరేశాడు. ఏమీ విశేషం లేనట్లు వారపత్రికలో కథ చదువుదామనుకున్నాడు కాని మనస్సులో రెండేళ్ళనాటి క్రిందటి విషయం మెదులుతూ కలత పెడ్తోంది. మహాలక్ష్మి అంది : "మీ కెంతి తలవంపులు తెచ్చింది ! మీకెంత బాధ కలుగజేసింది. అదంతా ఏమీ లేనట్లు ఎంత అమాయకంగా రాసిందో చూశారా ఉత్తరం—" ఆమె ఇంకా మాట్లాడబోతూండగా వీరభద్రం తన ఆలోచనల్లో తాను సతమతమవుతూ ఆమె మాటలు వినడానికి ఓపికలేక గట్టిగా విసుక్కున్నాడు. లేచి వారపత్రిక బల్లమీద పడేసి, మంచంమీద వాల్చుపడ్డాడు. భార్య మంచంమీదికిచేరి కాళ్ళుపిసకడం మొదలు పెట్టింది.

వీరభద్రం మనస్సు ఆ రెండేళ్ళ నాటి సంఘటన చుట్టూనే తిరుగుతూ అహంకారం అభిమానం రెచ్చగొట్టుతోంది. రెండేళ్ళ క్రిందట దుర్గ కింకా పెళ్ళి కాలేదు. తండ్రి సంబంధాల కోసం తిరిగి తిరిగి ఏనుజతల చెప్పులు అరగ తీసుకున్నారు. ఒంట్లో అనారోగ్యం మూలంగా భారం తన ఒక్క కొడుకైన వీరభద్రంమీద వేశారు. వీరభద్రం తన బాధ్యత చక్కగా నిర్వర్తించి సుపుత్రుణ్ణనిపించుకోవాలనుకున్నాడు. మొదటి ప్రయత్నంలోనే ఒక ఇంజనీయరు సంబంధం దొరికింది. వాకబుచేయగా ఆ ఇంజనీయరు కుర్రవాడు తన బాల్యస్నేహితుడని తేలింది. ఇద్దరు స్నేహితులూ ఎంతో ఆనందంతో ఒకరి నొకరు కౌగలించుకున్నారు. బాల్యస్మృతు లెన్నో జ్ఞప్తికి తెచ్చుకున్నారు. అదను చూసుకొని తను వచ్చినపని తెలియజేశాడు వీరభద్రం. మిత్రుడు ఆనందంతో అంగీకరించి తల్లిని తీసుకొని పిల్లను చూడడానికి వచ్చాడు. దుర్గనుచూసి అన్ని విధాలా తృప్తి పడ్డారు వరుడూ తల్లీ. మిగతా విషయాలు మాట్లాడుకున్నారు. మిత్రుడవడం వల్లనూ పైగా పిల్ల అంగీకృతి కావడంవల్లను కట్నం ఐదు వేలకు మించి అడగలేదు. ఒక్కతే చెల్లెలు కాబట్టి, అవతల ఇంజనీయరు కాబట్టి ఆమాత్రం కట్నం ఎక్కువ అనిపించలేదు వీరభద్రానికి, తల్లిదండ్రులకీ. కొలది రోజుల్లో ముహూర్తం నిర్ణయించుకున్నారు. వీరభద్రం తన ఒక్కగా నొక్క చెల్లెలి పెళ్ళి చాలా బాగా జరపాలని ఉబలాటపడ సాగాడు. తన మిత్రుడే తన బావగారు-ఇంజ

నీయరు జీవితంలో ఎంతమంచి ప్రారంభం! ఎంత గొప్ప హోదాలోకి వెళ్తాడో ఊహించుకుంటూ, ఇంత మంచి సంబంధం కుదిర్చినందుకు తన ప్రయోజకత్వానికి తానే పొంగిపోసాగాడు. కాని వారం రోజులు గడిచాయో లేదో ఒకరోజున దుర్గ ఇంట్లోనుంచి మాయమైంది. ఎక్కడికో వెళ్లింది ఆలస్యమయింది కాబోలు ననుకున్నారు మొదట. ఎంతకీ రాకపోయేటప్పటికి కంగారు పడ్డారు. అంతటా వెతికారు. మర్నాడు మరో విషయం తెలిసింది. దుర్గ చదువుకున్న స్కూలులోనే ఒక పడుచు మాష్టరు కూడా అకస్మాత్తుగా మాయమయ్యాడని. ఒక పెద్ద మనిషి చివరికి ధృవపరచనే పరిచాడు. తాను వారిద్దరినీ రైలెక్కుతుండగా చూశానని. వీరభద్రం వంచిన తలఎత్తనే లేకపోయాడు. కన్నీళ్ళతో తనమిత్రుణ్ణి క్షమాభిక్ష కోరాడు. ఇంజనీయరు మిత్రుడు ఆశించని ఔదార్యం చూపాడు." మాజీ పొరబాటయింది. మాకు పిల్ల నచ్చిందా లేదా చూశాము కాని పిల్లకు నేను నచ్చానా లేదా అన్నది ఎవరుపట్టించుకోలేదు. నువ్వేమీ బాధపడకు. వీరభద్రం నువ్వు నాకు ఎప్పుడూ స్నేహితుడిగానే ఉంటావు అన్నాడు వీరభద్రం భుజం తట్టుతూ. వీరభద్రం మాత్రం అవమానంతో కుమిలిపోయాడు. మిత్రుడి ఔదార్యం తన చెల్లెలి పనిపట్ల మరింత ఘృణ పెంచింది. మరో మూడు నెలలకు కలకత్తానుంచి ఉత్తరం వచ్చింది. దుర్గదగ్గరనుంచే. తమను క్షమించమని. తాము రిజిష్టరు మారేజి చేసుకున్నామని, తనభర్త కలకత్తాలో ఒక కంపెనీలో గుమాస్తాగాపనిచేస్తున్నాడనీ, తాముసుఖంగా ఉన్నామనీ అందరి క్షేమసమాచారాలతో వెంటనే ఉత్తరం వ్రాయమనీ వ్రాసింది. జవాబు వ్రాయవీలులేదని శాసించాడు తండ్రిని వీరభద్రం. 'ఆమనిషి' ప్రస్తావన ఇంక ఎన్నడూ ఇంట్లో తేకూడదని గట్టిగా చెప్పాడు. అలాగే నడుచుకున్నారు ఇంట్లో వారంతా. కడుపులో ఏమి బెంగ వేధించినా పైకి ఏమీ అనలేదు తల్లిదండ్రులు. మళ్ళీ ఉత్తరంలేదు దుర్గనుంచి. ఈ రెండేళ్ళూ తనకు చెల్లెలున్నమాటే మరచిపోయాడు వీరభద్రం. మళ్ళీ ఈవేళ ఈఉత్తరం. రెండేళ్ల నాడు తాను పడ్డ అవమానం, క్షోభా తిరిగి ప్రజ్వరిల్లాయి. అదే తలచుకుంటూ ఆగ్రహంలో నిండిపోతున్నాడు. కాని ఆరెండేళ్లకుముందు తన చెల్లెలితో గడిపినరోజుల వైపుకు పోలేకపోతున్నాడు.

కాళ్లు పిసుకుతూ కొంతసేపటికి మహాలక్ష్మి అంది. 'ఎలాగూ రానే వస్తోంది. మన కెందుకు మర్యాదగానే చూడండి. నలుగురూ నాలుగుమాటలూ అంటారు. ఆనాడు ఆవిడ లేచిపోతే మనల్ని హేళన చేసిందీ వీళ్ళే. ఈనాడు ఆవిడకు మర్యాద చేయకపోతే మళ్ళీ ఆడిపోసుకునేది వీళ్ళే. మీరు మాట్లాడ మీరు ఏమీ తెలియనట్టే నటించండి."

"నీసలహా నాకక్కర్లేదు" అన్నాడు వీరభద్రం లోపలిఆగ్రహంతో ఉడికిపోతూ.

"నాసలహా మీ కెప్పుడూ అక్కర్లేదని తెలుసులెండి. కాని ఏంచేసినా మిమ్మల్ని ఎవరూ ఏమీ అనరు. నన్నే అంటారు. నేనే ఏదో చెప్పిపెట్టానని, నావల్లే మీరలా చేశారని" అంది భార్య.

మర్నాడు ప్రొద్దున్న తండ్రి కొడుకు ముందు మళ్ళీ కదిపాడు "ఏరా అబ్బాయి స్టేషను కెళ్తావురా?" అని అడిగారు.

'ఎందుకు?' అనేశాడు వీరభద్రం.

"ఎందుకేమిటిరా. చెల్లాయిని తీసుకురావడానికి. నిన్నే రమ్మని వ్రాసింది."

వీరభద్రం మాట్లాడలేదు.

"అబ్బాయి, గడిచిందేదో గడిచిపోయిందిరా. ఇంకా ఆ అభిమానాలు పెట్టుకుంటే ఎలాగురా. ఒక్కతేఅది. చెల్లెలయినా తమ్ముడైనా అదే. ఎంతఇదయినా పేగుసంబంధం ఎక్కడికిపోతుందిరా. కాస్త వెళ్ళిరారా" అన్నారు ఆయన.

"ఏమో చూస్తాను" అని కదిలిపోయాడు వీరభద్రం అక్కడినుంచి.

అతను వెళ్లడని తెలుసు కాబట్టి తండ్రి గౌరీనాథంగారే మనుమల్ని వెంటబెట్టుకొని స్టేషనుకు వెళ్లారు. నిజానికి వీరభద్రం కొంత దూరం పోయిన తరువాత స్టేషనువైపుకు నాలుగడుగులు వేశాడు కాని మళ్లీ ఆలోచన రాగా చటుక్కున ఆగిపోయి ఆఫీసుకు వెళ్లిపోయాడు.

రైలుఆగకుండానే కిటికీలోనుంచి కేకేసింది దుర్గ "నాన్నా, నాన్నా, ఇక్కడ, ఇక్కడ" అంటూ. గౌరీనాథంగారు పిల్లలూ అటు పరుగెత్తారు. దుర్గ ముందుదిగివచ్చింది చేతిలో చంటిపిల్లవాడితో "ఇదుగో చూడు నాన్నా, నీ మనుమడు. నీ పేరుపెట్టాము" అంటూ కొడుకుని తండ్రికి చూపించింది. కూతుర్ని మనుమడినిచూసి పొంగిపోయారు గౌరీనాథంగారు. "నాన్నా నువ్వేవచ్చావేం. అన్నయ్య ఏడీ, నీ ఒంట్లో బాగుంటోందా?" అని అడిగింది దుర్గ. "ఆ ఏమి బాగుండడమమ్మా. అలాగే కాలక్షేపం చేస్తున్నాను. అన్నయ్య ఆఫీసుకు తొందరగా వెళ్లవలసివచ్చిందట. అందువల్ల రాలేకపోయాడు" అన్నాడు గౌరీనాథంగారు.

ఇంతలో సామాను కూలీలచేత దింపించుకొని ఒక పడుచువాడు గౌరీనాథంగారి దగ్గరికి వచ్చి "నమస్కారమండీ మామగారు. అంతా కులాసాగా ఉన్నారా?" అన్నాడు. తన పేరు మోహనరావు అని కూడా చెప్పుకున్నాడు. గౌరీనాథంగారు మొదట్లో తెల్లబోయారు కాని తరువాత "అంతాకులాసాయే, నాయనా, పదండి త్వరగా ఇంటికిపోదాం" అని స్టేషనుబయటికి నడిచి ఇంటికి చేరారు.

బండి ఆగగానే దుర్గతల్లి పరుగెత్తుకువచ్చి

క్లాసులో ఉపాధ్యాయుడు శకుంతలా-దుష్యంతుల పాఠం ముగించి "బాబు శకుంతల ఎవర్రా?

బాబు : (తడుముకోకుండా) మా అన్నయ్యకు రోజా ఉత్తరాలు ఇచ్చిరమ్మనే శకుంతలే నాండి!

'మకరం', హైదరాబాదు

కూతురిని కౌగలించుకొని ఏడ్చింది. "ఎన్నాళ్లకు కనిపించావే తల్లీ' అంటూ. వదినగారు ఎదురకువచ్చి దుర్గను పలుకరించి పిల్లవాడికి తల్లికీ దిష్టితీసి లోపలకు తీసుకువెళ్లింది. లోపలకువెళ్లగానేదుర్గముందు పెట్టెతీసిఅన్న పిల్లలకు తాముతెచ్చిన బొమ్మలూ, బిస్కట్ల పొట్లాలూ ఇచ్చింది. వాళ్ల సంబరానికి అంతే లేకపోయింది. పెద్దవాళ్లందరూ కబుర్లలో మునిగిపోయారు. దుర్గ కలకత్తా విశేషాలెన్నో చెపుతోంది. వదినగారు కూడా వింటోంది. ఎవరూ వెనకటి సంఘటనగురించి పొరబాటునైనా మాట్లాడడంలేదు. మామూలుగా కూతురు అత్తవారింటినుంచి వచ్చినట్లే ఉంటున్నారు.

సాయంత్రంఅవుతోంది. దుర్గ వదినగారిని తన అన్నయ్యను గురించి అడుగుతోంది. "అన్నయ్య ఎప్పుడొస్తాడు. వదినా? ఇప్పుడు జీతం ఏమైనా పెరిగిందా? "అంటూ" ఎన్నో ప్రశ్నలు వేస్తోంది, వీధిగుమ్మం దగ్గరకు వెళ్లి చూస్తోంది.

సాయంత్రం ఐదు దాటింది. వీరభద్రం వచ్చాడు. తండ్రినిచూసి పిల్లలు ఎదరకుపరుగెత్తివచ్చారు. కాని వాళ్లకుముందే దుర్గ పరుగెత్తుకువచ్చింది—"కులాసాగా ఉన్నావా అన్నయ్యా" అంటూ నవ్వుతూ. వీరభద్రం ఒక్కసారి నిలబడిపోయి ఏమి మాట్లాడాలో తెలియక 'ఆ' అనిఊరుకున్నాడు. ఇంతలో పిల్లలు "నాన్నా అత్తయ్య మాకివన్నీ తెచ్చింది" అంటూ చూపిస్తూ గంతులు వేస్తున్నారు. వీరభద్రం మొగంమీద చిరునవ్వు లేకుండానే లోపలకు నడిచాడు. "కులాసాగా ఉన్నారా బావగారు" అంటూ మోహనరావు నమస్కారం పెట్టాడు. అతనిని చూసేసరికి వీరభద్రానికి మండుకు వచ్చింది. "ఈమనిషా తనబావగారు. చెల్లెలిని లేవతీసుకొని రిజిష్టరుమారేజి చేసుకున్నవాడు!" వీరభద్రం మొగం ముడుచుకొని లోపలకు వెళ్లిపోయాడు. అన్న సరదాగా పలకరించక పోవడంచూసి దుర్గ మనస్సు చివుక్కుమంది.

(61-వ పేజీ చూడండి)



వనితాలోకం

మాట సొగసు

ఆ మధ్య స్నేహితుడు ఒకరికి బదిలీ అయిందని మా ఇంటికి విందుకు పిల్చాము. వేళకు వచ్చారు. హాల్లో కూర్చుని అందరం ఏవో కబుర్లల్లో పడ్డాము. ఒక మూల బల్ల మీద రేడియో సన్నగా మోగుతోంది.

"ఇదేనా అండీ! మీరు ఈ మధ్య కొన్న రేడియో" అన్నారా స్నేహితుడు "అవునండీ! ఈ సంవత్సరం దీపావళినాడే మా ఇంటికి వచ్చింది" అన్నారు మావారెంతో సంతోషంగా. "ఇదేమిటండీ! ఈ తెల్లరంగు మీకెలా నచ్చిందీ?" అంటూ తన తొలి అభిప్రాయాన్ని వెలిబుచ్చాడాయన ముఖం చిట్లించుకుంటూ. "ఆఁ! తెలుపురంగు నాకెంతో నచ్చిందండీ! చూడటానికి దంతం లాగా అందంగా ఆకర్షణీయంగా ఉంది. అందుకనీ..." అని మావారన్నారు.

దాంతో ఆయనకు తృప్తి కలుగలేదు. "ఇంతకీ ఇంత చిన్న సైజు తీసుకున్నారేం? (కనీసం కొవడి పెట్టంతయినా ఉండాలని గావును ఆయన ఊహ!) అదిగాక ఇలా హాల్లో పెట్టటం ఏం బాగుండలేదు. దానికి ప్రత్యేకంగా ఒక గది! చుట్టూ సోఫా సెట్టు అదీ ఉంటే ఎంతో బాగుంటుంది. (అంటే ఆస్తి ఉన్నవాళ్ళే రేడియో కొనుక్కోవాలనేమో) అన్నాడాయన.

"ఒకచోట ఉండేవాళ్ళంగనుకనా! పెద్ద సైజు తీసుకొంటే మోసుకెళ్ళటం కష్టం కాదూ! ఎప్పుడూ ట్రాన్స్ఫర్లు వస్తాయో! అయినా సైజులో ఏముందండీ. అదీ గాక రేడియోలకే స్పెషల్ రూములు కావాలంటే ఈ పట్నాల్లో అద్దె కొంపల్లో ఉంటూ ఎలా!" అంటూ చిన్నగా నవ్వేశారు మావారు.

"ఏమో! నాకెంత మాత్రం నచ్చలేదు" తన అమూల్యమైన అభిప్రాయాన్ని ఆఖరిసారిగా ఎవరో అడిగినట్లు వెలిబుచ్చాడు ఆ మహానుభావుడు! మావారు ఎంతో చిన్నబుచ్చుకున్నారు.

అంత చదువూ సంస్కారమూ ఉండికూడ ఆయన అలా మాట్లాడటం నాకేం నచ్చలేదు. అలా మాట్లాడిన ఆయన పొందిన ఆనందం అర్థం కాలేదు కూడా! చాలా మంది ఇదే తరహాలో మాట్లాడుతారు. ఇష్టపడిముచ్చటగా కొనుక్కుంటే "బాగుంది" అని ఒక్క మాటంటే వాళ్ళ నోటిముత్యాలు రాలిపోతాయేమో! కాదు వాళ్ళ పరువు తక్కువయిపోతుందేమో?

మాటలతో ఎదుటివారి మనస్సు కించబరచటంలో తమ గొప్పంతా ప్రదర్శించుకుంటారు అలా మాట్లాడితే తమ తెలివంతా ప్రయోగిస్తున్నామనే వారి యోచనేమో! ఈ తత్వం స్త్రీ జాతిలోనే ఎక్కువగా ఉందని నా నమ్మకం ఇన్నాళ్ళు! కాని పురుషుల్లో కూడా ఉంటుందని ఆనాడు ఆ స్నేహితునివల్ల తేలింది. ఆమాటంటే తమ ఆఫీసులో జరిగేవి లక్ష ఏ కరువు పెట్టారు మావారు.


తమ కెంత డబ్బు ఉన్నా ఉద్యోగంలో హోదా ఉన్నా తోటి వ్యక్తిని సంతోషపెట్టలేకపోతే (మాటలతో) ఇక ఎన్ని ఉంటే ఎవరికి ఇలాంటివాళ్ళల్లో లెక్క. మా పక్కింటి సుశీలమ్మనే ముందు చెప్పాలి! ఓ పేరంటంలో అందరం కలుసుకున్నాము. ఒకావిడ ఒక పట్టుచీర కట్టుకు వచ్చింది. 'ఏమండీ! మీరెప్పుడూ ఈచీరే కట్తారేం?' ఇదీ కూర్చోగానే సుశీలవేసిన ప్రశ్న పాపం! ఆ ఉత్తమ ఇల్లాలికేం చెప్పాలో తెలీతే! తల వంచుకుని నవ్వి ఊరుకుంది. ఆవిడ పరిస్థితి తెలిసి కూడా తను అలా అడగటంలో ఉద్దేశ్యము తనకు ఓ పది చీరలున్నట్లు గొప్ప చెప్పుకోవడమా? ఆవిడను నలుగురిలో చిన్నబుచ్చాలన్న బుద్ధో అర్థం కాలేదు. ఇలాగే ఒకసారి నెక్లెసు పెట్టుకుంటే బంగారమేనా అంటూ పుటుక్కున అడిగేసింది. అవిడ కాస్త తెలివిగా "కనిపించటంలే!" అంటూ సుశీల తెలివి తక్కువకు పగలబడి నవ్వింది. అక్కడెంత లడాయి జరగబోతుందోయని భయపడ్డా కాని సుశీల నెమ్మదిగా జారుకుంది.

పెట్టు పోతలు లేకపోయినా కడుపునిండా మాట్లాడితే ఆనంద పడటం మానవస్వభావం. ఆదరంగా మాట్లాడేవారిని ఎప్పుడూ ఉత్సాహంగా నవ్వుతూ కలకల్లాడుతుండే వారిని ఎంతసేపు చూసినా తనివితీరదు.

మేము మద్రాసులో 'ఉండే రోజుల్లో ప్రక్కవాటాలో ఒక్కళ్ళుండేవాళ్ళు. ఇరుగూపొరుగూ మా స్నేహం గాఢంగా సాగింది కాని ఆవిడ మాటలతో ఈ బాణలు ప్రయోగిస్తూ ఉండేది. మనలో ఓర్పు ఉన్నంతవరకూ వాళ్ళమాటలు నవ్వుతూనే తీసేస్తాం! ఒకసారి ఉగాది పండక్కి మావారు మంచి చీర తెచ్చారు. పండగరోజు కట్టుకున్నా. "ఈ చీర ఎంతఖరీదయిం[illegible] అంటూ ధర అడిగింది ఆమె "[illegible]పాయ"లని చెప్పాను "అమ్మో! అంతధరే! ఈ మాదిరిదే నేను ఇరవైకే కొన్నా! అనవసరంగా ఎంత దండగ పెట్టేశారో, ఆ ధరకే మంచిజాకెట్టు కూడావచ్చేది. అయినా నాకేంనచ్చలేదంటూ మొదలుపెట్టింది. ఆ విషయాలన్నీ మొగవాళ్ళకు తెలీదూ? తనకెందుకూ? పోనీ ఒక్కసారి అని ఊరుకుందా పండగరోజంతా ఈ సాధింపే! చుట్టాలొస్తే వాళ్ళతోకూడా! మా ఖర్చంతా తనే బాధ్యతగా భరిస్తున్నట్లు! ఆడబడుచూ అత్తగారి సాధింపులు లేకపోయినా ఇలాంటివారి సాధింపులు తప్పవుగదా! ఈ గొడవతోనే మా స్నేహం చెడిపోయింది. ఎంతస్నేహం చనువూవున్నా హద్దుమీరి తమ నోటికొచ్చినట్లు మాట్లాడితే మొద్దులైపోతారు ఇవతలివాళ్ళ దృష్టిలో!

మంచిమనస్సుతో తీయగా మాట్లాడేవారు

భైరవభట్ల లీలాసీతారామ్



మన కెంతో ఆశ్చర్యమనిపిస్తారు. అలా అని గోముఖవ్యాఘ్రాల్ని నమ్మకూడదనుకుమండీ! అటువంటివాళ్ళ పొరుగు పగవాళ్ళకైనా వద్దు. కానీ ఒకవిషయంలో వాళ్ళనే మెచ్చుకోవాలి. ఇలాముఖాన కొట్టినట్లు మాట్లాడి మనస్సులు కష్టపెట్టరు, పరోక్షంలో హాని చేసినా!

అసలు ఈ తరగతికి చెందినవారికి "ముక్కు కోటుకు చెప్పదెబ్బ" అనే సామెతలా వెంటనే జవాబుచెప్తే వాళ్ల గర్వం కాస్త అణుగుతుంది. కాని అలా చెప్పవాళ్ళే అరుదు. సహజంగా మర్యాదపుపాల్పడే వాళ్లు ఎదటివాళ్ళ మర్యాదను గుర్తించే వాళ్లు ఇలా మొహాన నోటికొచ్చినట్లు మాట్లాడరు.

ఆదర్శాలు ఆశయాలు ఎన్నో ఉన్నా ఈ ఓర్వలేని తనమే మానవుల్లో గాఢంగా నాటుకుపోయింది. తనకంటె వివిధంగా నైనా అధికంగా కనుపిస్తేచాలు! ఏదోవిధంగా తక్కువ చెయ్యాలా అనే వారి ఆలోచన. లేకపోతే ఒకటే విమర్శలతోనైనా వారి మంచిని చెడుగా తోటివాళ్ళకైనా కనీసం వివరించి చెప్పేవరకూ వారికి నిద్రపట్టదు. ఇహ మా స్నేహితునిలాగ మొహాన అనలేక చాటుగా ఒకటే గుస గుసలు, విమర్శలూను.

మా పిన్ని ఆ మధ్య మోజుపడి ఒక నెక్లేసు కొనుక్కుంది. వాళ్ళ ఇంటావిడ దాన్ని చూసింది. "ఏదో బాగానే ఉందం"టూ ఇక్కడచెప్పి పక్కింటావిడతో "ఆవిడ కడేం బాగుంది! అసలు ఆ పన్నటి మెడకు నెక్లేసు చాలా అసహ్యంగా ఉంది. అసలు రాళ్ళతో కొనుక్కుంటే శుద్ధదండుగ. అయినా ఆ నెక్లేసు పెట్టుకుంటున్నదగ్గరనుంచీ ఆవిడకి ఎంత కులుకనుకున్నారూ!" అంటూ తన ఈర్ష్యనంతా వెలిబుచ్చే వరకూ తోచలేదు. ఇంతకూ తనకు లేదనేబాధ చేతనేమో! ఈ మాదిరివాళ్లే తమ వస్తువులమీద ఇతరులెవరైనా ఈ విధంగా మాట్లాడినట్లు వింటే. "ఆవిడమొహం! ఆవిడకేమైనా ఫాషను తెలిసి చచ్చింది గనకా" అంటూ వాళ్ళను దూషించి తమ ఆత్మకి తృప్తి చేకూర్చుకుంటూరు.

అంతవరకూ ఎందుకూ? చిన్నప్పటినుంచీ ఈ తత్వము అంకురిస్తుందేమో! "నీ బొమ్మ్మం బాగుండలే! నా బొమ్మచూడు రంగు రంగులుగా ఎలా ఉందో!" అంటూ కజ్జాల్లోకి దిగుతారు పిల్లలు. అది పట్టి అజ్ఞానం, అమాయకత్వం కాని కొంచెం పెద్దవాళ్ళయి విద్యార్థి దశలో తోటి విద్యార్థికి మంచి మార్కులు వస్తే సహించలేక "వాడు పట్టి పు[illegible] పురుగురా. ఎప్పుడు చూసినా చేత[illegible] పుస్తకమే. ఆ మాత్రం నేను చదివితే యూనివర్సిటీ ఫస్టురానూ" అంటూ ఒకటే విమర్శించటం. ఇంక పెద్దవాళ్ళయి పదిమందిలో పడ్డాక నిత్యజీవితంలో ఇలాటివెన్నో! తమతోటివారి స్థితిని సహించలేని వాళ్లు వాళ్ళ మొహాన అనో, చాటుగా అనో వాళ్ళ నెలాగైనా బాధపెట్టాలని, లేకపోతే నల్గురిలో అవమానపర్చి మర్యాదలేకుండా చెయ్యాలని మహాప్రయాస పడిపోతుంటూరు.

అసలు ఈర్ష్యా అసూయలు మానవులతో బుట్టువులేమో! మానవుల్లోని క్షమే వీటిని సులభంగా జయిస్తుంది. తోటి వారి మనసు నొవ్వకుండా మాట్లాడేవారి మాటల్లోని మాధుర్యము మందారమకరందాన్ని కూడా మించింది కదూ! ★

ఆడపిల్లలు: అడ్డంకులు

రత్నా మహీధర్


ఆడది తిరిగి చెడితే మొగాడు తిరక్క చెడ్డాట్ట అలాగుంది వరస. అయినా చదివితే విన్నావ్—వద్దురా మన యింటా వంటా లేవు ఆడదానికి పై చదువులంటే. ఇప్పుడేం చేస్తావో చెయ్యి. అది యేకు మేకై కూచుంది. ఇదేమో సెక్క్రటేట. వాడెవడో వాడు ఏదోట. ఒకటే తిరుగుడు. ఇవాళ పొద్దున్న వెళ్ళింది పిక్నికని. యింకా వత్తాలేదు. ఇలా అయితే నీ కూతురికిక పెళ్ళి అయినట్టే. అయినా యివేం బుద్ధులూ అంట. ఇదొక్కర్తేనా చదువుతూంట? ఆ శాంచారమ్మగారి కూతురు చదవటంలే? కాలేజి యిల్లుతప్పించి మరోచోటికి కెళ్ళదా పిల్ల. తంచనగా అయిదయేసరికి యింటికొస్తోంది. పుట్టు తెలివా పెట్టు తెలివా అని......" బామ్మగారి గంభీరోపన్యాసానికి నా రాక అంతరాయం కలిగించినట్టుంది. అమాంతం అందరి ఎటెన్షను నా వైపు డైవర్టయింది. "ఫిరా రా భేదీ!" నాన్నగారి ప్రశ్న అనేకంటే హైడ్రోజను బాంబు వేస్తే కలిగే శబ్దం అంటే సరిపోతుంది. "ఇంకా రాలేదా" అని అడగబోయి అలా అడిగితే కలిగే ఫలితాలు సగంమాటలోనే సినీరీలులా, టెలివిజనులో బొమ్మలలా నాబుర్రలో గల్లంతు చెయ్యగానే "వనజ స్నేహితులతో వస్తోంద"ని అబద్ధమాడదామని తట్టి "యింకా స్నేహితులతో వనక రాలేదు" అని కర్తా కర్మ క్రియా ఎలా వాడాలో తెలియని చిన్న పిల్లాడు రాసిన యింగ్లీషు వాక్యంలా అన్నాను.

నాన్నగారిలో రియాక్షను బయలేరే లోగా బామ్మగారి గంభీరోపన్యాసపు రెండవభాగం మొదలయింది. "వాడికేం తెలుసూ వెర్రి నాగన్న. ఏదో చెల్లెల్ని ఉద్ధరిద్దామని చూస్తున్నాడు. అది కొంప తీస్తున్నదని తెలీదాయె. ఒరే అబ్బాయే యిహనయినా నా మాట విని చదువుమానిపించేయ్. రేపు వేసవిలో వేణుగాడికి ముడిపెట్టేద్దాం..." "ఇంతలో" రాధ దాని స్నేహితులను గేటు దగ్గర అంపకం పెడుతున్న మాటలు విని రాబోయే మహాయుద్ధానికి నాంది పాడటం యిష్టంలేక మేడమీద నా గదిలో దూరాను.

ఇది ఒక్క మా చెల్లెలు విషయంలోనే కాదు. ఏ ఆంధ్రుల ఆడపిల్లయినా సరే రాత్రి ఆలస్యంగా యింటి కొచ్చిందా కలిగే ఫలితాలు అందరికీ తెలుసు. అసలు ఆడపిల్లలు (ఎవరో కొందరిళ్ళలో తప్పించి) యింట్లోంచి కదలాలంటే యింట్లో ఉండే పెద్దవాళ్ళందరి దగ్గర ముఖ్యంగా తల్లిదండ్రులదగ్గర ఒక దరఖాస్తు పెట్టుకోవాలి. అదివారి కండిషన్లను—చీకటిపడకుండా యింటికి తిరిగి రావటానికి, బాడీగార్డులను (అదే ఎవరినేనా తోడు) తీసుకొని వెళ్ళటానికి, వీలయినంతవరకు వాహనారూఢయై (నడిచివెళ్ళి, తోవలో కుర్రకారు కంటబడితే కష్టం, పరువు లోపం) వెళ్ళటానికి—వగైరా వగైరాలకు సరిపోతే ఆపిల్లకు గంటలేక రెండు గంటలు బయటకు వెళ్ళటానికి పర్మిషను శాంక్షనవుతుందన్నమాట.

ఇవన్నీ చదివి పాఠకులు—అయితే ఆడపిల్లల్ని వేళాపాళాలేకుండా తిరగమనీ, పెదవాళ్ళమాట పె[illegible]పెట్టమనీ నా అభిప్రాయమని నా మి[illegible]రుచుకుపడదామనుకుంటే పొరబడ్డారన్నమాటే.

ఇన్ని అడ్డంకులు, ఆంక్షలు ఆడపిల్లలకు పెట్టినవారు మొగపిల్లలు ఉదయం ఆరింటికి పోయి రాత్రి పన్నెండింటికి వచ్చినా ఏమీ అనరే అని నా బాధ. ఏమన్నా అంటే వాడికేం మొగమహారాజు అంటారు. ఈ మధ్య మా బంధువులింటికి వెళ్ళవలసొచ్చింది. నేను మా యిందిర (వరసకి అత్తయ్యకూతురు లెండి) సినిమాకి వెళదామనుకున్నాము. వాళ్ళమ్మ 'సాయంత్రం షోకి వెళ్ళకండి మధూ భోజనానికి యిబ్బంది. అయినా ఈ వూర్లో మగాళ్లతో ఆడపిల్ల సినిమా కెడితే తప్పుపడతారు గూడాను" అని చల్లగా సెలవిచ్చింది. ఆ పిల్ల యిందిర చిన్నదాంటే ఇంటరు చదువుతోంది. పోనీ మేమిద్దరమే వెళుతున్నామా అంటే అదీ లేదు. అంతా కలిసి అరడజను మంది





స్త్రీలూ–పురుషులూ

22–6–60 వారపత్రికలో 'వనితాలోకం'లో ఎ. నాగలక్ష్మిగారు వ్రాసిన 'స్త్రీలు–పురుషులు' వ్యాసం చాలా బాగుంది. నేడు సమాజములో జరుగుచున్న పరిస్థితులను చాలా చక్కగా వర్ణించారు. కట్నాలు ఇవ్వలేదని, పేచీ పెట్టుకున్న అల్లుండ్రు బుద్ధి తెచ్చుకొనేటట్లు వ్రాశారు. ఇది చదివిన స్త్రీలు–పురుషులు తమ తప్పులను సరిదిద్దుకోగలరనే ఆశించవచ్చును. నాగలక్ష్మిగారికి నా ధన్యవాదములు.

ఎ. కృష్ణవేణి, (కడప).

*　*　*

వనితావాణి తిరిగి మరల ప్రచురిస్తున్నందుకు చాలా సంతోషముగా ఉన్నది.

ఎ. నాగలక్ష్మిగారు వ్రాసిన "స్త్రీలు, పురుషులు" అనే వ్యాసము చాలా బాగుంది. వైవాహిక జీవితములోని స్త్రీ, పురుషుల నడవడికను వర్ణించి ఎవరి స్థాయిలు వారు వేరు వేరుగా నిండుగా చక్కగా ఎట్లుపోషించుకోవాలో వీరు వ్రాశారు. వీరికి పత్రికద్వారా అభినందనలు తెలియపరుస్తున్నాను.

కుమారి. ఎమ్. రాధాకృష్ణవేణి,
(తాపేశ్వరము).

గృహ పరిపాలనం

"జయంతి" గారు వ్రాసిన గృహపరిపాలనం చాల బాగాఉంది. ఆవిడ చెప్పినట్లు పట్నవాసాలలో ఇలాంటి సలహాలు పాటించడం బాగా ఉంటుంది. ఇలా అయిన, మనం కొంతవరకు మనఖర్చు తగ్గించవచ్చును. ఆవిడ చెప్పినట్లు కుట్టు నేర్చుకొనిన దానివల్ల చాల ఉపయోగం ఉంది. బొంబాయిలాంటి మహాపట్నంలో యింకా ఎంత కుట్టుకూలి అవుతుందో ఆలోచించండి. దీనివల్ల మొదటమాకు తెలియకపోయినా ఇప్పుడిప్పుడు కుట్టుకూలి ఎంత కలిసివస్తు ఉందో తెలుస్తూ ఉంది. నేను నా జాకెట్లుఅవి నేనే కుట్టుకుంటాను. అన్ని బట్టలు కూడా మేమే ఉతుక్కొని ఇస్త్రీ కూడా మేమే చేసుకొంటాము. దీనివల్ల మాకు చాల లాభంఉందని నా ఉద్దేశ్యము. జయంతి గారికి నా ధన్యవాదాలు.

"శ్యామల మాధవన్" (బొంబాయి).

*　*　*

సరళ సలహా

"పెళ్ళిచూపులు" అనే సరళగారి సలహా అంత సమంజసంకాదు. సలహాలివ్వడం చాలా తేలికే; గాని అది అనేక అవాంతరాలకు దారితీస్తుంది. ప్రతి కన్యకు పెళ్ళాడాలనే ఉత్సాహం వుంటుందే కాని...జీవితాంతం ఏకాకిగా ఉండాలని కోరదను కుంటా! మనోభావాలకు ఏకాంతం వధూవరులకు కల్పించిన...

కన్యలు పెళ్ళాడాలనే ఇచ్ఛతో పెళ్ళి కుమారుని ఇచ్చానుసారంగా ప్రవర్తించిన గాని పెళ్ళాడరేమో! అనే ప్రశ్నచే అతని కిష్టంగా ఆ సమయమందు ప్రవర్తించిన...

అచటినుండి వెళ్ళిన పెళ్ళికుమారుడు "ఈమె నాకే (పెళ్ళికాకమునుపే) లొంగినపుడు, ఇతరులకు లొంగకుండా వుంటుందా!". అన్న సమస్య ఎదుర్కొనలేని వారై ఆ పెళ్ళికి స్వస్తి వచనములు కలలోనైన పల్కరు.

అందుచే ఈ సలహాతో మాత్రం నే నేకీభవించను.

ఎం. విజయలక్ష్మి, (పెనుకొండ).

*　*　*

మర్యాద–మన్నన

1–6–60 పత్రికలో సి. కృష్ణకుమారిగారు వ్రాసిన మర్యాద–మన్నన చాలా బాగుంది. కృష్ణకుమారిగారికి నా ధన్యవాదములు. కృష్ణకుమారిగారు వ్రాసినదానిలో అసహజమేమియూ లేదు.

కొద్దిరోజుల క్రిందట మా బంధువుల యింటో ఒక శుభకార్యము జరిగినది. అది వారి మేనల్లుడి వివాహము. ఆ పెండ్లికి ఆ పెళ్ళికుమారుని అత్తగారు శ్రమపడి చేసినది కాని, ఆ పెండ్లి కుమారుని అమ్మగారు స్టైల్‌గా నా కెందుకన్నట్లు ప్రవర్తించినది. ఇంకను, ఈ విధమయిన మనుష్యులు వున్నారు. ఈ వ్యాసము చదివిన తరువాత ...లుసుకొనగలరని తలుస్తున్నాను.

...వజాల ఉత్తమకుమారి, (గుంటూరు).

*　*　*

డిజైను


ఇదేమిటండోయ్! 'వనితాలోకం' శీర్షికలో వ్యాసాలెక్కువై పోతున్నాయి. గాని ఒక్క కుట్టు అయినా ఉండటం లేదే! నా యందు, నావంటి మరికొందరి సోదరీమణుల యందు దయదల్చి ఇక అవి మొదలు పెట్టండేం! ఆ!......అన్నట్టు ఇంకొక సంగతి...నవ్వకండేం...! 'హెయిర్ స్టైల్స్' నేర్పరూ? మొన్న 15–6–60 పత్రికలో 'శ్రీదేవి' ఉత్కళ మహిళల ఆచారాలు గురించి వ్రాశారు. బాగుంది.

'కె. ఆర్. లక్ష్మి', (పర్లాకిమిడి).

★

మున్నాము. అందులో తప్పేమిటో నాకు బోధపడలేదు. ఆ మర్నాడు ఆవిడ కుమార రత్నం చెప్పకుండానే పక్కయింటివారమ్మాయితో సినిమాకెళ్ళి వస్తే నోరెత్తలేకపోయింది మావరస అత్తయ్య. అప్పుడు తెలిసింది నాకు ఆడపిల్ల చేసే తప్పు మొగాడుచేస్తే ఒప్పని. అందుకే మా రమణ "ఒరేయ్ తప్పు కూడా 'ఆడతప్పు మొగతప్పు అని ఉంటుంది ఏమనుకున్నావో" అంటాడు. అయితే అందరూ ఇలాగే ఉండరు. ఆమధ్య నాతోడి స్టూడెంట్ అనూరాధ యింటికి వెళ్ళాలిసి వచ్చింది. వెళ్ళి పిలవగానే ఆమె తండ్రివచ్చి "రాధ మేడమీద తనగదిలో ఉంది వెళ్ళండి" అని పంపించారు. తమ కుమార్తె మీద అంత నమ్మకంవున్న ఆ తండ్రి విశాలహృదయానికి మనస్సులోనే మొక్కాను. ఇలాంటివారు మనలో ఎంతమంది ఉన్నారు?

నేను రాధా స్నేహంగా ఉన్నామని తెలిసిన మూడోరోజునుంచి నా పెళ్లి ప్రయత్నాలు జోరుగా జరిగేయిమాయింట్లో. ఒక అమ్మాయి ఇంకో అమ్మాయితో ఎలా స్నేహం చేస్తుందో ఒకఅబ్బాయి మరొకఅబ్బాయితో ఎలా స్నేహం చేస్తాడో అలాగే ఒకఅమ్మాయి ఒబ్బాయి ఎందుకు స్నేహం చెయ్యకూడదూ? అక వేళ అలాఉన్నా అదేదో తప్పుగా భావించటం ఎప్పుడు పోతుందో నా ఊహాకందటం లేదు. ★



పాకశాల:

జున్నుతో పిండివంటలు

భువనేశ్వర్, కటక్ వైపున జున్నుకు 'ఛేనార్' అంటారు. ఛేనాతోను, నేతితోనే ఎక్కువ పిండివంటలన్నీ చేసుకుంటారు. నాకు తెలిసినవి మూడు పిండివంటలు చెప్తాను.

* * *

ఛేనార్ ముడికి

కావలసిన సామానులు: ¼ వీ. మైదాపిండి శుభ్రంగా జల్లించి పురుగు పుట్రా లేకుండా వుండాలి. 2 తు. యాలకపొడి. ¼ శే. పాలు విరిచిన జున్ను. ½ వీ. పంచదార. ½ వీ. డాల్డా (నెయ్యిలేనిపక్షంలో).

మైదాపిండిలో ఏలకపొడి వేసి నెయ్యివేసి గట్టిగా కలపాలి. జున్ను తీసుకుని, మైదాపిండిలో వేసి అప్పడాలపిండిమాదిరి మర్దనా చెయ్యాలి. చేతికి నెయ్యి రాసుకుంటూ పిండిని చిన్న గోళీకాయలంతవుండలు చేస్తూ నేతిలో దోరగా వేయించాలి. పంచదార అంతటిని ముదురుపాకం పట్టి నిప్పులమీద వెచ్చగా వుండేట్టు పెట్టుకుని నేతిలోనుంచి తీసిన ముడికీల్ని దాంట్లో వేస్తూ ఉండాలి. అన్ని ముడికీలు వేయించటం అయినతరువాత, వత్తుగా నెయ్యిరాసిన పళ్ళెంలో వేస్తే వేటికవి విడిపోతాయి. వారంరోజులు వరకూ పాడయిపోకుండా వుంటాయి.

* * *

ఛెన్నాతాడియా

తాడియా అంటే అప్పాలు అని అర్థం. శేరుపాలు విరిచిన జున్నుకు పాలగోకుడు మైదాపిండి కొద్దిగా కుంకంపువ్వు, జీడిపప్పులు కావాలి. మైదాపిండిలో జున్ను కుంకంపువ్వు వేసి కొద్ది కొద్ది నెయ్యి పోస్తూ బాగా మదాయించాలి. (నానడం) ఎంతసేపు పిండినానితే అంత విరిగిపోకుండా చక్కగా వస్తాయి.

అరిటి ఆకుకు నూనె రాసి నిమ్మకాయంత పిండిముద్దని తీసుకుని చేత్తో అప్పడం మాదిరిగా నాలుగు ప్రక్కలకు వత్తాలి. బాగా కాగిన నేతిలో ఎర్రగా వేయించాలి. మూడు అర్థశేరు నవటాకుల చక్కెర ఓమాదిరి ముదురుపాకం పట్టుకుని, ఒక్కొక్క తాడియాని పది నిమిషాలు పాకంలో అద్దిపెట్టాలి. ఇ ుడు మూడు రోజులకన్న ఎక్కువ ండవు.

ఛేనా జిలేబి

1 శేరు మినప్పప్పు, పావుశేరు జున్ను, ½ శే. పంచదార, 1/4 వీ. నెయ్యి.

మినప పప్పు నానబోసి పొట్టు ఏమీ లేకుండా తీసేసి మెత్తగా నురగలు వచ్చేట్టు రుబ్బుకోవాలి. ఏలకపొడి, పావుశేరు జున్ను వేసి బాగాకలిపి చిల్లుఉన్న కొబ్బరి చిప్పలోనుంచి నేతిలోవేసి వేయించాలి. పంచదార పాకంపట్టుకుని కుంకంపువ్వు వేసుకుని ఇవి పాకంలో నానవెయ్యాలి. పాకంలో ఎంతసేపు ఉంచితే అంత పీల్చుకుని చాలాబాగా ఉంటాయి.

ఈ పిండివంటల్ని సంక్రాంతికి ప్రయత్నించి చూస్తారా ఏమిటి?

—అద్దంకి శ్రీదేవి

పొడుపు కథ

(21-వ పేజీ తరువాయి)

"ఎవరో పాపం ఇతను వచ్చేవేళకు బండి కదిలిపోతుంటే మన క్యారేజిలో ఎక్కాడు. ఫలక్‌నుమా స్టేషన్లో దిగిపోతాడంట" అని కృష్ణమూర్తి చెప్పాడు.

"నెవర్ మైండ్! అది సరే కాని వాట్ టు డూనౌ? నాకేమి నిద్రరావటంలేదురా" అని విసుగ్గా తలపట్టుకొన్నాడు.

"బెర్తుపైన పడుకొని ఒక స్లీపింగు టాబ్లెట్ మింగి ఆసార్కతని తలచుకో. కమ్మటి కలలొస్తాయి. చక్కగా నిద్రపడుతుంది" అని మానసికరోగాలకు మందిచ్చే డాక్టరులా సలహా చెప్పాడు అంతవరకు మాట్లాడక కూర్చున్న హరనాథ్.

"పూరీకే నన్ను విసిగించక ఏదైనా కబుర్లు చెప్పండిరా బాబూ మీకు పుణ్యముంటుంది" దీనంగా ముఖం పెట్టాడు సత్యం.

"ఏమిట్రా ఎప్పుడు వెధవకబుర్లు నీవూను. అంతగా ఇష్టమైతే రేపటిదాకా మనసు పదుటపెట్టుకో. ఢిల్లీ వెళ్ళగనే పెళ్ళాం ప్రక్కన కూర్చొని తనివిదీరా కబుర్లు చెప్పవుందువుగాని" అని కృష్ణమూర్తి ఎగతాళి చేసాడు. తనేమో సెంట్ పర్సెంట్ బ్రహ్మచారైనట్టు.

"చెప్పొచ్చారులేరా బ్రదర్. వాదులాట ఎందుకుగాని ఏదైనా తమాషా కథో, పొడుపు కథో కనీసము సినిమా కథో సెకండ్ హేండ్‌దైనా సరే చెప్పండ్రా. మనసుకు కులాసాగా వుంటుంది" అని తాతయ్యను కథ చెప్పమని బ్రతిమాలాడే కుర్రాడిలా మొఖం పెట్టాడు సత్యం.

ఔనన్నట్టు తలవూపాడు హరనాథ్.

సంతోషంతో బర్తుపైనుంచి క్రిందికి దుమికేశాడు సత్యం. కృష్ణమూర్తి ఆశ్చర్యానికి అదిరిపడి సత్యం కాళ్లు తడిమిచూచాడు ఫస్టు ఎయిడ్ బాక్స్ అవసరమేమో అని.

కృష్ణమూర్తి నెత్తిపైన చేతితో కొట్టుతూ "ఈ పొడుపు కథలంటే నాకు ఇష్టమేరా! అందులోనూ ఈ తెలంగాణా ప్రాంతం వారున్నారు చూశారూ, బలేగా కథలేస్తారటలే"— అని కొన్ని పొడుపు కథలు వేయమన్నట్లు నారాయణ వంక చూశాడు చింతపులుసుగారు.

"అ ఏదో పూర్వం మా పెద్దోళ్లు మీరన్నట్లు కథలువేయడంలో మంచి దిట్టలే కాని ఈ కాలంలో వాటిని తలచే వాడెవడండి? అంతెందుకు మా వంశంవారు దీంట్లో మంచి దిట్టలని ప్రతీతి. కాని నాకు ఒక్కటి కూడ తెలీదంటే నమ్మండి.

"ఎందుకు కోస్తావోయ్. పులిపిల్లలకు మాంసం తినడం తెలీదంటే నమ్ముతారా ఎవరైనా! పూరీకే ఏంచెప్పొద్దులే నీకిష్టమైతే పందెం కూడ కట్టుకుందాము"

"ఆ డబ్బుకు గురించి కాదండి"

"ఐతే ఇంకేం. నీవేసిన కథను మేము విప్పినట్లయితే మాకొక్కక్కరికి నీవురూపా యియివ్వాలి. మేము ఓడిపోతే ఒక్కొక్కరు ఐదురూపాయి లిచ్చుకొంటాం. సరేనా" అన్నాడు.

"మాకు కూడా యిష్టమే అని తతిమ్మా ముగ్గురు క్యాప్టన్లు సత్యం ప్రతిపాదించిన చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"సరే మీ యిష్టం. పెద్దలు మీరు..." అయిష్టంగా వున్నట్లే జవాబిచ్చాడు నారాయణ.

"ఇప్పుడే 'షఖిర్ పురా' స్టేషను వచ్చేసిందే. ఇక రెండు స్టేషన్లే దాటాల్సింది. త్వరగానే చెప్పవోయ్" అన్నాడు హరనాథ్ లేకపోతే ఏదో కొంపమునిగి పోయేట్టు.

"ఏదో మీరు బ్రతిమాలుతుంటే చెప్తున్నా. నాకు ఒక్కటి మాత్రమే తెలుసునండి."

"త్వరగా చెప్పవోయ్. ఆలస్యం చేయక" అని గుడ్లురిమి చూసాడు హరనాథ్ మిలటరీ ఆఫీసరు స్వరూపంలో.

'సరేబాబూ' అంటూ చేతులు కట్టుకొని 23 అంగుళాలు పొడవు, 15 అంగుళముల వెడల్పుగలది. ఆకాశంలో విహరిస్తుంది. కాని పక్షి కాదు. సముద్రంలో ఈదుతుంది. కాని చేప కాదు. మనుష్యులను జంతువులను భక్షిస్తుంది. కాని సింహము కాదు. 2 అడుగుల తొండముంటుంది. ఏనుగుకాదు. ఏమిటో చెప్పుకోండి?" దీని భావమేమి తిరుమలేశ అన్నట్లు అందరివంక చూసి దర్జాగా జేబులోంచి చార్మినార్ సిగరెట్టుతీసి ముట్టించి గుప్పుగుప్పుమని పొగ వదిలాడు.

క్యాప్టను లందరు బుర్రలు గోక్కుంటున్నారు. హరనాథ వద్దనున్న సిగరెట్లన్ని అయిపోయాయి ఆలోచించటం పూర్తిగాక మునుపే. సత్యం అర్థంకాక అయోమయంగా చూస్తున్నాడు. పందానికి ఎందుకు ఒప్పుకున్నానా అని.

నీ డబ్బులు క్షౌరమయ్యేదికాక మా డబ్బులు కూడ క్షౌరం చేసేట్లుగావుందే త్వరగా చెప్పి ఏడు. లేకపోతే నిన్ను చట్నీ చేసేస్తానన్నట్లు చూసాడు కృష్ణమూర్తి చింతపులుసుగారిని.

ఈ పొడుపుకథకు మూలకారణంబైన సత్యం ముక్కుమూసుకొని జపం చేస్తున్నాడు. మెదడులో 'అంటే' మైనా ప్రవేశించి కథను విప్పే మార్గం చెప్తుందేమోనని. ఏమి మాట్లాడినా అందరూ కలసి చిత్తు చేస్తున్నారు వారి ముఖాలు పరిశీలిస్తే.

ఒకరి ముఖం ఒకరు చూసుకొంటున్నారు. కథ విప్పటం తెలీక తెలముఖం పెట్టారు అందరు. ఇరవై రూపాయలుతమవి కావని నిర్ధారణ చేసుకున్నారు. ఉప్పుగూడ స్టేషనువచ్చింది. బండి కదిలింది. గుండెల్లో రైలు పరిగెత్తినట్లయింది.

"హరనాథ్ కొంత ధైర్యం తెచ్చుకొని కనీసం నారాయణకుకూడ తెలుసునో తెలీదో. అతనికికూడ తెలియని పక్షంలో మనడబ్బులు మనకు దక్కుతవి అనుకొని "నువ్వు చెప్పవోయ్" అన్నాడు.

"అయితే బాబూ మీరు చెప్పలేనట్లేనా. అయితే నా పందెం ఇప్పిస్తారా. స్టేషనుకూడ సమీపిస్తోంది" అన్నాడు నారాయణ.

"సరే అని అందరుకలిసి ఇరవై రూపాయ లిచ్చారు. ఇక చెప్పవోయ్ అని అరచారు అందరూ ఏకకంఠంతో.

"నాకూ కొంత వ్యవధి ఇవ్వండిబాబూ. నేనూ ఆలోచించుకోవాలిగా" అనేసి రూపాయలు ప్రక్కజేబులో వేసుకొని ఆలోచిస్తున్నాడు. అంతలో బండి ఫలక్‌నుమా స్టేషన్లో వచ్చినిలచింది. స్టేషను వచ్చేసిందని గబగబా సంచితీసుకొని బండిదిగేసాడు. "కథవిప్పి మరీ వెళ్ళవోయ్ పందెం పైకం యిచ్చేసాముగా" అన్నారు అందరూ క్రోధంగా "కోప్పడకండిబాబూ! నిజానికి ఆకథ నాకుకూడా తెలీదు." అంతలో గార్డు విజిలు వూదాడు. "నేనుకూడ పందెం ఓడాను. ఇదో నావంతు అని నాలుగు రూపాయలు క్యారేజీలోకి విసిరివేసాడు. బండి కదలిపోయింది. క్యాప్టను లందరు నోరుతెరచి వడివడిగా నడిచిపోతున్న నారాయణవంక చూస్తూ శిలా ప్రతిమల్లా అయిపోయారు. ★

డాక్టరు: ఈ రోగికి హై టెంపరేచర్ గనుక త్రాగడానికి వేడినీళ్ళే ఇవ్వాలి సుమా!

కాంపౌండరు: చన్నీళ్లిచ్చినా హై టెంపరేచర్ గనుక అవే వేడెక్కుతాయి కదండీ.

తులసి భాస్కరరావు, కాకినాడ.

హరి వంశము

(19-వ పేజీ తరువాయి)

చిమ్ముతున్నాయి. ఆ విక్రీడితాన్ని దర్శించగల్గిన కాలనేమి అద్దా అని మెచ్చుకున్నాడు. ఇప్పుడు ఆ గోవృషములు ఉగ్రరూపంతో తక్కుంగల పసుపాలక ప్రాకారంమీద పడుతున్నాయి. కొందర్ని కొమ్ములతో గ్రుచ్చుతున్నాయి. కొందరిని నేలపై బెట్టి గొరిజలతో మట్టుతున్నాయి. కొందర్ని దౌడలతో నములుతున్నాయి. అక్కడి జనం చెల్లాచెదరై పారిపోతున్నారు. ఖట్వాంగవనంలో తానే ఆ యుద్ధం అంతా చేస్తున్నట్లు కాలనేమి పరవళ్లుగా చిందులు త్రొక్కాడు. అంతలో చిందులు ఆగాడు. ఇప్పుడు ఉగ్రమహోక్షు సప్తకంమీదకువస్తున్నది ఎవ్వరు? ఆమందహాస విభాసి తాస్యు డెవడు? అత డెవడో నీలవర్ణుడు! విస్తీర్ణ వక్షుడు! వృషభస్కంధుడు! ఆజానుబాహుడు! ఎవ్వరతడు! విష్ణువా! తారకామయంనాటి విష్ణువు రూపు కాలనేమి కళ్ల ముందు ఆడింది. అతనికి, ఇప్పుడు ఇతనికి భేదం కన్పించడంలేదు. ఇతడే నా నందుని ఇంటిలో పెరుగుతున్న కృష్ణుడు!! ఆఆవిష్కృత తీవ్రముష్టిని, ఆహాసోజ్వలాస్యుణ్ణి, తిలకించగా కాలనేమి ఒడలు జలదరించింది. కాళ్లు చేతులు కంపించాయి. హృదయం ద్రుత స్పందనంగా కొట్టుకుంది. ముఖం స్తంభించిపోయింది. నాలుక తడి ఆరింది. స్వేదం క్రమ్మింది. ఈ పసి కూనలను మళ్లీ ఈ విష్ణువు చంపివేస్తున్నాడే అన్న నిర్వేదం కల్గింది. ఇంతవరకు అడటున వనంలో క్రుమ్మరుతున్న వాడు ఒక్క గిల్లు పొద నీడను కూర్చుండిపోయినాడు. అప్పుడా అతనిని చూచి వనం పూవులుగా నవ్వుతున్నట్లు మెర్గొందిన సూర్యుని కిరణ ప్రసారంచేత తళతళ లాడింది. కంసుడైన కాలనేమి నిర్వేదాన్ని చూచి, ఆ నిర్వేదంలోంచి ఉద్భవిస్తున్న అసహ్యాకార కోపాన్ని చూచి తెల్లపోయింది. అంతలో కంసుడు "అయ్యో!" అనుకొని చేతులతో కళ్లు మూసుకున్నాడు. మళ్లీ కళ్లు తెరిచేవేళకు ఎవరో తన ప్రక్కగా నిలచిన అలికిడి విని త్రుళ్ళిపడ్డాడు.

"కాలనేమీ!"

"ఎవరు నువ్వు! నేను కాలనేమిని కాదు. కంసుణ్ణి."

"అవును! అవును! కంసుడవే. నేను నారదుణ్ణి."

ఆ కంఠధ్వని కంసుని చెవులకు తీతువ కూసినట్లు వుంది. అతడు త్రుళ్లిపడి లేచాడు. అతని బాలకమును చూచి నారదుడు గుబ్బ కోలుగా నవ్వినాడు. ఆ నవ్వులు గాలిలో కదలాడి కొంత వున్న రెల్లు పొదలను దూసుకొని పోతూ సప్తస్వరాలను మ్రోగించాయి. కంసుని చెవులలో బాణాలుగా పొడిచాయి. కన్నులు కూడులుగా కంసుడు నారదుణ్ణి తిలకించి "స్వామి! ఇట్లా వచ్చారు!" అన్నాడు.

"కాలనేమి! కొడుకకంసా! నేను మిథిలనుండి వస్తున్నాను."

కంసుని తల వాలిపోయింది. ముఖం పాలిపోయింది. వికృష్టనాసాపుటంగా, ఉద్వృత్తనయనంగా, పదష్టోష్ఠపుటంగా కంసుడు నారదుణ్ణి తిలకించాడు. కుటిల భృకుటియై, కించిదవాఙ్ముఖ దృష్టియై, తలఎత్తాడు. అప్పుడు అతని కండ్లలో బాష్పబిందువులు తోచాయో, ముఖముపై చేరిన స్వేదబిందువులు కనుకొలకులలోనికి చేరాయో ఎవ్వరూ చెప్పలేరు. అతణ్ణి చూడగా నారదునికి జాలి వేసింది.

"కాలనేమి! నీవు బిడ్డలు లేనివాడవై పోయినావు."

కంసుడు ఏమీ మాట్లాడలేదు.

"కృష్ణుడు నీ బిడ్డలలో ఆర్గురిని ముందు నీచేతనే చంపించాడు. ఇప్పుడు తానై ఏడ్గురను హతమార్చాడు."

కంసుడు మాట్లాడలేదు.

"నేను ఆయుద్ధం తిలకించాను. సర్వదేవతలు తిలకించారు. నీపుత్రులు వీరులు. భగవంతునికి వారు ఒక్కపట్టాన లొంగలేదు. వృషభరూపాలు దాల్చిన నీపుత్రులు పొదవి మీదకురాగా, ప్రభువు మెత్తని అరచేతితో మొరలుప్రేశాడు. వెనక్కు తగ్గగా, తరిమి కొమ్ములు పట్టుకొని త్రోశాడు. చెదిరిపోగా అవలీలగా ఒక్కొక్క వృషభాన్ని తోకపుచ్చుకొని త్రిప్పాడు. నీపని ఇట్లావున్నదా అని, అన్ని పశువులు ఒక్కసారి మీదకురాగా, నిలిచి విష్ణువు వాటికి పోరాటం ఇచ్చాడు. ఆపోరాటం ఘోరంగాసాగింది. అంతలో నీలాసుందరి స్వామిని చూచి మందహాసం చేసింది. ప్రభువు విరోధులను ప్రచండాలోకుడై తిలకించాడు. స్వామిభుజాలు, దిక్కరిహస్త దండాలతో సమానమైనవి. స్వామి పిడికిళ్లు, వజ్రపుగట్టితనాన్ని ఈసడించగల్గినవి. ఇక నీపుత్రులయిన మాయావృషభాలకు బ్రతుకు ఆశఅంటూ ఎక్కడ? పిడికిళ్ళపోట్లతో స్వామివారి అగలించివేశాడు."

కంసుడు అన్నాడు: దేవర్షి! ఇది చెప్పడానికేనా తమరు విచ్చేసింది?

నారదుడు మందహాసం చేశాడు. "కాదు, కంసా! కాదు" అన్నాడు. "కంసా! నీమనస్సులో అనుమానం ఒకటివుంది. ఆ అనుమానాన్ని నివారిద్దామని వచ్చాను. ఆ వచ్చినసమయం ఇట్టైంది. నీవుకినియతు. నీమనస్సుకు సుఖాన్ని తెచ్చే వృత్తాంతం విన్పిస్తాను."

కంసుడు మాట్లాడలేదు. కాని ఔత్సుక్యం చూపించాడు.

నారదుడు : కంసా ! కృష్ణుడు ఎవరో తెలుసునా !

కంసుడు : తెలుసునేవుంది. అతడు నాపాలి మృత్యువు.

నారదుడు : అదే! అదే! అసలు అతడు ఎవ్వరో తెలుసునా అనే అడుగుతున్నాను.

కంసుడు : దేవర్షీ ! తెలిస్తే ఈ మధన ఎందుకు ?

నారదుడు : అదే అదే! నేను చెప్పబోతున్నాను. కృష్ణుడు దేవకి అష్టమగర్భం. మరి దిగ్భ్రాంతి చెందకు. నీకు మనస్సులో ఈ విషయం తెలుసు. పైకితెలియలేదు. ఆ అనుమానంతో మధనపడుతున్నావు. అదే నేను ఇప్పుడు తీరుస్తున్నాను. కంసా ! కృష్ణుడు దేవకి అష్టమగర్భం. ఆ గర్భాన్ని దుర్భరంగా వధిద్దామని నివు ఆకాంక్షించావు. కాని ఆ ప్రయత్నం సాగిరాలేదు. వసుదేవుని ప్రయత్నంవల్ల విఫలం అయిపోయింది. నిజంచెప్పమంటావా ? అందులో వసుదేవుని తప్పుగూడా ఏమీలేదు. భగవంతునిఆజ్ఞ అట్లావుంది. ఆ ఆజ్ఞనుబట్టి వసుదేవుడు నందుని దారికనుతెచ్చి దేవకి యొక్క ప్రసూతిగృహంలో వుంచాడు. ఆ దారిక ఎవరని? అది నీకు తెలుసు. నీకు తెలియందివొక్కటే. అది కృష్ణుని అభిజాత్యం. అది చెబుతున్నాను. కృష్ణుడు వాసుదేవుడు.

కంసుడు ఏమీ మాట్లాడలేదు. సాలోచనుడైనాడు. నారదుడు అతనివంక జాలిగా చూస్తూ అంతర్హితుడై పోయినాడు. అంతర్హితుడైనంతలో కంసునికి మెలకువ వచ్చినట్లయింది. కంసుడు మధుకేశ్వరుడైనాడు. "మహామాత్ర! మహామాత్ర! రథాన్ని సజ్జీకరించు, కువలయాపీడం ఎక్కడ. రథానికి పూన్చు. మనం వెంటనే నగరం చేరుకోవాలి" అంటూ ఆజ్ఞలు పల్కాడు. మహామాత్రుడు అక్కడ ఎక్కడ వున్నాడు. కంసుడు బిగ్గరగా "మహామాత్ర! మహామాత్ర! నీవు ఎక్కడకు?" అంటూ ఖట్వాంగవనం ప్రతిధ్వనించగా తనసారథిని, తనమంత్రిని సంబోధించాడు. అంతలో తాను బోధిల్లి, రథాన్ని ఆపివుంచిన దిక్కై నడిచాడు. అప్పటికే రథం పూన్చబడివుంది. మధుకేశ్వరుడు, ఉల్లాసమో, ఉత్సాహమో, దుఃఖమో, భయమో, క్రోధమో, తెలియని ఒకానొకస్థితికి లోనై వికటచంక్రమణంగా రథాన్ని అధిరోహించాడు, కాలనేమి ఆలోచనలను పోలి రథం మథురలో ప్రవేశించింది. ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బాలలసంఘం సభ్యులకు

శుభవార్త!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక బాలల సంఘం సభ్యులలో పలువురు క్రిందటి ఏడాది పరీక్షలలో ఉత్తీర్ణులు అయి పై తరగతులలో చేరి ఉంటారు. వారందరికీ మా హృదయ పూర్వకమైన అభినందనలు అందజేస్తున్నాము.

బాలల సంఘం సభ్యుల ఆనందం మా ఆనందమే. మా యీ ఆనందం వ్యక్తపరచుతూ, బాలల సంఘం సభ్యుల ఇతోధికమైన అభివృద్ధిని కాంక్షిస్తూ వారిని తగువిధంగా ప్రోత్సహించాలని సంకల్పించాము.

ఇందుకొరకు బాలలసంఘం సభ్యులను రెండు వర్గాలుగా విభజించాము. రెండవ ఫారమ్ పూర్తిచేసి మూడవ ఫారమ్‌లో చేరినవారు మొదటి వర్గం వారు. అయిదవ ఫారమ్ పూర్తిచేసి ఆరవ ఫారమ్ (స్కూల్ ఫైనల్) లో ప్రవేశించినవారు రెండవ వర్గంవారు.

ఉభయ వర్గాల సభ్యులలోను ఆయా తరగతుల వార్షిక పరీక్షలలో వారు సంపాదించిన మార్కులనుబట్టి వారికి ఈ దిగువ పేర్కొన్న విధంగా బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించామని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

ఉభయ వర్గాలలోను మొదటి స్థానం ఆక్రమించే సభ్యులకు సంవత్సరం స్కూల్ ఫీజు, రెండవ స్థానం ఆక్రమించేవారికి మొదటి టెర్-ఫీజు, మూడవ స్థానం ఆక్రమించే వారికి సంవత్సరానికిపాఠ్య పుస్తకాలకు అయ్యే ఖర్చు ర ం రూపంగా ఇవ్వడానికి నిశ్చయించాము.

ఈ బహుమతులు పొందడానికి బాలల సంఘం సభ్యులకు ఉండవలసిన అర్హత, పాటించవలసిన షరతులు ఇవి :

(1) 1960 జూలై 15-వ తేదీనాటికి వారు బాలల సంఘం సభ్యులు అయి ఉండాలి.

(2) 1960 జూలై 15-వ తేదీలోగా ఆయా పరీక్షలలో తమకు వచ్చిన మార్కుల పట్టికలను ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకులకు చేరేటట్లు పంపవలసి ఉంటుంది. ఆ తేది తరువాత చేరే ఉత్తరాలను పరిశీలించడం జరుగదు.

(8) మార్కుల పట్టికలను ఆయా పాఠశాలల ప్రధానాధ్యాపకులు ధ్రువపరచడం అవశ్యకం.

(4) ఈ ఏడాది పై తరగతులలో చేరినట్లు ఆయా పాఠశాలల ప్రధానాధ్యాపకుల వద్దనుంచి సర్టిఫికెట్లు తీసుకొని రేఖలకు జతపరచి పంపడం కూడా అవశ్యకం.

బాలల సంఘం సభ్యులలో ఉభయ వర్గాలలో మొదటి మూడు స్థానాలు ఆక్రమించే వారి ఎన్నిక విషయంలో సంపాదకులదే తుదినిర్ణయం. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

బహుమతులు పొందిన బాలల సంఘం సభ్యులపేర్లను ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆగస్టు 8, 1960, సంచికలో ప్రచురించడం జరుగుతుంది.

బాలల సంఘం సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇంకా ఉన్నతి చెందగలరని ఆశిస్తున్నాము.

—సంపాదకుడు.

నలుగురు కొడుకులు

వి. సత్యనారాయణమూర్తి

పూర్వం రాజన్న అనే ముసలి వుండేవాడు. రాజన్నకు రాముడు, భీముడు, సోముడు, రంగడు అనే నలుగురుకొడుకులుండేవారు. రాజన్న ఒకరోజున తన కొడుకుల్ని దగ్గరకుపిల్చి "నాయనలారా! నాకు వార్ధక్యం సమీపించింది. కనుక మీరు నల్గురూ మీ కిష్టమయిన వృత్తులను నేర్చుకొని రండి" అని పంపాడు.

కుమారులు నల్గురూ కలిసి, బయల్దేరారు. అలా వారు వెళ్ళగా, నాల్గు మార్గాలు కల్సిన స్థలాన్ని చేరారు. అప్పుడు రాముడు "తమ్ములారా! మనం నల్గురం ఈ నాల్గు మార్గాలగుండా పోదాం. మళ్ళీ నాల్గేండ్లలో విద్యనభ్యసించి ఇక్కడ కల్సుకుందాం" అన్నాడు. మిగతావారు సరేనన్నారు.

పెద్దవాడయిన రాముడు తన దారివెంట పోయిపోయి ఒకదొంగను సమీపించాడు. ఆదొంగ నువ్వెక్కడికి వెళ్తున్నావు నాయనా! అని ఆప్యాయంగా అడిగాడు. రాముడు నాజీవితాన్ని గడపటానికి ఏదోఒక విద్యనభ్యసించటానికి వెళ్తున్నానని సమాధానమిచ్చాడు. అయితే నావెంటరా, నీకు చోరవిద్య చెప్తాను అన్నాడదొంగ. రాముడు మారు మాట్లాడకుండా అతనివెంట వెళ్లాడు. కొన్నాళ్ళకు రాముడికి ఆవిద్య బాగా అబ్బింది.

భీముడు తనదారివెంటపోతూ ఒకమనిషిని కల్సుకున్నాడు. 'ఎక్కడికి తమ్ముడూ! నీ ప్రయాణం' అని అడిగాడు ఆవ్యక్తి. 'భీముడు విద్యాభ్యాసానికి' అని సమాధానమిచ్చాడు. నావెంటవస్తే, నీకు ఆకాశంలో నక్షత్రాలు చూడటం నేర్పుతానన్నాడు అతడు. భీముడు సరే అన్నాడు. కొన్నాళ్లు భీముడావిద్యను చక్కగా నేర్చుకున్నాడు. అప్పుడతని గురువతనికొక అద్దంయిచ్చి, దీనిగుండా నీవు ఎక్కడవున్న ఏవస్తువునయినా చూడగల్గుతావన్నాడు. భీముడు తనగురువుకు నమస్కరించి సెలవుపుచ్చుకున్నాడు.

సోముడు తనదారినిపోతూ ఒక వేటగాణ్ణి చూశాడు. వేటగాడు సోముడుతో పరిచయం చేసుకొని, అతనికి విలువిద్య చక్కగా బోధించాడు. సోముడు అతనిదగ్గరనుండి ఒక విల్లు, బాణాలు తీసుకొని బయల్దేరాడు.



ఇక రంగడు, ఒక సాలెవాణ్ణి కల్సుకొని అతనిదగ్గరనుండి కుట్టటం, నేయటం బాగా నేర్చుకున్నాడు. రంగడు, ఆసాలివాడి దగ్గరనుండి, ఒకసూదిని తీసుకొని బయల్దేరాడు.

నాల్గేళ్ళు పూర్తి అయ్యాయి. నల్గురు కొడుకులు, తామనుకొన్న స్థలాన్ని చేరారు. తరువాత అందరూ కల్సి యింటికి బయల్దేరారు. ఇంటికి రాగానే రాజన్న 'నాయనలారా! మీరేమివిద్యలు నేర్చారు' అని ప్రశ్నించాడు. రాముడు 'నేను చోరవిద్య నభ్యసించా'నన్నాడు. భీముడు నేను దూరదృష్టిని పొందానన్నాడు సోముడు నేను విలువిద్య నభ్యసించానన్నాడు. రంగడు నేను కుట్టటం బాగా నేర్చానన్నాడు.

రాజన్న 'మిమ్మల్ని నేను పరీక్ష చెయ్యాలి' అని వారిని ఒకమర్రిచెట్టు దగ్గరికి తీసుకెళ్ళాడు. ఆయన తన రెండవ పుత్రుడయిన భీముణ్ణి 'నువ్వు ఈ చెట్టుమీద ఎన్ని పక్షి గుడ్లు వున్నాయో చెప్పు' మన్నాడు. భీముడు తన అద్దం సహాయంతో, అయిదు ఉన్నాయన్నాడు. రాజన్న రాముణ్ణిపిల్చి నువ్వు ఆపక్షికి తెలియకుండ దాని పొట్టకిందఉన్న గుడ్లు అయిదింటిని తీసుకురావాలన్నాడు. రాముడు సరేఅని చెట్టెక్కి పక్షికి తెలియకుండ, దాని గుడ్లు తీసుకొచ్చాడు. అప్పుడు రాజన్న ఒకబల్ల నాలు అంచులందు నాల్గుగుడ్లుఉంచి, మధ్యనొకటి వుంచాడు. తరువాత ఆయన సోముణ్ణి పిల్చి 'నువ్వు ఒకే దెబ్బతో, ఐదింటినీ ఛేదించాలి' అన్నాడు. సోముడలాగే చేశాడు. గుడ్లన్నీ రెండేసి సమభాగాలుగా

పంపిన్నదబద్దాయి. తగాదాగ రాజున్న
రంగణ్ణపిల్చి 'నువ్వు అపహరించబడ్డ
గుర్రని తెచ్చావి' అన్నాడు. రంగడతి
నేర్పుతో ఆ గుర్రన్ని యథా ప్రకా
రంగా ఉండేటట్లు చేస్తాడు. అప్పుడు
ఆయన రాముడితో మళ్ళీ మళ్ళీ
ఆ గుర్రను ఆ నమీ తెలియకుండా
దానిపొట్టలోకి పెట్టుకున్నాడు.
రాముడు అలాగే చేశాడు. రాజున్న
కంతో మంగా 'మీరు మంచి ప్రతిభా
వంతుల్లారు' అని అనుకున్నాడు.

ఇలా ఉండగా ఆ దేశపు మహా
రాజుగారికి ... అనుమానించ
కలిగింది. ...
... ...
చాలించుకోవాడు అదా.

ఇకే ... మాయమైన యువరాణి రాకుమారి, వను తంలో, ఒక రాక్ష
సల్లుడు రాముకులా అయ్యేగారు. మునిచేత ఒకద్వీపంలో బంధించబడి
ఉన్నదని గన అర్థంలో చూశాడు.

(తరి-గ సంచిక చూడండి)





కర్ర జిజ్ఞాస

మాదిరెడ్డి
విజయమోహన్ రావు

అనగనగా ఒక రాజ్యమును ఒక రాజు పాలించుచుండెడివాడు. ఆ రాజుకు కొంచెము కూడా చదువు రాదు. ఆ రాజు దగ్గర వెంకటశాస్త్రి అను ఒక ఆస్థానకవి వుండేవాడు. ఈ శాస్త్రికి అసలు చదువే రాదు. ఆ 'శాస్త్రి' అనే పదం ఆయనకు పుట్టుకతో వచ్చింది గాని చదువు వలన రాదు. ఆ రాజసభకు ఏ పండితుడు వచ్చినా ఏదో మాయోపాయములు పన్ని వానిని వెళ్ళగొట్టుట వెంకటశాస్త్రికి మామూలై పోయింది. కనుక మూర్ఖుడగు ఆ రాజు, వెంకటశాస్త్రి విద్యావిహీనుడని తెలియక ఇతడేమో గొప్ప పండితుడని అనుకొనుచుండెడివాడు.

ఇట్లా ఉండగా ఆ ఊరిలో ఒక గొప్ప పండితుడుండేవాడు. అతడు చాలా ధీరవాడు. అయిన వేదములు, వేదాంత శాస్త్రములు, తర్క శాస్త్రములు మొదలగునవన్నియు తెలుసుకొని యుండెను. అతనికి ఈ చదువురాని రాజు సంగతి తెలియక సంపాదన నిమిత్తము ఆ రాజువద్దకు వచ్చెను. ఆ పండితుడు సభకువచ్చి రాజుతో తను వచ్చిన పని చెప్పగా వాదము చేయుటకు వెంకటశాస్త్రిని పిలిపించెను. పండితుడు వెంకటశాస్త్రిని చూచి, "అయ్యా! మనము......ఏ శాస్త్రముతో వాదము చేయుదము?" అని అడిగెను. అందుకు వెంకటశాస్త్రి, "నాకు అన్ని శాస్త్రములు సమానముగా వచ్చును. ఏదైనా

నకే" అని బదులు చెప్పెను. అది విని పండితుడు, "నకే బ్రహ్మ మీమాంస శాస్త్రము వేదాంతము. మీరు పూర్వపక్షము చేయుదురా? సిద్ధాంతము చేయుదురా?" అని పలుకగా వెంకటశాస్త్రి ఆ మాటలను తన జన్మమధ్యలో ఎప్పుడూ వినియుండక పోవుట చేతను, ఆ మాటను పలుకుటకు నోరు తిరుగక పోవుట చేతనూ, "మీరది చేయుము, నేను ఇది చేయుదును" అని బదులు చెప్పెను.

అప్పుడు పండితుడు వాదము ప్రారంభింప దలచి, "అథాతో బ్రహ్మ జిజ్ఞాసా" యను బ్రహ్మ సూత్రములోని మొదటి సూత్రము చదివి దానిని తాను పూర్వపక్షము చేసి సిద్ధాంతము చేయమని వెంకట శాస్త్రిని అడిగెను. శాస్త్రి వెంటనే లేచి యాతనికంటె గొప్ప పండితుడు అనిపించుకొనవలెనని గొంతెత్తి సభాభవనము ప్రతిధ్వనించునట్లు "అథాతో కజ్జి జిజ్ఞాసా, చెంబు జిజ్ఞాసా, గోడ జిజ్ఞాసా, బల్ల జిజ్ఞాసా," అని గుక్క తిరగకుండా నూరు సూత్రములు చదివెను. దాని మాటలకు రాజుగారును, సభలోని వారును మహానందభరితులైరి. వచ్చిన పండితుడు ఇదంతయు చూచి తెల్లబోయి అతడు అట్లు అనుటకు కారణము తెలియక "కిం" అని అడిగెను. ('కిం' అనగా "ఏమి?" అని అర్థము) ఆ మాట విని శాస్త్రి తారాజువ్వ వలె లేచి, "కిం, కిం, ఖం, టం, ఠాం, ఢం." అని బిగ్గరగా అరచెను. సభ వారందరును శాస్త్రి పండితుని ఓడించి తాను గెలిచెను అనుకొని చప్పట్లు కొట్టిరి. అప్పుడు రాజుగారు తన ఆస్థాన పండితుని తెలివికి మెచ్చుకొని (శాస్త్రి తెలివికి) గొప్పగ పొగడి, వేయి కాసులు ఇప్పించి, సభకు వచ్చిన క్రొత్త పండితుని పిలిచి, "తెలివి మాలిన వాడా! ఇంకా ఇక్కడనే నిల్చున్నావా? ఏదో పెద్ద పందెములో గెలిచేవాడిలా వచ్చి ఓడిపోయినావు. ఇప్పటికైననూ మా శాస్త్రుల వారి పాండిత్యమును తెలుసుకొన్నావా? ఇకనైనా తెలివిగా ప్రవర్తించుకో, పో అవతలికి," అని పాపము ఆ పండితుని అవమానపరచెను.

అందుకు పండితుడు, తన దురదృష్టమునకు, రాజుగారి తెలివితక్కువ తనమునకు విచారించి, మరియు ఆస్థాన పండితుడు చేసిన మోసమునకు తిరిగి ఆతనికి ఎట్లాగయినా బుద్ధి చెప్పవలెననుకొని తిన్నగా వెంకటశాస్త్రి దగ్గరకు పోయి అతని కాళ్ళ మీద పడి సాష్టాంగ నమస్కారము చేసి, "మహాత్మా మీరు మహానుభావులు, మీ మహిమ ఎరుగక నేను అపరాధము చేసితిని. నన్ను క్షమింపుము." అని పలికి వాని కాలి వెంట్రుక నొకటి తన చేతితో ఊడదీసి, రాజు, రాజసభలోనున్న సభికులు చూచుచుండగా భక్తి శ్రద్ధలతో దానిని తన తలమీద పెట్టుకొనెను.

రాజు వాని భక్తి శ్రద్ధలకు ఆశ్చర్యపడి, "ఎందుకు నువ్వు, మా వెంకటశాస్త్రిగారి వెంట్రుకను తల మీద ధరించినావు?" అని అడిగెను. అప్పుడు పండితుడు, "అయ్యా! వీరి మహిమలు సామాన్యులకు తెలియవు. నాకు ఇప్పుడు తెలిసినవి. నేను అనేక దేశములు తిరుగుచుండు వాడను. కనుక నాకు భూత పిశాచములు, భేతాళములు, మొదలగు వాటి భయములు కలుగవచ్చును. ఈయన వెంట్రుక అట్టి భయములు కలుగకుండా రక్షకువలె నుండి నాకు కీడు రాకుండా కాపాడును. అందుచేత నేనట్లు ధరించితిని. ఇది ధరించు వారికి సకల శ్రేయములు కలుగును," అని రాజుతో అనెను.

ఆ మాటలు వినగానే రాజు

సులభ పద్ధతి

వి. పురుషోత్తం

పశ్చిమ భూమండలమున
అమెరికా ఖండమున్నది.
'సంయుక్త రాష్ట్రములు' అను
రాజ్యము అక్కడ నున్నది.

ఆ రాజ్యమున కొకప్పుడు
అబ్రహాం లింకను అను
అఖండ కీర్తి ధాముడు
అధ్యక్షత వహించాడు.

ఆయనకడ కొక దినమున
అరుగుదెంచినా రిరువురు
ఇరువురూ నొకే పదవికి
దరఖాస్తులందిచ్చారు.

వారలు సంపాదించిన
యోగ్యతా పత్రమ్ములను
ఒక్కొక్క దొక్కొక్క మోపును
తెచ్చా రాతని ముందర.

వాటిని లెక్క పెట్టుటకె
పట్టును చాలా కాలం
ఒక్కొక్కటి చదవాలంటె
పట్టుని కంతో కాలం.

అక్కడున్న త్రాసులోని
కెక్కించె రెండు కట్టలు
అది ఎవనిది తూగెనో
అతని కా పని నిచ్చెను.

కర్రజిజ్ఞాస

నాలుగువైపులా సేవకుల వంక చూచి, "ఓరేవ్ వెంకా, ఓరీ స్వామిగా ఊరకనే గుడ్లప్పగించి చూచుచున్నారేమిరా? మన యూళ్ళో ప్రజలకు యే అపాయము రాకుండా ఇంటికి ఒక్కొక్క వెంట్రుక పంచిపెట్టవచ్చును. కావున వెంకటశాస్త్రి గారి కాలిమీద, వంటిమీదా వున్న వెంట్రుకలన్నియూ పీకండిరా!" అని ఆజ్ఞాపించెను. వెంటనే కొందరు భటులు వెంకటశాస్త్రిగారి కాలిమీద వంటిమీద, తలపైనా ఉన్న వెంట్రుకలన్నియు, అతను "అయ్యో నొప్పి, నొప్పి, కుయ్యో, మొర్రో" అని ఎంత అరచినను, వినక రోమకూపములనుండి నెత్తురు కారుచున్ననూ లక్ష్యము చేయక వెంట్రుకలన్నియూ పీకివేయుచుండిరి. పందెము కొరకు వచ్చిన గొప్ప పండితుడు కూడా తన ఎత్తు పారినదని, మంచి మాటలతో రాజును, సభికులను మోసగించి వెంకటశాస్త్రికి తగిన శిక్ష వేసితిని అని మనసులో నవ్వుచుండెను.

వెంకటశాస్త్రి ఆ బాధ ఓర్చుకొనలేక ఒక్క దూకున ఆ గుంపులోనుండి దూకి కొత్త పండితుని దగ్గరకు వచ్చి సాష్టాంగ నమస్కారము చేసి, "బ్రాహ్మణుడా! నా పొగరుబోతు తనమునకు తగిన బుద్ధి చెప్పితివి. ఇంతవరకు నేను అనేకమంది పండితులను ఓడించితిని, కానీ నీవలె బుద్ధి చెప్పినవారు ఎవరునూ లేరు. నేనిక ఏ పండితుని జోలికి పోను" అని చెప్పెను. ఆ దెబ్బతో రాజు కూడా వానిమాటలు విని ఇన్నాళ్ళ

నుండి వెంకటశాస్త్రి చేసిన మోసము తెలుసుకొనెను. వానిని శిక్షించుటకు తను కూడా తెలివి తక్కువ పని చేసికొని అని తెలుసుకొనెను. కనుక వెంకటశాస్త్రిలను ఏమియూ అనలేక పోయెను. కానీ వెంకటశాస్త్రి రాజు వద్దకు వెళ్లి తను చేసిన మహాపరాధము మన్నింపుమని ప్రార్థించాడు. రాజుగారు పండితుని తెలివికి ఎంతో మెచ్చుకొని అనేక కానుకలు ఇచ్చి తన ఆస్థాన పండితునిగా చేర్చుకొనెను. నాటినుండి వీర పండితుడు గొప్ప పండితుడయినాడు. ★

నలుగురు కొడుకులు

(49-వ పేజీ తరువాయి)

ఉన్నట్లు తన సోదరులకు చెప్పాడు. వారంతా కలిసి ఒకపడవలో బయల్దేరారు.

నాలుగోజులు ప్రయాణం చేసి వారు భీముడు చెప్పిన ద్వీపాన్ని చేరారు. రాక్షసుడు రాకుమార్తెను మంచానికి బంధించి నిద్రపోతున్నాడు. రాముడు వాడికి తెలియకుండా ఆమెను ఓడెక్కించాడు. ఇంతలో పెద్ద కేకలు వేస్తూ రాక్షసుడు ఓడమీదికి రాబోగాడు. సోముడు వేగంగా తనవిల్లు సంధించి బాణం వదిలాడు. అది వాడిగుండెల్లోంచి దూసుకుపోయింది. వాడు చచ్చాడు. కాని వాడు విసిరిన రాళ్ళ దెబ్బలవల్ల ఓడకొన్నిచోట్ల పగిలింది. చిన్నవాడైన రంగడు ఆ పగిలిన భాగాలను యథాప్రకారం ఉండేటట్లు కుట్టేశాడు. మళ్ళీ వారంతా రాజ్యానికి బయల్దేరారు.

రాజు పరమానంద భరితుడై వారికి అంతులేని బంగారాన్ని బహూకరించాడు. రాజన్న నల్గురు కొడుకులతో హాయిగా జీవించాడు. ★

రత్న పరీక్ష

(11-వ పేజీ తరువాయి)

వాడి తెలివితేటలకు నాలో నేను ప్రశంసించుకోకుండా ఉండలేకపోయాను! నిజంగా నా దగ్గిర రత్నమే ఉండి ఉంటే అప్రమత్తుడనై ఉన్నప్పుడు దొరికించుకొనే వాడు కదా అని.

"'ఊ! తీయి తలుపు' అని గర్జించాను. నాకు మెరుపులాగ ఒక ఆలోచన తోచింది. గాజు ముక్క అయినా మాత్రం వాడికెందుకు దక్కించాలి? ఎదురుగుండా ఉన్న కొలిమిలో పడేస్తే నేమి? అందులో వాడి కళ్ల ఎదురుగుండా ఈ పని చేస్తే మొహంమీద కొట్టినట్టుంటుంది! తలుపు తీసి రత్నాన్ని, అంటే గాజు ముక్కని, పట్టుకుని కొలిమి దగ్గిర నుంచున్నాను. ఇద్దరు లోపలికి వచ్చారు. అందులో ఒకడు మామూలుగా సూటువేసుకుని ఉన్నాడు. రెండవ మనిషి పోలీసు దుస్తులలో ఉన్నాడు. ఇది మామూలే, అని వెంటనే గ్రహించాను......"

గణపతిరావు గారు మాట్లాడటం ఆపి మావైపు చూశారు. "గొంతుక ఎండిపోయింది. కాఫీ కోసం కబురుచేస్తే..." అన్నారు. విధిలేక కబురు పంపించాను.

"ఆగండి!" అని అరిచాను. గంభీరమైన నా కంఠం విని అలాగే ఆగిపోయారు. 'ఒక్క అడుగు ముందుకు వేశారంటే ఇదుగో ఈ రత్నాన్ని ఈ నిప్పులో పడేస్తాను!' ముందు నుంచున్న అతను ఏమీతోచక నా వైపు చూస్తూ ఉండిపోయాడు. కాని పోలీసు వేషంలో ఉన్న మనిషిమాత్రం హుంకరించి, 'తారాసింగ్! చూస్తావేం, వాడిపని పట్టించక?' అన్నాడు. వాళ్ళెంగా సాధయపెట్టి తప్పించుకొనవచ్చేమోనని నేను చూస్తున్నాను. 'తారాసింగ్! ముందు నాకోసంగతి చెప్పు. ఇక్కడి నౌకర్ను ఏంచేశావ్?' అని అడిగాను. 'నాలుగు తన్ని మూలకట్టి పారేశాను,' అన్నాడు వగర్వంగా. ఆమాట పూర్తిచేశాడో లేదో అతని వెనుక నాకు నీళ్లతోడిన పనిమనిషి ఒక లావుకర్రతో పిల్లిలాగ నడుస్తూ ప్రత్యక్షమయ్యాడు. నేనేమీ చూడనట్లు వాళ్లతో 'మీరు తర్వాత ఏంచేసినా సరే ముందు ఇందులో పడేస్తాను నావైపుకి వచ్చారంటే!' అని రత్నాన్ని ఇంకా పొయ్యి గొట్టందగరకు దింపాను. అదే క్షణంలో వెనకనుంచి వాడిదరి తలపైనా కర్రతో బలంగా కొట్టాడు. గోపాల్- అతని పేరు చెప్పడం మర్చిపోయినట్లున్నాను. కాని హఠాత్తుగా నా కాలిపైన చురుక్కుమని చీమకుట్టింది. ఆ బాధకి నేను అనుకోకుండా రత్నాన్ని వదిలెయ్యటం, అది నిప్పులో పడిపోవటం, తారాసింగ్ అతని అనుచరుడు క్రిందకూలిపోవడం రెండూ జరిగాయి. గోపాల్ ఎందుకైనా మంచిదని వారిని మరోక దెబ్బకొట్టి కర్రను చేత్తో సిద్ధంగా పట్టుకుని నుంచున్నాడు. నన్ను కుట్టిన చీమను నలిపిపారేసి గోపాల్ దగ్గరకు వెళ్ళాను. 'ఇక్కడ పోలీసులకు కబురుచెయ్యాలి సార్!' అతను అంటూ ఉండగా నాకు రత్నం సంగతి జ్ఞాపకంవచ్చింది. నకిలీదే అయినా నాకు విచారం వేసింది. కాని తమాయించుకుని, గోపాల్‌కు సాయపడ్డాను.

పోలీసులు వచ్చేలోగా బాయిలర్ పొయ్యిని ఖాళీచేసి నిప్పును చల్లార్చాను— గాజుముక్కైనా దొరుకుతుందేమోనని. కాని బూడిదా, బొగ్గూ తప్ప దొరకలేదు!

"రా! కాఫీవచ్చిందా?" గణపతిరావు గారు కాఫీ అందుకున్నారు.

"ఏం, ఎందుకు కలిపించలా?" పట్టాభి ఆశ్చర్యంగా అడిగాడు. శర్మ గణపతిరావు గారి వైపు చూస్తూ, "అంటే, గణపతిరావు గారూ మీరు పొరపాటున నిజం రత్నాన్నే తీసుకు వచ్చారన్నమాట! రత్నం బొగ్గు పదార్థమే కాబట్టి కాలిపోయి ఉంటుంది!"

"అంతేనా?" అని అడిగాడు. ఆయన, "అంతే! అందుకే రత్న పరీక్ష చేస్తున్నాను... మళ్ళీ ఇటువంటి దేమీ జరుగకుండా..." అన్నారు. "మరి దీని జరిగిం దానుగారేమన్నారు?" శర్మకి సందేహం కలిగింది.

"ఆ...ఇదంతా జరిగినతర్వాత ఆయనకి నాస్తైన కొంచెం కోపంవచ్చింది. తప్పుగాని కొకపోయినా అంతడబ్బు పోగొట్టుకున్నానుకదా అని మాట్లాడకుండా ఊరుకున్నానులెండి! మళ్లీ ఆయన్ను కలుసుకోలేదు. పాపం పోయిన సంవత్సరమే చనిపోయారు..." గణపతిరావుగారు కాఫీ ముగించి చుట్ట వెలిగించుకున్నారు. ★

సినిమా

గిరీశం లెక్చర్లు నేతినేతి వాదం

డియర్ వెంకటేశం, హియర్ కమిస్సేశం.
డియర్ ... , ...

[illegible]



[illegible]

గిరీశం లెక్చర్లు

[illegible]

వార్తావరణం:

సావిత్రి విదేశయాత్ర

మురందు ముదుందు

సెట్‌లో సావిత్రి నటిస్తోంది. "ముందు ముందు బాగుంది" అంటోంది.

ఎవరికి?

"నాకేటండి [illegible] ఇంగ్లీషు పాట తీసేటప్పుడు [illegible] చివర దుస్తులమీద చిరునవ్వుగా [illegible] ఉంటారు" అన్నారు నాగేశ్వరరావు వచ్చి అక్కడి కుర్చీలో కూర్చుంటూ.

"మీకు [illegible] చిరునవ్వుగా ఉన్నారే, [illegible]" అన్నారెవరో అతిథి.

కూర్చోవడానికి అలా [illegible] నాగేశ్వరరావు చిరునవ్వుగా నవ్వి,

"మరేమండీ, [illegible]... [illegible] చూసిరండి... అప్పుడు మీ [illegible], కష్టం తీసేస్తాం, ఎంత బాగా [illegible]" అన్నారాయన ఉత్సాహంగా.

మందుకేమి [illegible] అంటోంది.

'మురందు' అంటోంది సావిత్రి [illegible] చిత్రం పాటను [illegible].

"ముందు?" మురందంటారు [illegible]" అన్నారు [illegible] చూస్తున్నారు.

"అంతే అంతే. ముందుకి మురుందంటారు ముందు ముందు బాగుంటుంది [illegible] మురుందు మురుందు పాడదు అని [illegible]" అన్నారొకాయన ఫలో [illegible].

"[illegible] మీరు మురుందు మురుందు మరించి మరించి [illegible] బాస్తున్నారు" అన్నారు నాగేశ్వరరావు నవ్వుతూ.

గురితప్పిన నమస్కారాలు

సావిత్రి కిలకిలనవ్వుతూ వచ్చి కూర్చుంది.

"మా కోసం [illegible] వచ్చారా!" అన్నారు నాగేశ్వరరావు.

"మీ కోసం కాదు. నా [illegible] కోసం [illegible] వచ్చింది. అక్కడినుంచే వస్తున్నాను. ఇక్కడ కోసం బాగుంటే వస్తా [illegible]" అంది సావిత్రి.

సావిత్రి ఎరటిరిర కట్టుకుని ఉన్నా [illegible] సుస్పష్టంగా [illegible] చేసుకుంది. [illegible] అందంగా ఉంది.

కూర్చుంటూనే ఎవరికో ప్రతినమస్కారం చేసి, [illegible] ఉన్నారని అంది.

"[illegible] అన్నారు

నాగేశ్వరరావు [illegible] దగ్గర [illegible] చూసింది.

సావిత్రి అటు [illegible] నమస్కారం చేసి, "మీరా... [illegible] [illegible] లేదు. అక్కడ [illegible] ఇటు వచ్చేసరికి—" అంది.

నమస్కారాల పరివర్తనం [illegible] అనుభవమే.

"మనం ఎవరికో [illegible] అయ్యన ఇటుచేసి [illegible] [illegible] అయిపోతుంది. ఎ [illegible] ఏం చేయాలో [illegible] [illegible] అంటారని వస్తుంది" అన్నారు నాగేశ్వరరావు.

"[illegible], నాకు [illegible] ఉంటే [illegible] [illegible]."

"[illegible] [illegible] కోసం కూడా [illegible]. [illegible] [illegible] తిరిగిపోతాయి" అన్నారెవరో.

నవ్వేనటులుగా, లోక వృత్తాన్ని [illegible] అర్థం చేసుకోలేకపోవడంలో తమకు తెలుసునన్న [illegible] నమస్కారానికి అది [illegible] అమాయిక ముద్దు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సావిత్రి నాగేశ్వరరావూ.



[illegible] 'అక్కచెల్లెళ్లు' చిత్రంలో [illegible], [illegible].

విదేశయాత్ర

"నాగేశ్వరరావుగారూ, రండి" అని [illegible] నవ్వుతూ [illegible] [illegible].

"[illegible]. [illegible] మురందు [illegible]" అంటూ నాగేశ్వరరావు [illegible] [illegible].

*   *   *

సావిత్రి కుర్చీపక్కన ఓ కుర్చీమీద అంద మైన ఫాను ఒకటి ఉంది.

"ఇది బాగుంది" అంది ఆమె [illegible] నవ్వి.

"చాలా చిన్నది. [illegible] చూసి [illegible] [illegible]" అన్నారొకరు.

"అందుకే ఇది [illegible] ఫాన్. చిన్న [illegible] నా [illegible]" అన్నారు నాగేశ్వరరావు.


"మీరు [illegible] ఫాన్లు. ఇంకా ఇదెందుకు!"

"అందుకే. ఈ ఫాను చేసుకుని [illegible] దర్శి కృతజ్ఞతాపూర్వకంగా తల్చుకుంటాను" అంది సావిత్రి తనుముకోకుండా.

"అన్నట్టు, 'ఆమ్రపాలి' [illegible] ఉన్నావానికి వెళుతున్నారుగదా. మీరు కూడా [illegible] [illegible] మీ ఫాన్లు [illegible] [illegible] అడుగుతున్నారు" అన్నారొకరు [illegible].

"[illegible] [illegible] ఇంకా [illegible] [illegible]. [illegible] ఎలాగున్నా [illegible] [illegible] - [illegible] [illegible] [illegible] [illegible]" అంది సావిత్రి.

ఓ [illegible] [illegible] [illegible]—



1959 లో ఉత్తములుగా మద్రాసు ఫిల్మ్ ఫాన్స్ సంఘం నిర్ణయించినవారు: ఉత్తమనటి—జమున; ఉత్తమ డైరెక్టరు—రామినీడు (మా ఇంటి మహాలక్ష్మి) ఉత్తమనటుడు—నాగేశ్వరరావు (ఇల్లరికం) మేనేజింగ్ డైరెక్టరు—జయదేవ్.

వాతావరణం

గాని, "నేను మూడూ మాకూ, నా కూడ నాటకం చేస్తే చక్కగా ఉన్నాను... అన్ని దేశాలూ, వాటిలో చూడదగ్గ అన్ని నగరాలూ విస్తారంగా తెల్సుకున్నా ఊరి చిత్రాలు. వారి ముఖ్యంగా శిల్పాలూ చూడాలని ఉంది" అంది సావిత్రి.

"జమునా నాగేశ్వరరావుగారు కూడా ఆ ప్రాంతాలలో టూర్ కి వెళ్తున్నారు. అయన హాలీవుడ్ కూడా వెళ్తారు."

"ఆయన్ని నేను ఎక్కడా కలిసి చెప్పలేదు."

"దిగాక నాలుగూ చూసివచ్చి, చిక్కి ముఖ్యంగా జర్మన్ లో మాకు కొంత మదరాసి అన్నారు నాగేశ్వరరావు సావిత్రి చేసి చూసి.

"మా టూర్లన్నీ ప్లాన్ చేసి ఉన్నాయి గాని ఈలోగా కేరళ టూర్ సంగతి మర్చిపోకండి" అన్నారు మధుసూదనరావు నవ్వుతూ.

అక్టోబరు ప్రాంతాలలో అన్నపూర్ణా బృందం ఈ కొత్త చిత్రానికి కేరళలో కొన్ని ఔట్ డోర్ దృశ్యాలు చిత్రిస్తారు. రైలు టిక్కెట్లు కొనడం మినహా, అందుకు మిగతా ఏర్పాట్లన్నీ ఇప్పుడే పూర్తిచేశారు నిర్మాత మధుసూదనరావుగారు. ★

ఉత్తమ చిత్రాలూ, కళాకారులూ

చలనచిత్రాభిమానుల సత్కారం

1959 లో ఉత్తమ దక్షిణ భారత చిత్రాలను, దర్శకులను, నటీనటులను ఎన్నిక చేసిన మద్రాసు చలనచిత్ర అభిమానుల సంఘం, మార్చి 18-న మద్రాసులోని వాణీ చలనచిత్ర మందిరంలో ఆయా కళాకారులకు బహుమతులిచ్చి సత్కరించింది.

మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ సభకు అధ్యక్షత వహించి బహుమతులు అందజేసి అభినందించారు.

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్రాలు మొత్తం 85 పోటీకి వచ్చాయి. ప్రాతినిధ్యం వహించే మంచివాటిలో నాలుగు వాటిని చూచి బహుమతులకు అర్హతలను నిర్ణయించారు. వివరాలు:

ఉత్తమ చిత్రాలు: మాయింటి మహాలక్ష్మి (తెలుగు), కల్యాణపరిసు (తమిళం), భాగప్పిరివినై (ప్రత్యేక ప్రశంస), మహిషాసుర మర్దని (కన్నడం), చతురంగం (మలయాళం).

ఉత్తమ కథారచయితలు: సదాశివ బ్రహ్మం (ఇల్లరికం), ఎం. ఎస్. సోలైమలై (భాగపిరివినై), (తమిళ కథారచయితకు మద్రాసు గవర్నరు, తెలుగు రచయితకు నటుడు శ్రీ. వి. నాగయ్య బహుమతులు ఇచ్చారు.)

ఉత్తమ దర్శకులు: సి. వి. శ్రీధర్ (కల్యాణపరిసు), బి. రామినీడు (మాయింటి మహాలక్ష్మి.)

(తెలుగు దర్శకుడికి నటుడు ఏ. నాగేశ్వరరావు, తమిళ దర్శకుడికి నటి రాజసులోచన బహుమతులు ఇచ్చారు.)

ఉత్తమ నటులు: ఏ. నాగేశ్వరరావు (ఇల్లరికం), శివాజీ గణేశన్ (భాగపిరివినై), రాజ్ కుమార్ (మహిషాసుర మర్దని), సత్యన్ (చతురంగం).

ఉత్తమ నటి: జమున (మాయింటి మహాలక్ష్మి), పద్మిని (తంగప్పదుమై), ఎస్. జానకి (మహిషాసురమర్దని) అంబిక (నాడోడిగ.)

సహాయనటుడు: గుమ్మడి వెంకటేశ్వరరావు (జయభేరి), టి. ఎస్. బాలయ్య (భాగప్పిరివినై.)

సహాయనటి: శాంతకుమారి (జయభేరి) విజయకుమారి (కల్యాణపరిసు.)

ఉత్తమ హాస్యనటుడు: రేలంగి వెంకట్రామయ్య (మాంగల్యబలం), కె. ఎ. తంగవేలు (మంజల్ మహిమై.)

ఉత్తమ సంగీతదర్శకుడు: ఎ. ఎం. రాజా (కల్యాణపరిసు.)

ఉత్తమ ఛాయాగ్రహణ దర్శకుడు: డబ్ల్యు. ఆర్. సుబ్బారావు (వీరపాండ్య కట్టబొమ్మన్.) ★

మీ సాహిత్య పరిచయం ఎంత?

(7 పేజీలో ప్రశ్నలకు సమాధానాలు)

(అ) నన్నయ.
(ఆ) శ్రీనాథుని జన్మస్థలము.
(ఇ) గోపీనాథ రామాయణము.
(ఈ) ఆంధ్ర మహాభారతము తిక్కన.
(ఉ) శ్రీనాథుడు.

2. (అ) పాండురంగ మాహాత్మ్యము.
(ఆ) మహాప్రస్థానం.
(ఇ) శ్రీమద్రామాయణ కల్పవృక్షము.
(ఈ) మనుచరిత్రము.
(ఉ) ఆంధ్ర మహాభాగవతం.

3. (అ) కందుకూరి రుద్రకవి—సుగ్రీవవిజయం.
(ఆ) శ్రీనాథుడు—పల్నాటి వీరచరిత్ర.
(ఇ) ఉన్నవ లక్ష్మీనారాయణ—తిక్కన.
(ఈ) రెంటాల వెంకట సుబ్బారావు— 'హిందూలా'.
(ఉ) కంకంటి పాపరాజు—ఉత్తర రామాయణము.
(ఊ) బహుజనపల్లి సీతారామాచార్యులు—శబ్దరత్నాకరం.
(ఋ) సురవరం ప్రతాపరెడ్డి—హిందువుల పండుగలు.
(ౠ) పిల్లలమర్రి పినవీరభద్రుడు—శృంగార శాకుంతలం.
(ఎ) కట్టమంచి రామలింగారెడ్డి—ముసలమ్మ మరణం.
(ఏ) విశ్వనాథ సత్యనారాయణ—ఋతుసంహారం.

4. (అ) నాటకాలు—అభిజ్ఞాన శాకుంతలం, మాళవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం. కావ్యాలు—రఘువంశం, మేఘసందేశం, కుమారసంభవం, ఋతుసంహారం.
(ఆ) శూద్రకుడు.
(ఇ) రవీంద్రనాథ్ టాగూర్.
(ఈ) మున్షీ ప్రేమ్‌చంద్.
(ఉ) కంబకవి.

5. (అ) 1. హెన్రీ ఫీల్డింగ్.
2. సర్ వాల్టర్ స్కాట్.
(ఆ) 1. వర్డ్స్‌వర్త్.
2. షేక్స్‌పియర్.
(ఇ) 1. అనటోల్ ఫ్రాన్స్.
2. ఫౌస్ట్.
3. డాక్టర్ జివాగో.
4. పుష్కిన్.
5. డాన్ క్విక్సోట్.
6. డాంటే.
7. మార్క్ ట్వెయిన్.
8. ఇబ్సెన్. ★

గాంధీ జీవితంపై చలన చిత్రం

మహాత్మా గాంధీ జీవితంపై చలనచిత్రం నిర్మించాలన్న సంకల్పం ఐదారుగురు ఐదారు సార్లు ప్రకటించారు; ప్రయత్నాలు కూడా చేశారు. కాని అనేక కారణాలవల్ల అవి కలిసిరాలేదు.

భారత ప్రభుత్వ ఫిలింస్ డివిజన్ మాత్రం గాంధీజీ ఛాయా చిత్రాలతో ఒక గొప్ప డాక్యుమెంటరీ తీసి విడుదల చేసింది.

ఇప్పుడు యంగ్ అనే అమెరికన్ చిత్ర నిర్మాత తిరిగి ఇందుకు ఉద్యమించారు. సమగ్రమైన 'జీవిత చిత్రం' తలపెట్టటం లేదని, ఆయన సాగించిన కృషిని సాధించిన ఫలితాలను ఒక అమెరికన్ పత్రికా రచయిత దృష్టితో దర్శించి చర్చించడమే తమ లక్ష్యమని నిర్మాత యంగ్ వివరించారు.

ఇందుకై, నవజీవన్ ట్రస్ట్ అనుమతిని, ప్రధాని నెహ్రూ వ్యక్తిగత ఆమోదాన్ని పొందినట్లు కూడా ఆయన తెలియజేశారు.

హిందీ చిత్రరంగంలో నాగిరెడ్డి

'విజయాధిపతి, భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు బి. నాగిరెడ్డి హిందీ చిత్ర నిర్మాణంలో ప్రవేశించ సంకల్పించారు.

ఇప్పుడు తెలుగు తమిళ భాషలలో భారీ జానపద చిత్రం నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయనీ, వీటితోపాటే, హిందీ చిత్రం కూడా తీయడానికి (అదే కథ అవి కాదు) ఏర్పాటు ఆరంభిస్తున్నామనీ, శ్రీ నాగిరెడ్డి వివరించారు. నటీనటుల పేర్లు ఇతరుల వివరాలు కొద్దిరోజులలోనే వెల్లడి అవుతాయి.

ఫిలిం ఫెడరేషన్‌లో అభిప్రాయ భేదాలను సర్ది, ఎక్సయిజ్ సుంకంపై కర్తవ్యం నిర్ణయించడానికై గత వారం బొంబాయిలో జరిగిన సందర్భంలో నాగిరెడ్డి నటుల నిర్ణయంపై సంప్రదింపులు కొంతవరకు జరిపారు. ★

★ న్యూఢిల్లీ లేఖ ★

(15 వ పేజీ తరువాయి)

కూడా నాయకురాలు. కామన్వెల్తులో చేరిన భారతదేశం. ఒకవిధంగా చెప్పాలంటే రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమానస్థాయిలోనే కామన్వెల్తు సభ్యదేశం అధ్యక్షులుగా కామన్వెల్తు అధ్యక్షురాలు అయిన ఎలిజబెత్ రాణికి స్వాగతమివ్వడం జరుగుతుంది. ఆమాటకు శ్రీ నెహ్రూ బ్రిటిష్‌రాణికికూడా ప్రధానియే.

లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ త్వరలోనే ఢిల్లీ వచ్చి, బ్రిటిష్ రాణి పర్యటన వివరాలు గురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

* * *

విదేశ పర్యటనలకువెళ్ళే మంత్రుల, అధికారుల సంఖ్య నానాటికి పెరిగిపోతూ ఉండడం గురించి ఇటీవల ప్రస్తావించడం జరిగినది. ప్రస్తుతం రెండు ప్రతినిధివర్గాలు రష్యాలో ఉన్నవి. నూనె ఇంధన వాయువు సంఘం పంపినదొకటి. దానికి శ్రీ కె. దయాళ్ నాయకులు. అణుశక్తి సంఘం పంపిన ప్రతినిధివర్గం రెండవది. నాయకులు శ్రీ పి. ఎన్. థాపర్.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం ప్రతినిధి వర్గం శ్రీ హయాత్ నాయకత్వాన యుగోస్లావియా అమెరికా దేశాలు దర్శించినది. శ్రీ హయాత్ యూరోపు తిరిగి వెళ్ళి పోలెండు దర్శించే ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. నూనెశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. కె. సహానీ ఇటీవల యూరోపు అమెరికా దర్శించి తిరిగి వచ్చారు. నూనెగొట్టాలు పనిచేసేవిధం పరిశీలించడానికి ఆయన తన సతీమణిని కూడా తీసుకొని వెళ్ళారు.

రైల్వేలకు ఋణాలు సేకరించే సందర్భంలో వాషింగ్టన్‌లో రాయబారాలు జరిపే నిమిత్తం రైల్వేబోర్డు అధ్యక్షుడు సర్దార్ కార్నయిల్ సింగ్ త్వరలో వెళ్ళనున్నారు. ఆయన ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియా దర్శించారు. శాస్త్రీయ పరిశోధన శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఎమ్. ఎస్. థాకర్ త్వరలో యూరోపు వెళ్ళనున్నారు. ఆయన ఇంగ్లండు స్కాండినేవియా కూడా దర్శిస్తారు. మరొక ప్రతినిధి వర్గం ఫ్రాన్సు వెళ్ళినది.

వ్యాపారస్తులు సరేసరి. ఎగుమతి పెంపొందించే మిషపై విదేశ యాత్రలకు వారికి అనుమతి లభిస్తూ ఉంటుంది. 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' విలేఖరి బ్రిటిష్‌వారి ఖర్చుమీద క్రిందటి ఏడాది ఆ దేశంలో ఉక్కు పరిశ్రమ దర్శించడానికి వెళ్ళినప్పుడు వందమంది వ్యాపారస్తులు భార్యలతో కూడా యూరోపు యాత్ర సాగిస్తున్నారు.

శ్రీయుతులు కార్నయిల్ సింగ్, దయాళ్, థాపర్, సహానీ, థాకర్‌లు సల్పిన విదేశ పర్యటనలు, అందుకు అయిన విదేశ ద్రవ్యం ఖర్చు సవివరంగా ప్రచురిస్తే ఉపయుక్తంగా ఉంటుంది.

* * *

వాణిజ్య నౌకాశాఖ మంత్రి శ్రీరాజ్ బహదూర్, వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర, ఢిల్లీ మేయరు లాలా శ్యామ్‌నాథ్ విదేశ పర్యటనలు పరిసమాప్తం చేసుకొని ఢిల్లీకి తిరిగి వచ్చారు. తాను సాధించిన ఘన కార్యాలు చాటుకొనడానికి శ్రీరాజ్ బహదూర్ సంకోచపడరు. రాజధానికి తిరిగి రాగానే పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపారు. పబ్లిక్‌లా 480 క్రింద భారత దేశానికి అమెరికా ఎగుమతిచేసే ఆహార ధాన్యాలలో సగం మట్టుకు భారతీయ నౌకలలో రవాణా చేయడానికి అమెరికా వారిని ఒప్పించినట్లు శ్రీ రాజ్ బహదూర్ సగర్వంగా ప్రకటించారు. ఏ దేశానికి అయినా అమెరికా ఎగుమతిచేసే ధాన్యాల రవాణాకు ఈ సౌకర్యముందని పాపం! ఆయనకు తెలియదు. అంటే అమెరికావారు ప్రత్యేకంగా కల్పించిన సౌకర్యం ఏమీలేదు. శ్రీ రాజ్ బహదూర్ సాధించినదీ లేదు.

శ్రీ రాజ్ బహదూర్ మరొకమాట అన్నారు. అమెరికావారి అంగీకారం ఫలితంగా రవాణా ఖర్చుల రూపంగా మన దేశానికి కోటెడు విదేశీద్రవ్యం ఆదా అవుతుందని ఆయన చెప్పారు.

గోధుమలుకాని బియ్యంకాని రవాణా చేయడానికి మనకు అసలు నౌకలు ఉన్నాయా అన్నది మొదటిప్రశ్న. మనకు తెలిసినంతమట్టుకు లేవు. పోనీ ఇందుకొరకు కొన్ని నౌకలు కుదుర్చుకుంటామనే అనుకొందాము. అయితే ఈ నౌకలు అమెరికా వెళ్ళేటప్పుడు ఏయేసరకులు రవాణాచేస్తాయి? లేక ఖాళీగానే వెళ్ళవలసి వస్తుందా అన్నది తరువాతి ప్రశ్న.

బాధ్యతకలిగిన మంత్రులు విషయాన్ని అర్థం చేసుకొనకుండా బాధ్యతారహితంగా ఈలాంటి ప్రకటనలు చేయడం నిజంగా సాహసమనే చెప్పక తప్పదు.

* * *

శ్రీ సతీష్‌చంద్ర తరహా వేరు. ఆయన పత్రికా విలేఖరులతో గోష్ఠి అంటూ జరపలేదు. ఇద్దరు విలేఖరులను మాత్రం పిలిచి వారితో ఏకాంతంగా తనపర్యటనానుభవాలు గురించి ముచ్చటించారు.

ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అమెరికాలో ఉన్నప్పుడు మన దేశంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించే విషయమై అమెరికా వ్యాపారస్తులతో రాయబారాలలో ఇబ్బందులు ఏర్పడాయని, తనకు చేదోడు వాదోడుగా ఉండడానికి రమ్మని శ్రీ పాటిల్ కోరగా, శ్రీ సతీష్ చంద్ర హుటాహుటి వెళ్ళారని వార్తలు వచ్చినవి.

శ్రీ పాటిల్ మనదేశంవిడిచి వెళ్ళడానికి రెండువారాలు ముందుగానే ఆయనవద్ద నుంచి ఈలాంటి తంతివార్త వస్తుందని పార్లమెంటు లాబీలలో అనుకొన్నారు. అది రావడానికిచాలాకాలంముందుగానే శ్రీసతీష్ చంద్ర వాషింగ్టన్ ప్రయాణానికని బట్టలు కుట్టించుకొన్నారు. మరొకచిత్ర మేమిటంటే శ్రీ పాటిల్ అమెరికానుంచి తిరిగివచ్చిన తరువాత శ్రీ సతీష్‌చంద్ర సాధించిన మహాకార్యాలుగురించి ఆయన ప్రస్తావించలేదు. శ్రీ సతీష్‌చంద్ర అయినా రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన విషయంలో తన కృషి ఎంతమట్టుకు సఫలమైనదీ విలేఖరులతో ఏకాంతగోష్ఠిలో పేర్కొనలేదు. ★

చెల్లెలు

(39-వ పేజీ తరువాయి)

కాని ఎలాగైనా అన్నగారిచేత మాట్లాడించా లని పట్టుదల పెరిగింది ఆమెకు.

వీరభద్రం కాళ్లు చేతులూ కడుక్కొని లోపలకువచ్చి కాఫీ తీసుకుంటుండగా దుర్గ వెళ్ళింది. "అన్నయ్యా నీకోసం తెచ్చాం చూడు తోలుపర్సూ, బ్రీఫ్ కేసూ చాలా మంచివి. చైనావాళ్ళషాపులో కొంత చౌకగానే వచ్చాయి" అంటూ అవి అన్న గారిముందు పెట్టింది. మహాలక్ష్మి భర్తకేసి చూసోంది. వీరభద్రం మౌనంగానే ఆతోలు వస్తువులు పట్టుకొని చూశాడు. దుర్గ వెను కాల కొద్దిదూరంలో మోహనరావు నిలబడి ఉన్నాడు. బావగారు ఏమైనా అడిగితే కలుగజేసుకొని ఎలాగో మాట్లాడదామని ఎదురుచూస్తూ. మోహనరావును చూసి వీర ఎవరావు 'సరే' అని మాత్రం అని అవి పక్కబల్లమీద పెట్టేశాడు. సమయానికి దుర్గ పిల్లవాడు కేరుకేరు మన్నాడు. దుర్గ అక్కడీనుంచి పరుగెత్తింది. మోహనరావు అంతకుముందే వెళ్లిపోయాడు. మహాలక్ష్మి భర్తకేసి సార్థంగా చూసింది. వీరభద్రం భార్యకేసి కోపంగాచూసి తల తిప్పేసు కున్నాడు.

భోజనం చేసిన తరువాత వీరభద్రం పడక కుర్చీలో వాలాడు. దుర్గఅన్నయ్యకు పిల్ల వాడిని చూపిస్తానని తీసుకువచ్చి అన్నగారి చేతిలోపెట్టింది. "వాడినిచూడు అన్నయ్యా వీడు నీపోలికోకాదో. అందరూ నీపోలికే అంటున్నారు" అంది నవ్వుతూ. తల్లి కూతురి దగ్గరే నిలబడి మనుమడినిచూస్తూ "నీ పోలి కేరా" అంది. మోహనరావు గుమ్మందగ్గరే తచ్చాడుతున్నాడు. వీరభద్రం చేతిలో పిల్ల వాడు 'ఊ ఊ' అంటూ బోసినవ్వు నవ్వు తున్నాడు. మధ్య మధ్య రెండుచేతులవేళ్లు నోట్లో కుక్కుకోబోతున్నాడు. వీరభద్రం పిలవంచుకొని పిల్లవాడిని చూస్తున్నాడు. పిల్లవాడు చాలా ముద్దుగా ఉన్నాడు. పైకి ఎత్తి ముద్దుపెట్టుకోబోయాడు వీరభద్రం కాని అంతలోవాడు ఆ తచ్చాడుతున్న మనిషి కొడుకని గుర్తువచ్చి ఆగిపోయాడు. పిల్లవాడు బట్ట తడుపసాగాడు గబుక్కున పైకి ఎత్తాడు వీరభద్రం వాడిని. దుర్గ అది చూసి అరి 'వెధవా మామయ్యకి ఇదా బహుమానం ఇచ్చేది" అంటూ నవ్వుతూ పిల్లవాడిని ఎత్తుకొని తీసుకుపోయింది. తరువాత తల్లి అంది "అబ్బాయి, వాడికి ఏమైనా చేయిస్తే బాగుం టుందనుకుంటున్నామురా. ఏంచేస్తే బాగుం టుందంటావు?" వీరభద్రానికి కోపంవచ్చింది. అయినా భార్య తనకేసిచూస్తూ ఉండడం గమనించి "ఏమోనాకు తెలియదు. డబ్బి మ్మంటే ఇస్తాను" అన్నాడు. ఇష్టంలేక పోయినా ఈ మర్యాదలన్నీ పాటించవలసి వచ్చినందుకు కోపంతో.

మోహనరావు భార్యతో అన్నాడు. "నాకిక్కడ ఏమీ బాగుండలేదు. మీ అన్న య్యకు మనమీద చాలా కోపంగా ఉంది. అలాంటప్పుడు ఇక్కడ ఉండడం ఏం బాగుం టుంది. మనం రేపే వెళ్లిపోదాం. ఒకసారి మీఅమ్మానాన్నగార్లను అక్కడికి రమ్మన వచ్చు".

"కాదులెండి. మా అన్నయ్య చాలా మంచివాడు. వాడు తెలియజేయమిటి, ఇప్పుడు కోపం మూలాన అలా ఉన్నాడు. మీరు మాట్లాడుతూ ఉండండి. రెండు రోజులకు తనే మాట్లాడుతాడు" అంది దుర్గ.

అలాగే భార్య సలహా ప్రకారం మర్నాడు ప్రొద్దున్న వీరభద్రం వాకిట్లో కూర్చొని పేపరు చదువుకుంటూ ఉండగా మోహనరావు పక్క కుర్చీ మీదికి చేరి, కొంతసేపుండి ఏమి మాట్లాడితే బాగుం టుందో తెలియక చివరికి "మీరు [illegible] ఆఫీసరేనా?" అని అడిగాడు. 'ఊఁ' అన్నాడు వీరభద్రం పేపరులోనుంచి తల తీయకుండా. "మీకేమైనా ప్రొమోషన్ వచ్చిందా?" రెండో ప్రశ్న. 'లేద'ని పొడి జవాబు. "ఈ వేళ పేపరు విశేషాలేమిటి?" అన్నాడు మోహనరావుసామాన్యంగా రాజ కీయాలు మాట్లాడని తెలుగువాడుండడని. వీరభద్రం పేపరు అతని కందిచ్చి ఏదో దీర్ఘా లోచనలో మునిగిపోయాడు.

ఆపూట భోజనంలో రెండు పిండివంట లున్నాయి. రెండూ కొత్తవే. చాలా రుచిగా ఉన్నాయి. వీరభద్రం మళ్ళీ వేయించుకున్నాడు. "ఈ పిండివంటలు ఎలా వచ్చాయి? ఎవరు చేశారు అని అడగరేం?" అంది భార్య. "ఎలాఉన్నాయి అన్నయ్యా. నేనే చేశాను. బెంగాలీ వంటలు" అంది దుర్గ. "బాగానే ఉన్నాయి" అని తరువాత వంచిన తల ఎత్తకుండా భోజనం చేశాడు వీరభద్రం. అతను ఆఫీసుకు బయల్దేరుతుంటే "అన్నయ్యా ఈవేళ పెందరాళే ఇంటికిరా. అందరం సినిమాకువెళ్దాం" అంది దుర్గ. వీర భద్రం మాట్లాడకుండానే వెళ్లిపోయాడు.

సాయంత్రం ఆలస్యంగానే వచ్చాడు. ఆఫీసులో ఒక వార్త విన్నప్పటినుంచి అత నిలో చెల్లెలిపట్ల ఇంకా కోపం పెరిగింది. తన ఇంజనీయరు మిత్రుడికి ఒక శాసన సభ్యుడు తన కూతురినిచ్చి వివాహం చేయ బోతున్నాడనీ, పెళ్ళి అయిన వెంటనే స్కాలరుషిప్పు మీదగా ఇంగ్లండులో ఉన్నత విద్య నభ్యసించడానికి వెళ్తాడని తెలిసింది. 'ఆమెకు ఇంజనీయరు భార్యగాకన్న కంపెనీ గుమాస్తాభార్యగా ఉండటం గొప్ప అనిపించింది కాబోలు! వీరభద్రం ఇంట్లోకి అడుగు పెట్టాంటేనే దుర్గ ఎదురువచ్చి అడిగింది "అన్నయ్యా! ఇంత ఆలస్యం చేశావేం. సినిమాకు వెళ్దామనుకున్నాంగా. అమ్మ, నాన్నగారుకూడా వస్తారు. త్వరగా భోం చెయ్యి. ముందుగా వేసేశాం," అంది. వీర భద్రానికి ఈ సారి నాలుగుమాటలు మాట్లా డక తప్పిందికాదు. "నాకు వీలులేదు. ఎవర్నో కలుసుకురావాలి" అన్నాడు. భర్త రాకపోతే తానూ రానంది మహాలక్ష్మి. దుర్గ అన్నగారిని బలవంతంచేసింది: "నువ్వు రాకపోతే వదినకూడా రానంటోంది. అంద రం కలిసి సరదాగా వెళ్దాం అన్నయ్యా. అమ్మ నాన్నకూడా ముచ్చట పడు తున్నారు." చివరికి వీరభద్రంకూడా సిని మాకు వెళ్లాడు—అలా వెళ్ళ వలసి వచ్చినందుకు లోపల మరింత రెచ్చిపోతూ. తనే అందరికీ టికెట్లు కొన్నాడు—మొదటితరగతి టికెట్లు. అంతా ఒకచోటే కూర్చున్నారు. వీరభద్రం మాత్రం సినిమాని ఆనందించలేక పోయాడు. దుర్గా మోహనరావూ నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ చూస్తున్నారు. వాళ్ళకేసి చూసి వీరభద్రం అసహ్యించుకున్నాడు— వాళ్ళేదో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు.

మోహనరావు బావగారితో మాట్లాడ డానికి మళ్లీ ప్రయత్నించలేదు. వీరభద్రాన్ని చూస్తూంటే అతని కదోక బెదురుగావుంది. అందువల్ల దూరంగా తప్పుకు తిరుగు తున్నాడు. కాని దుర్గమాత్రం అన్నగారిని విడిచిపెట్టడంలేదు. వదినగారి కడుపడి తనే అన్నకు కావలసినపనులన్నీ చేస్తోంది. నీళ్లూ అవీ తనే అందిస్తోంది. కాఫీ తనే కాచి యిస్తోంది. రోజూ టిఫిన్ కూడా చేసి పెడ్తోంది. అయినా ఎన్నివిధాల తంటాలు పడినా అన్నగారిచేత రెండు మాటలను

చెల్లెలు

మించి మాట్లాడించలేకపోతోంది. చెల్లెలు ఇలా అడ్డుపడి పనులు చేస్తూండడంవల్ల వీరభద్రం ఇరకాటంలో పడ్డాడు. ఏమీ అనలేకపోతున్నాడు. కాని లోపల పట్టుదల మాత్రం లేశమైనా సడలలేదు. చెల్లెలు తాను తప్పు చేశానని ఒప్పుకొని తన అపరాధానికి కాళ్ళమీద పడిఉంటే క్షమించి ఉండేవాడేమో. కాని దుర్గ తాను తప్పు చేసినట్లే భావించడంలేదు. భర్తతో సుఖంగాకూడా కాపురం చేస్తోంది. అది తనను ధిక్కరించినట్లు అనిపించింది అతనికి.

ఎంత ప్రయత్నించినా అన్న ఆదరం చూపకపోయేటప్పటికి దుర్గ తల్లిదండ్రులతో చెప్పుకు ఏడ్చింది. "సొంత చెల్లెలనైనా అభిమానం చూపలేకపోతున్నాడన్నయ్య. తాంబూలాలు పుచ్చుకున్న తరువాత ఎన్ని సంబంధాలు తిరిగి పోవడంలేదు. అదే ఆడది చేస్తే క్షమించరాని అపరాధమన్న మాట. జీవితమంతా సంబంధించిన విషయం. నచ్చని వాడిని కట్టుకొని ఏమి బావుకోను? గొప్పవాళ్ళైతే కావచ్చును. కోటీశ్వరుడు గదా అని ముసలివాడిని పెళ్లి చేసుకుంటారేమిటి. నేను సుఖంగానే ఉన్నాను. ఆయన నన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నట్లు చూస్తారు. నాకింతకన్న ఏమీ అక్కర్లేదు. నాకు పెద్ద మేడలూ కారులూ, హోదాలూ అక్కర్లేదు. నే నతనిని చేసుకుంటే నేం అన్నయ్యకేమీ అడ్డు రాలేదుగదా. పైగా ఏడెనిమిదివేలు ఖర్చు తప్పలేదూ. అన్నయ్య ఎంతో ఆదరిస్తాడని, వెనకటిలాగానే సరదాగా ఉంటాడని పిల్లవాడిని చూస్తే ముచ్చటపడ్తాడని కొండంత ఆశతో వచ్చాను. ఆయన రానంటున్నా బలవంతాన లాగుకువచ్చాను. పేగుసంబంధం విడదీయరాని దనుకున్నాను. కాని ఇలా జరిగింది."

తల్లీ తండ్రీ ఆమెను ఓదార్చారు. కాని వాళ్ళు ఏమీ చేయలేకపోతున్నారు. పొద్దున్న తీరికవేళ తల్లి వీరభద్రందగ్గరికి చేరి "ఏరా అబ్బాయి రాక రాక వచ్చింది. దాని నలా చూస్తే ఎలారా?" అంటుండగానే "ఇంకెలా చూడాలి. చేసినపనికి నెత్తిమీద పెట్టుకోవాలా?" అన్నాడు వీరభద్రం తీవ్రంగా.

"జరిగిపోయినదానికి ఇంకా పట్టుదల ఎందుకురా. అది చెల్లెలు కాకపోతుందా. నువ్వు అన్నవు కాకపోతావా. మన మనుకున్నట్లు చేస్తే ఎన్ని వేలై యుండేది?"

"ఏం ఇప్పుడూ ఇచ్చుకోండి. నాకేం అభ్యంతరంలేదు" అన్నాడు వీరభద్రం.

"అది డబ్బుకోసం ఆశపడడంలేదురా. కాస్త ప్రేమగా ఉంటే చాలుననుకుంటోంది. ఒక్కగా నొక్క చెల్లెలిమీద ప్రేమ చూపించడంకూడా కష్టమేరా? అది ఒకటే ఇదిగా ఏడుస్తోంది నీకోసం" అంది తల్లి. వీరభద్రం ఏమీ మాట్లాడలేదు.

ఈ మాటలు చాటునుంచి వింటున్న దుర్గ కన్నీ రాపుకోలేకపోయింది. మోహనరావు వెంటనే ప్రయాణమై వెళ్ళిపోదామన్నాడు. అలాగే మర్నాడు ప్రొద్దున వెళ్దామంది దుర్గ. తల్లి, తండ్రితో చెప్పింది. వాళ్ళు ఇంకా ఉండమన్నారు. "అసలు పదిహేనురోజులేనా ఉందామనే వచ్చాము. కాని ఇక ఉండలేము. అన్నయ్యకు బాధగా ఉంటే ఈ యింట్లో ఎలా ఉండగలం?" అంది దుర్గ.

గౌరీనాథంగారు కొడుకుదగ్గర మూడు వందలరూపాయలుతీసుకొని బజారుకు వెళ్ళి చంటిపిల్లవాడికి బంగారుగొలుసూ, మురుగులూ, ఉంగరం. కూతురికోసం నాలుగు మంచిచీరలు, జాకెట్టుగుడ్డలు, అల్లుడికి సూటుగుడ్డలూ అన్నీ తెచ్చారు. కోడలిచేత పెట్టించారు అన్నీ. వద్దంది దుర్గ. "తీసుకో అమ్మా. ఇవి తీసుకోకపోతే మరీ ఆగ్రహించవచ్చువాడు" అన్నారు గౌరీనాథంగారు.

సాయంత్రం అన్నగారితో చెప్పింది దుర్గ "అన్నయ్యా రేపు మేము వెళ్తున్నాం" అని. వీరభద్రం మాట్లాడితేకదా. "మాటవరసకైనా ఉండమనలేదు అన్నయ్య. ఇంత శత్రువునై పోయాను నేను అన్నయ్యకి", అని కంట తడిపెట్టుకుంది దుర్గ. మర్నాడు పొద్దుటికి ప్రయాణం నిశ్చయించుకొని సన్నాహాలు చేస్తోంది.


ప్రొద్దున్న సుశీలక్ష్మి భర్తకు జ్ఞాపకం చేసింది చెల్లెలూవాళ్ళూ ఆవేళే వెళ్తున్నట్లు. వీరభద్రం ఉలిక్కిపడ్డాడు. మనస్సు ఏదో విధంగా అయింది. మామూలుగా పేపరు చదువుదా మనుకున్నాడు కాని చదవలేకపోయాడు. ఒకమూల వెనకటి ఘటనా, ఆనాటి అవమానం మనస్సులో నిలబడే వున్నాయి. ఏమీతోచక వీధిలోకి వెళ్ళిపోయాడు. ఉత్తరాది ముష్టివాళ్లు ఎవరో వచ్చి దారికడ్డంగా నిలబడి పాటలు పాడుతున్నారు. అన్నా చెల్లెళ్ళు కాబోలు. అన్నగారు హార్మోని వాయిస్తున్నాడు. చెల్లెలు పాడుతోంది— హిందీ సినిమా పాటలు. పిల్లలువచ్చి చుట్టూ గుమిగూడి వింటున్నారు. వీరభద్రాన్ని చూసి ముష్టివాళ్ళిద్దరూ "భైయా బహెన్ ధరమ్ దో" అని వంగి సలాముచేశారు. వీరభద్రం ఆగిపోయి వాళ్ళకేసి ఒకనిమిషం చూసి వాళ్ళ చేతుల్లో ఒక పావలా కాసు వేసి లోపలకు వచ్చాడు. మోహనరావు దగ్గరకు వచ్చాడు. "ఈ పూటే వెళ్ళిపోతున్నామండి. ఎప్పుడైనా మీరు కలకత్తా రండి," అన్నాడు. "చూస్తాను" అని ఊరుకున్నాడు వీరభద్రం.

అంతా భోజనాలకు కూర్చున్నారు. దుర్గ కన్నీళ్లతో సరిగా భోజనం చేయలేకపోయింది. తల్లీ తండ్రీకూడా సగం సగంగా తిన్నారు. వీరభద్రం పరధ్యానంగా తిన్నాడు. భోజనాలయిన వెంటనే మోహనరావు బండి తీసుకువచ్చాడు. బండి మనిషి సామాను బండిలో పెట్టున్నాడు. వీరభద్రం లోపల గుమ్మందగ్గరే నిలబడిచూస్తున్నాడు. మోహనరావు "వస్తామండి. ఉత్తరాలు రాస్తూ ఉండండి." అని అన్నాడు దూరంనుంచే. వీరభద్రం తన గదిలోకి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. దుర్గ లోపలికి వచ్చింది. "వస్తాము అన్నయ్యా" అంటూ వంగి అన్నగారి పాదాలు స్పృశించింది. అతని పాదాలమీద రెండు నీటిబొట్లు పడ్డాయి. వీరభద్రం అదిరిపడ్డాడు. దుర్గ బయటికి నడిచింది. వీరభద్రం అలాగే కూర్చొని ఉండిపోయాడు. చేతులు పట్టుకొని తలవంచుకొని ఆలోచిస్తూ వుండగా కాళ్లమీద రెండు నీటిబొట్లు పడ్డాయి తన కంట్లోంచే. తనే ఆశ్చర్యపోయాడు వీరభద్రం. ఆ కన్నీటిబొట్లు తుడిచేశాడు. ఆ తుడవడంలో కుడిచేతి చూపుడు వేలుమీద ఉన్న చిన్న మచ్చ అతని దృష్టిలో పడింది. చటుక్కున ఏదో మెదిలింది అతని మనస్సులో. చిన్ననాడు తను పన్నెండేళ్ళవాడు దుర్గ ఐదేళ్ల పిల్ల అయినప్పుడు ఒకనాడు ఆడుకొంటూండగా దుర్గ అతనిమీదికి రైలుబొమ్మ విసిరింది. అది అతని వేలుకుతగిలి నెత్తురు వచ్చింది. నెత్తురు చూసేటప్పటికి దుర్గ "అయ్యో దెబ్బ తగిలిందా అన్నయ్యా, ఏదీ మందువేస్తాను" అని ఆ వేలు నోట్లో పెట్టుకుంది. అతను నవ్వి తడిగుడ్డ కట్టుకున్నాడు. వేలికి కట్టుచూసి తల్లి అడిగితే దుర్గ కొట్టిందని తెలిసి దానిని కొట్టబోయింది. వీరభద్రం అడ్డుపెట్టాడు. తరువాత అన్నం కలుపుకోవడం కష్టమైతే దుర్గ తన చిన్న చేతులతో అతనికి కలిపిపెట్టింది—అంతే ఈ ఆలోచన రాగానే అతనిలో పట్టుదల నిలబెట్టిన కట్టడం ఒక క్షణం కరిగింది. ఆ క్షణంలోనుంచే ఆర్ద్ర స్మృతుల ప్రవాహం బయటికి వస్తూ క్షణంలోనే ఆ కట్టాన్ని పెద్ద గండిగా చేసి పొంగి, పొర్లి వచ్చేసింది. "అబ్బాయీ, అమ్మాయి వెళ్ళిపోతోందిరా" అని తండ్రి కేకవిని వీరభద్రం కంగారుగా వీధిలోకి పరుగెత్తుకు వచ్చాడు. దుర్గ అప్పుడే బండిలోనికి ఎక్కబోతోంది. "ఆగు అమ్మాయి. మీరిప్పుడు వెళ్ళొద్దు. బండివాడిని నేను పంపించేస్తాను" అని చెల్లెలూ వాళ్ళను ఆపించేసి బండివాడికి డబ్బులిచ్చి పంపేశాడు వీరభద్రం. ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గళ్ళ నుడికట్టు-9

ఆధారాలు



అడ్డము

3. చక్కనైనది కవిట!
7. పరంపర.
8. తరంగం ముందుండే స్వేచ్ఛ.
9. 4 నిలువు కూడా ఇదే.
10. నీటిలోని గృహము.
11. కోష్టుమీద సాధారణంగా కనిపించే నిశానం!
13. ముందు పులి కగల యువత గము.
16. తల్లకిందులయిన రోజు-రాత్రి మాత్రం కాదు!
17. పల్లవిరంగులేని గజము.
18. ఇంటిలో లక్ష్మి ఉండదంటారు!
20. పెక్కరింత.
21. కళ్ళతో పు లాంటి గ్రామపు పెద్ద!
23. చిందరవందరైపోయిన గుంపు.
25. తెగము.
27. కాబర పువ్వులోని గుత్తం.
28. అధికము.
* 29. స్నానము.

నిలువు

1. ప్రకరణములోని కుసుసారము.
2. వీరేశలింగంగారి రచనా!
4. 19 అడ్డం చిన్న వయసులో ఉంటే ఈ పేరు వాడతారు.
5. చాలా పుడిగా ఉంటుంది!
6. పెదిలో ఉన్న తినుసు ఏది?
10. నీటిలో ఉండే పువ్వు.
12. చాలా చిన్నదైనది.
14. సాముద్రియాన్ని అగ్నితో చేర్చి మరొక సర్వరచండి!
15. కాకినాడ, విశాఖపట్నాలు ఈ పెద్ద రోడ్డు దగ్గరగా ఉన్నాయి (ట)!
19. కూర్పు.
20. కారణం ఉంచి తీరాలనే నాదము.
* 22. పరమాన్నం.
24. ప్రాకారవనములో కనబడు ఉండక తప్పదు!
26. పెంపటి ప్రత్యయాలముందు కా మాన్యము?

ఆధారాల పోటీ

ఈ నుడికట్టులో 29 అడ్డంమాటలు, 22 నిలువు మాటలు మేము ఇచ్చిన ఆధారాల కన్న మంచివని మీకు తోచినవి పంపండి. అన్నిటిలో ఉత్తమమైనవి పంపిన వ్యక్తికి పదిరూపాయల బహుమతి ఇస్తాము. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరి తేది జూలై 9, 1960.

కవరు మీద 'నుడికట్టు ఆధారాల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి. తుదినిర్ణయం సంపాదకులదే. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

—సంపాదకుడు.

గళ్ళ నుడికట్టు-7

ఆధారాల పోటీ ఫలితం

శ్రీ [illegible] రావు ([illegible]) పంపిన ఆధారాలు ఉత్తమమైనవిగా నిర్ణయించి పోటీలో గెలుపొందినందుకు వారికి బహుమతి ఇస్తున్నాము. [illegible]

శ్రీ [illegible] పంపిన ఆధారాలు ఇవి :


6 అడ్డము. [illegible] (దీనికి మేము ఇచ్చిన ఆధారం —[illegible].) [illegible]

22 నిలువు—! [illegible] (దీనికి మేము ఇచ్చిన ఆధారం — స్త్రీ.) [illegible]—వనిత.

పోటీలో పాల్గొని మాతో సహకరించిన పలువురికి పాఠకులకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాము.

—సంపాదకుడు.

మొదటిబహుమతి పొందిన కార్టూన్



"మగవారు రాకుండా చూడవే!"

ఎస్. శివవరప్రసాద్, విశాఖపట్టణం).

ఒకాయన హడావిడిగా హోటల్‌కు వచ్చి కాఫీకి 'ఆర్డర్' ఇచ్చాడు. కాఫీ అందగానే కొంచెం కొంచెం తన కోటు జేబులో పోసుకొన్నాడు. సర్వర్ దిగ్భ్రాంతి చెందడం చూశాడు. "నా జేబులో పెంపుడు ఎలుక ఉంది. దానికి కాఫీ ఇష్టం" అని వివరించాడు.

"విధవ ఎలుక్కూడా కాఫీ ఒక అలవాటా" అన్నాడు సర్వర్.

అంతలో ఎలుక కోటు జేబులోనుంచి తల బయటికి పెట్టి "ఏయ్, ఎవర్నిగురించి ఇలా మాట్లాడుతున్నావో తెలుసా" అంది కోపంతో. ★

ఎస్. ఆర్.

* * *

పొట్టి కథలు

ఇద్దరు ఒక పెద్ద హోటల్‌కు వెళ్ళి ఒక్క "ప్లేటు" జంతికలు తెమ్మని 'సర్వర్'తో చెప్పారు. అతడు అలాగే ఒక 'ప్లేటు' జంతికలు రెండు పళ్ళాల్లో పెట్టి తెచ్చాడు. కొంతసేపు అయిన తరువాత ఆ సర్వర్ అక్కడికి వచ్చాడు. ఆ ఇద్దరిలో ఒకరు పళ్లెంముందు పెట్టుకొని తినకుండా కూర్చుని ఉండడం చూశాడు. వ్యంగ్యంగా "ఏమి, జంతికలు బాగులేవా" అని ప్రశ్నించాడు.

"బాగులేక పోవడం కాదు. మేము కట్టించుకొన్న పళ్ళు ఇప్పుడు అతను వాడుతున్నాడు" అని ఊరికే కూర్చున్న పెద్దమనిషి సమాధానం చెప్పాడు.

* * *

ఎలక్ట్రికల్ ఇంజనీరు ఒకరు తన క్రింద పనిచేసేవాడిని పిలిచాడు. "ఈ రెండుతీగల్లో ఒకటి ముట్టుకో" అన్నాడు. ఆ పనివాడు అలాగే ముట్టుకొన్నాడు. తరువాత వాటిని ముట్టుకోమన్న దానికి కారణం ఏమిటని ప్రశ్నించాడు.

ఇంజనీరు అన్నాడు: "అబ్బే ఏం లేదు. వాటిల్లో ఒకదానిలో 'కరెంట్' ఉంది. రెండో దానిలో లేదు. దేనిలో ఉందో దేనిలో లేదో నాకు మొదట తెలిసింది కాదు. ఇప్పుడు తెలిసింది"— అని.

* * *

ఒకానొకడు తన మిత్రుణ్ణి చూడగానే ప్రాణం లేచివచ్చినట్లు పలకరించి,

"ఏరా ఈమధ్య నీ పెళ్ళయిందట ఎవర్ని చేసుకున్నావేమిటి?" అని అడిగాడు.

"ఒక ఆడపిల్లని బ్రదరూ" అన్నాడు ఆ మిత్రుడు.

"నిజమే - అదేం సమాధానంరా నాన్నా. ఆడపిల్లను కాకపోతే మగాణ్ణి ఎలా చేసుకుంటావురా" అన్నాడు బ్రదరు.

"మరి మొన్న మా చెల్లెలు మగాణ్ణే కదురా చేసుకుంది" అన్నాడు ఆయన.

వి. పరానందం.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
మరియు ఫేస్ పౌడరు వాడి,
అందాల భరిణగా కనపడండి

మొదట, తేలికైన మరియు మెరుపవలె నున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును రాసుకోండి. అది మీ సున్నితమైన ముఖ చర్మమునకు రక్షణనిచ్చి దానిని మృదువుగా, మనోహరముగా ఉండేలా ఉంచుతుంది. జిడ్డులేని యీ క్రీము ముఖముమీద చిన్న చిన్న కళంకములను కనపడకుండా ఉంచుతుంది మరియు పౌడరును అంటుకొని ఉండేలా చేస్తుంది!

తరువాత, మెత్తని పాండ్స్ ఫేస్ పౌడరును తేలికగా పైపైన అద్దుకోండి. అది మీ ముఖముయొక్క రంగులో కలిసిపోతుంది మరియు దానికి శోభను చేకూరుస్తుంది!

ప్రతి సారి పైవిధముగా చేస్తే మీరు గంటలతరబడి అందముగా కనబడతారు!

ప్రపం[illegible]ంతటా
[illegible]దర్యవతులు
వీటినే ఎన్నుకొంటారు

